# ప్రశ్నలు మరియు జవాబులు

# హెబ్రీ పత్రిక 2వ భాగము

మొదటిగా "భార్య కొరకు ప్రార్థించండి" అనే సందేశమును పొందుకున్న మీలో ప్రతీ ఒక్కరికి నేను కృతజ్ఞతలు చెప్పగోరుతున్నాను. ఆమె చాలా, చాలా అనారోగ్యంతో ఉండినది. అది ఏమిటో మాకు తెలియలేదు, మరియు ఏమి జరిగిందో మాకు తెలియదు, కేవలం తీవ్రంగా వాంతులు అవుతూ ఉన్నాయి మరియు ఆమె పూర్తిగా స్పృహ కోల్పోయింది, మరియు దాదాపు నూట ఐదు జ్వరంతో ఉన్నది, ఆమెను కూలింగ్ దుప్పట్లలో చుట్టి ఉంచాల్సి వచ్చినది. కావున... కానీ ఇప్పుడు ఆమె మంచిగానే ఉన్నది. జ్వరమంతా తగ్గిపోయింది, మరియు ఆమె బాగానే ఉన్నది. అయితే ఆమె చాలా బలహీనమైపోయింది, దాదాపు పది పౌండ్ల బరువు తగ్గిందని, నేను అనుకుంటున్నాను. ఆమె అసలు...ఆదివారం మొదలుకొని ఈ రాత్రే ఆమె తన మొదటి ఆహారపు ముద్దను మ్రింగినది. మరియు కావున ఆమె చాలా అనారోగ్యం పాలైనది, మరియు ఆమె కొరకు మేము ప్రభువును నమ్మాము, మరి ఆయనే ఆమెను దానినుండి బయటకు తెచ్చాడు. ఇప్పుడు ఆమె తిరిగి తన బలమును పొందుకొనునట్లు ప్రార్థిస్తూనే ఉండమని మేము మీకు చెప్పగోరుతున్నాము.

304 మరియు ఇప్పుడు, ఈ రాబోయే వారాంతమున, ప్రభువు చిత్తమైతే, నేను మయామి కి వెళ్ళవలసియున్నది. నా పాత స్నేహితుడు, సహోదరుడు బోస్వర్త్, గృహమునకు వెళ్తున్నాడు, మరియు ఇప్పుడు అతనికి దాదాపు వంద సంవత్సరాల వయస్సున్నది. మరియు అతడు నాకు ఫోన్ చేసాడు, అతడు ఇట్లన్నాడు, "బ్రెన్హామ్ సహోదరుడా, వెంటనే వచ్చి నన్ను కలువు, నేను వెళ్ళేముందు నీకొక విషయమును చెప్పాలనుకుంటున్నాను." మరియు అతడు...మంచిది, మీకు తెలుసా, అతడు నా కొరకు ప్రార్థించగోరుతున్నాడని, మరియు అతడు వెళ్ళేముందు నా మీద తన చేతులుంచగోరుతున్నాడని నేను అనుకుంటున్నాను.

305 మరియు నేను—నేను కూడా F.F. బోస్వర్త్ వంటి గౌరవప్రదమైన ఖ్యాతితో నా దినములను ముగించగలుగుతానని నేను ఆశపడుతున్నాను. ప్రపంచములో నాకు తెలిసిన పురుషులందరిలో, ప్రపంచములో నేను కలిసిన వ్యక్తులందరిలో, నేను F.F. బోస్వర్త్ లాగా ఉండాలని కోరినంతగా మరెవరిలాగైనా ఉండాలని నేను కోరలేదు, అటువంటి ఒక్కరిని కూడా నేనింతవరకు కలవలేదు; ఒక—ఒక సేవకునిగా అని, నా ఉద్దేశము. ప్రతియొక్కరూ సరిగ్గా "ఒక క్రైస్తవుడు," మరియు అందరూ "ఒక నిజమైన సహోదరుడు," అని చెప్పడమే గాని, F.F. బోస్వర్త్ గురించి ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా, ఒక్క వ్యక్తి కూడా, మరిదేనినైనా చెప్పడం నేను ఎన్నడూ వినలేదు.

306 "వీడిపోవడమనేది మన వెనుక కాలమనే ఇసుక తెన్నుల మీద అడుగుజాడలను విడిచిపెడుతుంది." అతడొక అద్భుతమైన సహోదరుడు,

మరియు ఇప్పుడతడు చాలా వృద్ధుడైయున్నాడు, వందకు దగ్గరలో ఉన్నాడు. కాబట్టి అతడు——అతడు గృహముకు వెళ్తున్నాడు, అంతే, మరియు అతడు నాతో చెప్పాడు. అతడు వెళ్తున్నాడని అతడు ఎరిగియున్నాడు, మరియు అతడు కేవలం వేచియుంటున్నాడు. అతడు కేవలం వేచియుంటున్న ఈ సమయమే తన జీవితంలో అత్యంత మధురమైన సమయమని అతడు చెప్పాడు, అయితే అతడు వెళ్తున్నాడని అతనికి తెలుసని అతడు చెప్పాడు.

307 నేను ఇట్లన్నాను, "సహోదరుడా బోస్వర్త్, నేను ఈ వారం మిచిగాన్ కు వెళ్ళవలసియున్నది."

308 మరియు అతడు ఇట్లన్నాడు, "సరే, బ్రెన్హామ్ సహోదరుడా, ఎక్కువ ఆలస్యం చేయకు, నేను ఎంతో ఎక్కువ సమయం ఉండలేను. నేను అన్నివేళలా బలహీనమైపోతున్నాను."

309 అయితే అతడు నేను అక్కిడికి వెళ్ళకుండా ఉండలేనంత సన్నిహితమైన స్నేహితుడైయున్నాడు. ఇప్పుడు, ఒకవేళ నేను విమానంలో అక్కడికి వెళ్ళాల్సివస్తే, నేను——నేను విమానంలో తిరిగి వచ్చి మరియు కనీసం ఆదివారము రాత్రికి ఇక్కడ ఉంటాను; అలా కాకపోతే, సరి, అప్పుడు నేను కారు నడుపుకుంటూ రావాల్సివస్తుంది, మరియు దానివలన నాకు కొంచెం ఎక్కువ సమయం పట్టవచ్చు.

310 మరియు సహోదరుడు బోస్వర్త్ కొరకు ప్రార్థించండి. కేవలం దేవుడు...మరి ఆయన ఆ వృద్ధుడైన మూలపురుషుడిని తీసుకుపోయేటప్పుడు, ఆయన ఒక అగ్ని రథమును పంపి మరియు అతణ్ణి పైకి తీసుకుపోవునట్లు ప్రార్థించండి. నేను అతణ్ణి ప్రేమిస్తున్నాను, అతడు నాకు ఒక తండ్రివలె ఉన్నాడు.

311 మరొక వృద్ధుడు...అతడు మరియు సహోదరుడు సివర్డ్. నేను——నేను వృద్ధులపట్ల పక్షపాతమును కలిగియున్నాను, నేను——నేను వారిని ప్రేమిస్తున్నాను. మరియు వృద్ధ సహోదరుడు సివార్డ్, అతడు కూడా, ఆ విధంగానే నిద్రించాడు. అయితే, సహోదరుడు సివార్డ్, సహోదరుడు బోస్వర్త్ అంత వృద్ధుడని, నేను అనుకోవడంలేదు.

312 మరియు సహోదరుడు బోస్వర్త్ కొరకు ప్రార్థించండి. అక్కడ పరిస్థితులన్నీ సాఫీగా లేవు, కానీ అది——అది...అతనికి మీ ప్రార్థనలు అవసరమైయున్నవి, అయితే మరిదేనికొరకో కాదు గాని కేవలం...దేవుడు అతణ్ణి సమాధానముతో వెళ్ళనిచ్చుటకైయున్నది.

313 ఇప్పుడు...మరియు పిదప, రేపు, ప్రభువు చిత్తమైతే, ఈ సంఘానికి చెందిన మన స్నేహితులలో ఒకరైన, సహోదరుడు సోల్ కోట్స్ ను మనము సమాధి చేస్తామని కూడా గుర్తుంచుకోవలసియున్నాము. అతడు ఇక్కడికి చాలాసార్లు వచ్చాడు, ఎన్నో సంవత్సరాలుగా పోస్టాఫీసులో పనిచేశాడు. మరియు గత రాత్రి అతడు మాజీ సైనిక ఆసుపత్రిలో మరణించాడు. సహోదరుడు కాక్స్ మరియు నేను అతణ్ణి చూడటానికి వెళ్ళాము, మరియు అతడు...బాగా క్షీణించిపోయాడు. మరియు ఇప్పుడు అతడు ఒక క్రైస్తవుడిగా, వెళ్ళిపోయాడు. మరియు రేపు మధ్యాహ్నం ఒంటిగంటకు సహోదరుడు నెవిల్ మరియు నేను కలిసి, కూట్స్ అంత్యక్రియల గృహమువద్ద అంత్యక్రియలు నిర్వహించి అక్కడనుండి అతని సమాధి కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నాము. నెవిల్

యొక్క ముగ్గురు గాయకుల బృందము పాటలు పాడనున్నారు; మరియు సహోదరుడు నెవిల్ మరియు నేను కలిసి, మేము కూటములను విభజించి నిర్వహిస్తుంటాము. మరి, మేము ఏర్పాట్లను చేసినప్పుడు, మేడా విషయాన్ని బట్టి పరిస్థితి సరిగ్గా ఎట్లుంటుందో నాకు తెలియలేదు. మరియు కావున, తద్వారా, అతని అంత్యక్రియల కార్యక్రమము రేపు మధ్యాహ్నము ఒంటిగంటకు, కూట్స్ అంత్యక్రియల గృహములో జరుగుతుంది.

314 మరియు పిదప, శుక్రవారము, రెండు గంటలకు, శ్రీ. వీలర్ ది జరుగుతుంది. మేము అతణ్ణి పాడ్ వీలర్ అని పిలిచేవారము; అతడు ఒక, అతని అసలు పేరు ఏమిటో నేను మర్చిపోయాను...మరియు, మీకు తెలుసా, నేను——నేను వార్తాపత్రికలో దానిని చూశాను మరియు నాకు తెలియజేయబడే వరకు, అది ఎవరన్నది నాకు తెలియలేదు. అతడు కొన్నేళ్ళుగా మా పొరుగువాడిగా ఉన్నాడు, మరియు——మరియు అతడు ఈ మధ్యే చనిపోయాడు. ఈ మధ్యే ఒక రాత్రి, అతడు సరిగ్గా ఇక్కడ సంఘము ఎదుట నిలబడి ఉన్నాడు, మరియు నేను అతనికి సంఘమునకు రమ్మని చెప్పడానికి ప్రయత్నించాను. ఈ మధ్యనే ఒక రాత్రి, దాదాపు మూడు వారాల క్రితం, సరిగ్గా అక్కడే నిలబడ్డాడు, మరియు నేను అతనికి చర్చిలోకి రమ్మని చెప్పడానికి ప్రయత్నిస్తూ ఉన్నాను. ఎందుకంటే, అతడు సంఘమునకు వెళ్ళాడనియైనా లేదా ఏ విధమైన విశ్వాపు ఒప్పుకోలును కలిగియున్నాడనియైనా నేను అనుకోవడంలేదు, అయినా గాని బ్యాప్టిస్టు బోధకుడైన ఒక అబ్బాయిని అతడు కలిగియున్నాడు. అయితే నాకు తెలిసినంతవరకు అతడు ఏ విశ్వాసపు ఒప్పుకోలును కలిగిలేడు, మరియు ఇప్పుడతడు దేవుడిని కలుసుకోడానికి వెళ్ళాడు. కాబట్టి అది శుక్రవారము మధ్యాహ్నము రెండు గంటలకు కూట్స్ అంత్యక్రియల గృహము వద్ద జరుగుతుంది. మరియు అలాగే, సహోదరుడు నెవిల్ మరియు వారు, అక్కడ ఆ అంత్యక్రియల వద్ద పాటలు పాడతారు.

315 మరియు కాబట్టి, మీలో ఎవరైనా ఆ కార్యక్రమాలకు హాజరవ్వగోరినట్లైతే చెప్తున్నాను, అది రేపు రెండు గంటలకు, లేదా, రేపు ఒంటిగంటకు ఉంటుంది. అది సరియేనని నేను అనుకుంటున్నాను. అంతేనా, సహోదరుడా? మరియు ఇంకొకటి, రెండింటికి. అది సరియేనా? రెండింటికి, కూట్స్ అంత్యక్రియల గృహము వద్దనైయున్నది.

316 మరియు ఇప్పుడు, ఆదివారము ఉదయము...శనివారము ప్రసార కార్యక్రమము జరుగుతుంది. మరియు విషయం ఏమిటన్నది...ఆదివారము రాత్రి మనము స్వస్థత కూడికను కలిగియుండగలమా అన్నది, లేదా బోస్వర్త్ సహోదరుణ్ణి చూడడానికి నేను ఫ్లోరిడాకి వెళ్ళినట్లైతే, మేము ఏ సమయానికి తిరిగి వస్తామన్నది బహుశా అప్పటికల్లా సహోదరుడు నెవిల్ మీకు తెలియజేస్తాడు. నేను అతడినుండి త్వరగా ఎలా వచ్చేయగలుగుతానో నాకు తెలియదు, అతడు ఎంతో ప్రియమైన పాత స్నేహితుడు. మరియు ప్రభువు దానిని అనుమతించినట్లైతే, ఈ భూమి మీద, బహుశా మేము కలుసుకునే ఆఖరి సమయమైయున్నది. మరియు అతడు...నేను అతని నుండి వెంటనే వచ్చేయగలుగుతానో లేదో నాకు తెలియదు; మరియు నేను అతని నుండి వచ్చేయాలని కోరడంలేదు, కానీ, అది ఏ విధంగా ఉంటుందో మీకు తెలుసు కదా, మనం చేయవలసిన ఇతర పనులు మనకు ఉంటాయి.

317 ఇప్పుడు ఎక్కువమంది లేకపోవడాన్ని బట్టి, మరియు నా స్నేహితులైనవారు ఇక్కడ ఉండడాన్ని బట్టి నేను ఇక్కడ ఒక ప్రకటనను చెప్పగోరుతున్నాను.

318 అక్కడ సహోదరి స్మిత్ ను చూస్తున్నందుకు నేను సంతోషిస్తున్నాను. చాలా కాలం తర్వాత నేను ఆమెను మొదటిసారి చూస్తున్నాను. సహోదరి స్మిత్ నీవు ఎలా ఉన్నావు? ఒక సంవత్సరం అయ్యింది, మై, చివరిసారి నేను నిన్ను చూసింది ఎక్కడని నేను అనుకుంటున్నానంటే...[సహోదరి స్మిత్ మాట్లాడుతున్నది—సంపా.] బెంటన్ హార్బర్ వద్ద, ఎప్పుడైనా అక్కడికి వెళ్ళాలని నేను ఆశిస్తున్నాను. అది మంచిది. చివరిసారి నేను నిన్ను చూసింది, లూయిస్‌విల్‌లో ఒక అంత్యక్రియల కూటములో అని నేను అనుకుంటున్నాను. మరియు సహోదరి స్మిత్ నాకు చాలా బాగా గుర్తున్నది. మనము ఏ విధంగా...మేము చర్చికి వెళ్ళేటప్పుడు నేను ఆమెను ట్రక్కులో ఎక్కించుకొని వచ్చేవాడను. ఆ బొగ్గు తారు దాని వెనుకనుండి కారుతూ ఉండేది మరియు ఫెండర్లు పైకి క్రిందికి ఎగురుతూ ఉండేవి, మరియు అది చల్లగా ఉండేది; మరియు నేను, ఒక కాలు బయట పెట్టేవాణ్ణి. ఓ, మై! సహోదరి స్మిత్, అప్పటి నుండి చాలా కాలం గడిచిపోయింది మరియు చాలా మార్పులు జరిగాయి. అవును, అయ్యా. మంచిది, ఆ ప్రశస్తమైన జ్ఞాపకాలను బట్టి మనము ప్రభువుకు కృతజ్ఞతలు చెల్లిస్తున్నాము, మరియు ఇంకనూ ఆయనను ప్రేమిస్తున్నాము.

319 ఒక విషయం ఏమిటంటే, ఎవరైనా ఆశ్చర్యపోవచ్చు, ఈ మధ్యనే ఒక రాత్రి...ఇక్కడ వీధిలో నేను సహోదరుడు ఫ్లీమన్ తో మాట్లాడుతున్నాను. మరియు కొన్నిసార్లు, “కూటము ముగిసిన వెంటనే, బ్రెన్హామ్ సహోదరుడు బయలుదేరి వెళ్ళిపోడానికి కారణమేమిటి?” అని ఎవరో అడిగారట.

320 అది ఏమిటంటే, నా భార్య ఒంటరిగా ఉన్నది. చూశారా? మరియు నేను మాట్లాడటం మొదలుపెడితే, నేను అర్ధరాత్రి వరకు మాట్లాడతాను, మరియు ఆమె అక్కడ ఉన్నది, ఎక్కువ సమయం ఒంటరిగానే ఉంటుంది. మరి ఆ కారణంచేతనే, నేను ఆమె దగ్గరికి వెళ్ళడానికి త్వరపడుతుంటాను, మీరు చూడండి, ముఖ్యంగా రాత్రి వేళల్లో; ఎందుకంటే నేను మాట్లాడటం మొదలుపెడితే, నేను ఎక్కువసేపు మాట్లాడతాను. నేను వీరితో ఒక అరగంట మాట్లాడతాను. నేను కేవలం వారి దగ్గరికి వెళ్ళి మరియు, “ఈ రాత్రి మీరు ఎలా ఉన్నారు? మీరు ఎలా ఉన్నారు? నీవు ఎలా ఉన్నావు?” అని అనలేను. నేను ఆ విధంగా చేయను. నేను ఆగి మరియు మాట్లాడతాను; మరియు ఎవరైనా దేనిగురించైనా మాట్లాడటం మొదలుపెడితే, మరి అప్పుడు నేను ఒక గంటవరకు అక్కడే ఉంటాను. చూశారా? మరియు అందువలనేయైయున్నది, మరి ఆమె మెలుకువతో ఉండి వేచిచూస్తూ ఆ విధంగా ఉంటుంది. మరియు అది ఆ కారణంవలనేయై యున్నది. అది నా స్నేహితులను కలిసి వారితో కరచాలనము చేసి మరియు మన సహవాసమును వ్యక్తపరచి మరియు మొదలగునవి చేయడం, నాకు ఇష్టం లేనందుకేమోనని మీరు అనుకోకూడదని నేను కోరుకుంటున్నాను, అయితే అది కేవలం ఆ కారణమువలనైయున్నది.

321 కాబట్టి, ఇప్పుడు, ప్రతి ఒక్కరూ వ్యాధి బాధలు గలవారి కొరకు ప్రార్థనలో ఉండండి.

322 మరియు శ్రీమతి. హార్వే ఆ ఇబ్బందులన్నిటితో ఉన్నది, ఇప్పుడు ఆమె బాగవుతున్నది. అవును, అయ్యా. మరియు నేను...నేను...ఇప్పుడు, నాకు

తెలిసినంతవరకు, ఇక్కడ, ఎవరో ఒక వైద్యుడు ఉండవచ్చును. మరియు ఈ వేదిక మీద నేను తప్పు చెప్పినట్లైతే, దేవుడు నన్ను క్షమించును గాక. అయితే ఆ వైద్యులు ఆ స్త్రీకి చేసినదానికి, దేవుడు వారిని బాధ్యులుగా ఎంచుతాడని నేను నమ్ముతున్నాను. నేను——నేను శస్త్రచికిత్సను నమ్ముతాను, నేను మందులను నమ్ముతాను. నిశ్చయంగా, నేను దానిని నమ్ముతాను. కార్లకు మరియు మొదలగువాటి కొరకు ఆయన మెకానిక్కులను ఎలా పంపాడో, సరిగ్గా అదే విధంగా దేవుడు వీరిని మనకు సహాయం చేయడానికి పంపించాడు. అయితే ఆ చిన్న స్త్రీ, వైద్యుడు ఆమె విషయంలో చేతులెత్తేశాడు, మరియు ఇట్లన్నాడు, "ఆమె పూర్తిగా కాన్సర్ వ్యాధితో ఉన్నది, చేయడానికి ఏమీ లేదు." ఒక గుంపు పిల్లలయొక్క చిన్న తల్లి.

323 నేను ఆమె దగ్గరికి వెళ్ళాను, మరియు ప్రార్థన ద్వారా ఏమి జరుగుతుందో ఆమెకు వివరించడానికి ప్రయత్నించాను...మరియు——మరియు ఆమె కేవలం యవ్వన స్త్రీయైయున్నది, దాదాపు ఇరవై-ఐదు సంవత్సరాల వయస్సు గలది. మరియు దేవుడు ఆమె చిన్న బిడ్డను మెనింజైటిస్ వ్యాధి నుండి ఎలా స్వస్థపర్చాడో, ఇప్పుడు ఆ పిల్లల ఆసుపత్రిలో ఆ బిడ్డ, "మిరాకిల్ బేబీ" అని పిలువబడుతున్నది. మరియు ఆ——ఆ చిన్న బిడ్డ ఉన్న అంతటి భయంకరమైన పరిస్థితినుండి, ప్రభువు దానిని వెంటనే స్వస్థపరిచాడు. వారు, వైద్యులు, దానిని గ్రహించలేకపోయారు. నేను శ్రీమతి. హార్వే దగ్గరికి వెళ్ళాను, మరియు నేను ఇట్లన్నాను, "ఇప్పుడు, శ్రీమతి. హార్వే, వైద్యులు నిన్ను విడిచిపెట్టేశారా?"

324 "అవును, అయ్యా. అది..."

325 మరియు ఆమె భర్త ఇట్లన్నాడు, "అవును, ఆమెకు చేయడానికి ఏమీ లేదు, ఆమె అసలు పూర్తిగా కాన్సర్ వ్యాధితో నిండిపోయింది."

326 నేను ఇట్లన్నాను, "మంచిది, ఇప్పుడు మనము చేయాల్సినది ఏమిటంటే, దేవుడు నిన్ను స్వస్థపరుస్తాడని...స్వస్థపరుస్తాడని, దేవుడిని నమ్మడమే." మరియు నేను ఇట్లు చెప్పాను, "అది ఎలా జరుగుతుందంటే, క్యాన్సర్ వెంటనే విడిచిపెట్టకపోవచ్చును; కాని మనము ప్రార్థించినట్లైతే, అప్పుడు కాన్సర్ యొక్క జీవము వెళ్ళిపోతుంది. నీవు కొంతకాలము అనారోగ్యముగానే ఉండవచ్చును, మరియు——మరియు" ఇట్లన్నాను "నీవు వెంటనే ఉపశమనమును పొందవచ్చును." మరియు నేను ఇట్లన్నాను, "పిదప కొన్ని రోజుల తర్వాత నీవు ముందెన్నటి కంటే ఎక్కువగా అనారోగ్యముకు గురికావచ్చును." అయితే నేను ఇట్లు చెప్పాను, "నీవు క్యాన్సర్ కి వ్యతిరేకముగా నీ విశ్వాసమును ఉంచాలి." నేను ఇట్లన్నాను, "క్యాన్సర్ బ్రతికితే, నీవు చనిపోతావు. కాన్సర్ చనిపోతే, నీవు బ్రతుకుతావు." మరియు నేను ఇట్లు చెప్పాను, "ఇప్పుడు మనం ప్రార్థన చేద్దాం."

327 మరియు మేము ప్రార్థించాము, మరియు నేను చూసిన ప్రతీ ఋజువు ప్రకారంగా, దేవుడు ఆ స్త్రీ శరీరమును తాకాడు. మరియు వెంటనే ఆమె పరిస్థితి మెరుగైనది, ఆమె మా అమ్మను చూడటానికి వెళ్ళింది, ఆమె పరిసర ప్రాంతాలను సందర్శించినది, (ఆమె అటువంటి దుస్థితిలో ఉండి కూడా అలా చేసినది) ఎటువంటి నొప్పులను కలిగిలేదు. మరియు తర్వాత దాదాపు మూడు రోజులకి ఆమె మరలా జబ్బునపడటం మొదలైనది.

328 మరియు అప్పుడు ఆ పట్టణపువారు "వైద్యులు గనుక దాని కొరకు ఆపరేషన్ చేస్తే, డాక్టర్ ఖర్చులు తాము చెల్లిస్తామని" చెప్పారట.

329 మరియు ఇప్పుడు నేను తప్పు చెప్తున్నట్లైతే, దేవుడు నన్ను క్షమించును గాక. అయితే వారు ఆ యవ్వన తల్లిని తీసుకెళ్ళి, ఆమెను ఒక "గినియా పంది" వలె చేశారు. వారు ఆమెను అక్కడికి తీసుకెళ్ళి, మరియు తన కడుపులో నుండి తన పేగులను, మరియు అటువంటివాటన్నిటినీ తీసివేసారు. లోపల మల మూత్ర విసర్జన గొట్టములను వెలుపలకు లాగి, మరియు వాటిని ప్రక్కలకు లాగారు. మరియు తొమ్మిది గంటలు మరియు ఎన్నో గంటలు ఆపరేషన్ బల్ల మీద ఉంచారు ఆ నర్సు ఇట్లన్నది, "అది ఒక వధశాల వలె కనబడింది, అక్కడ వారు ఆమె లోపలి భాగములను ఒక దగ్గరనుండి ఒక దగ్గరకు మారుస్తూ ఉన్నారు, ప్లాస్టిక్ అండాశయాలను మరియు ప్లాస్టిక్ ట్యూబ్‌లను అక్కడ పెట్టారు." అది వినడానికి పచ్చిగా ఉన్నది, కాని అది సత్యము. మరియు ప్లాస్టిక్ పేగులు మరియు అలాంటివి అమర్చారు, మరియు ఆ స్త్రీని అటువంటి స్థితిలో వదిలేశారు, ఒక చిన్న తల్లియైయున్నది. నా ఆలోచనా విధానములో, నేను చెప్తున్నాను, ఆ వైద్యులు హత్యా నేరమునకు దోషులైయున్నారు.

330 ఆమె వారితో చెప్పినది, ఆమె ఇట్లన్నది, "బ్రెన్హామ్ సహోదరుడు నా కొరకు ప్రార్థించాడు." మరియు ఇట్లన్నది, "క్యాన్సరు-‐-క్యాన్సరు చనిపోయిందని మేము నమ్ముతున్నాము."

331 అందుకతడు ఇట్లన్నాడు, "నేను నీ కొరకు ఒక వార్తను కలిగియున్నాను, 'నీ క్యాన్సర్ బ్రతికే ఉన్నది.'"

332 అతడు దానిని ఎలా చెప్పగలడు? అది లోపల ఉన్నది, ఏ ఎక్స్-రే కూడా దానిని చెప్పలేదు. కాన్సరు అనేది ఒక‐‐‐మీరు ఎక్స్-రే ద్వారా కాన్సరును గుర్తుపట్టలేరు, స్వయంగా అదే మాంసమైయున్నది, మీరు దానిని చూడలేరు. వారు చేసిన ఒకే ఒక్కటి ఏమిటంటే, ఆ స్త్రీని కోసి మరియు ఆమెను ముక్కలుగా చేశారు. అంతే. ఇప్పుడు ఆమె గనుక నా తల్లియైయుంటే, నేనైతే ఆ విధంగా ఒకరిని "గినియా పందిగా" మార్చడానికి బదులు ఆమెను దేవునిపై ఆమె విశ్వాసమును పరీక్షించుకోనిచ్చేవాణ్ణి. ఇప్పుడు నేను——నేను తప్పు చెప్పినట్లైతే, నేను——నేను తప్పుడు ఉద్దేశమును కలిగియున్నట్లైతే, దేవుడు నన్ను క్షమించాలని నేను కోరుతున్నాను, మీరు చూడండి. ఎందుకంటే ఆపరేషన్ల మీద నాకు నమ్మకం లేదని లేదా వైద్యుల మీద మరియు అటువంటివాటి మీద నాకు నమ్మకం లేదని మీరు అనుకోకూడదని నేను కోరుతున్నాను. అవి మంచివే. అయితే, మీరు ఒక వ్యక్తిని కోసి చూడటానికి ముందు మీరేమి చేస్తున్నారో మీకు తెలిసియుండాలని నేను అనుకుంటున్నాను, కేవలం ఆ విధంగా వైద్య ప్రయోగం కొరకు వారిని ఉపయోగించకూడదు. అది నిజము. మరియు ఇప్పుడు, అవును, ఆమె బ్రతుకడం కష్టం. అంతే. ఆమె బ్రతికినట్లైతే, అది ఖచ్చితంగా ఇప్పటివరకు జరిగిన అత్యంత గొప్ప అద్భుతములలో ఒకటిగా నిలుస్తుంది. ఆ స్త్రీ క్రిందకు చూసి, ఒక ప్రక్కన తన ప్రేగులు, మరియు మరొక ప్రక్కన తన కిడ్నీలు పనిచేయవలసి యుండటాన్ని చూసినప్పుడు, ఆమె ఈ విధంగా స్పృహకోల్పోయినది, ఒరిగిపోయింది‐‐‐ ఏంటీ, దానికసలు ఎంతో సమయం పట్టలేదు‐‐‐ఈ చిన్న దీనురాలు స్పృహ కోల్పోయింది. మరియు ఒక ఇరవై-రెండు లేదా ఇరవై-ఐదు-సంవత్సరాల

వయస్సుగల తల్లియైయున్నది, ముగ్గురు లేదా నలుగురు చిన్న పిల్లలను పెంచవలసియున్నది. నా జీవితంలో నేనెన్నడూ వినని అత్యంత దయనీయమైన విషయమైయున్నది. నేను ఇట్లన్నాను, "నా ఆలోచనా విధానము ప్రకారమైతే, ఆ వైద్యుడు దోషియైయున్నాడు..." పట్టణపు ప్రజలు దాని ఖర్చులను చెల్లిస్తున్నారు గనుక వారు ఆ స్త్రీని కేవలం వైద్య ప్రయోగము కొరకు తీసుకున్నట్లైతే, అప్పుడది తప్పు, అది అనుమతించబడకూడదు.

333 [దేవుడు ఆ స్త్రీని తిరిగి పూర్వస్థితికి తీసుకురాగలడా అని ఒక సహోదరుడు అడుగుతున్నాడు—సంపా.] మంచిది, సహోదరుడా, నేను మీకు చెప్తున్నాను, అది అసాధ్యము కాదు. మరియు అది—అది కాదు...అది—అది సాధ్యమే, మరియు అది సంభవించే అవకాశం కూడా ఉన్నది. ఎందుకంటే కాలిఫోర్నియాలో, చేయి తెగిపోయిన ఒక వ్యక్తి నాకు తెలుసు (కాగితములో వ్రాసుకుంటున్న మీరంతా వ్రాసుకోండి), అతనికి ప్రార్థన చేయబడినది, మరియు ఇక్కడ నుండి ఊడిపోయియున్న *ఈ* చేయి వ్రేళ్ళ వరకు పెరిగింది, ఇప్పుడు దానిమీద వ్రేళ్ళు వస్తున్నాయి; మోచేయి నుండి, మణికట్టు నుండి, ఆ చెయ్యి నుండి, మరియు వేళ్ళ మీద మెటికల భాగములు తిరిగి పెరిగినవి, మీరు చూడండి. అది, ప్రతి నెల హెరాల్డ్ ఆఫ్ ఫెయిత్ మ్యాగజీన్ లో వచ్చిందని, నేను నమ్ముతున్నాను. అతడు తన చేతులను *ఈ* విధంగా చాపినా కూడా, అతని చెయ్యి ఊడిపోయిన చోట ఏదో, అది ఎక్కడనుండి పెరిగిందో చూపించబడినది. దాదాపు ఒక సంవత్సరం పాటు, ప్రతి నెల అది ఎలా పెరిగిందో చూపించబడినది.

334 [ఆ సహోదరుడు మరలా మాట్లాడుతున్నాడు—సంపా.] నిశ్చయంగా, అది నిజము. నేను నమ్ముతున్నాను...అది—అది—అది ఒక అరుదైన విషయము, చూడండి, అది చాలా అరుదైన విషయము. అప్పుడప్పుడు నేను అటువంటివాటిని విన్నాను. ఇప్పుడు, సహోదరుడు బోస్వర్త్ విషయంలోనైతే, అతడు ఒక రాత్రి ఒక స్త్రీ కొరకు ప్రార్థించాడు. మరియు నా కూటములో కూడా అటువంటి ఒక సంఘటన జరిగింది. అయితే సహోదరుడు బోస్వర్త్ విషయంలో వెంటనే జరిగినది; నా విషయంలో అది జరగడానికి కొంచెం సమయం పట్టినది.

335 అతడు ఒక స్త్రీ కొరకు ప్రార్థించాడు...ఇప్పుడు, నేను ఆ స్త్రీ యొక్క సాక్ష్యమును చదివాను. కాన్సర్ వ్యాధితో ఉన్నది, ముక్కు లేదు; అది ఆమె ముక్కును తినివేసినది. మరియు ఆ మరుసటి ఉదయమే ఆ స్త్రీ ఒక ముక్కును కలిగియున్నది. ఇప్పుడు, నాకు ఇది తెలుసు...ఇప్పుడు, అది సహోదరుడు బోస్వర్త్ కు చెందినది, స్వస్థపరచువాడైన క్రీస్తు, అనే తన పుస్తకములో ఉన్నదని, నేను నమ్ముతున్నాను, లేదా, ఆనందమును తెచ్చువాడు, వాటిలో ఏదో ఒకదానిలో కావచ్చును. ఇప్పుడు, అది ఆ స్త్రీ యొక్క సాక్ష్యములో, ఆమె పేరు మరియు చిరునామాతో పాటు ఉన్నది. మరియు అది జరిగినదని ఋజువు చేయడానికి, ఆమె పొరుగువారిని మరియు వైద్యులను మరియు సమస్తమును కలిగియున్నది.

336 ఇప్పుడు, ఆర్కాన్సాస్ లోని లిటిల్ రాక్ వద్ద, ఒక రాత్రి ఒక గదిలో, నేను అక్కడ ప్రార్థించాను...లిటిల్ రాక్ కాదు, అయితే జోన్స్ బురో అయ్యున్నది. నేను ప్రార్థించాను..."నేను చివరి వ్యక్తి కొరకు ప్రార్థించేవరకు నేను ఉండబోవుచున్నాను," అని నేను చెప్పాను. నేను ఎనిమిది రాత్రింబవళ్ళు వేదిక మీదనే ఉన్నాను, చూడండి. మరియు పిదప...మరియు ఆ గది ప్రక్కగా ఒక

స్త్రీ వచ్చినది, తన చేతిరుమాలును ఈ విధంగా పైకి పెట్టుకొనియున్నది, మరియు ఆమె ఏడుస్తున్నదని నేను అనుకున్నాను. మరియు నేను చెప్పాను...ఓ, అప్పుడు తెల్లవారుజామున రెండు లేదా మూడు గంటలు అవుతుందనుకుంటా, నేను, "సహోదరీ, ఏడ్వవద్దు, దేవుడే స్వస్థపరచువాడైయున్నాడు" అని అన్నాను.

337 అందుకామె, "సహోదరుడా బ్రెన్హామ్, నేను ఏడ్వడంలేదు" అని చెప్పింది. ఆమె చేతిరుమాలును తీసివేసినది; ఆమెకు ముక్కు లేదు, చూడండి. వైద్యులు చెప్పారు...క్యాన్సర్ వ్యాధి ఆమెలోని తెల్లని ఎముకవరకు తినివేసింది...అవి కనబడుతున్నాయి. మరియు నేను ఆమె కొరకు ప్రార్థన చేశాను, మరియు ఆమెను స్వస్థపరచమని ప్రభువును అడిగాను.

338 మరియు అప్పటినుండి దాదాపు నాలుగు లేదా ఐదు వారములు, నేను టెక్సార్కానాలో ఉన్నాను. మరియు చక్కగా-వస్త్రధారణ చేసుకున్న ఒక మర్యాదస్తుడైన వ్యక్తి అక్కడ కూర్చొనియున్నాడు, అతడు, "బ్రెన్హామ్ సహోదరుడా, నేను ఒక్క మాట మాట్లాడవచ్చా?" అని అడిగాడు.

339 అతడు వేదిక మీదకు వచ్చినవెంటనే, ఆ ద్వారపాలకులలో ఒకరు అతణ్ణి మౌనముగా ఉంచడానికి ప్రయత్నించారు. నేను, "సరే, ఏమిటో మనం చూద్దాము" అని చెప్పాను.

340 అతడు, "ఈ యవ్వన స్త్రీని మీరు గుర్తుపట్టారా?" అని అడిగాడు.

341 నేను, "లేదు, నేను గుర్తుపట్టలేదు" అని చెప్పాను.

342 అప్పుడామె, "మీరు ఈ ఫోటోను చూస్తే గుర్తుపడతారు" అని అన్నది. మరియు అతడు టెక్సార్కానాలో కీటక నివారణ పనిచేస్తాడు, మరియు ఆమె అతని తల్లియైయున్నది, సరిగ్గా ఇదివరకు ఉన్న ముక్కు ఆకారములోనే పెరిగిన ఒక సరి-కొత్త ముక్కును కలిగియున్నది.

343 ఇప్పుడు అది ఏమి చూపిస్తుందంటే దేవుడు...అది జరిగించబడటాన్ని నేను చూశాను. ఇప్పుడు, ఆ చిన్న శ్రీమతి. హార్వే కొరకు దేవుడు దానిని చేయగలడు. మరియు ఆయన దానిని చేయాలని నేను ప్రార్థిస్తున్నాను, ఏలయనగా ఆ చిన్నది బ్రతకాలని ఆశపడుతున్నది.

344 సహోదరుడా టోనీ, నీవు చెప్పడానికి ఏదైనా ఉందా?

[సహోదరుడు టోనీ జరిగిన ఒక స్వస్థత గురించి సమాచారాన్ని ఇస్తున్నాడు—సంపా.] అది నిజము.

ఆమేన్. ఆమేన్. అవును, అది కూడా, మంచిది. అవును, ఆయన ఖచ్చితంగా దానిని చేస్తాడు, ఆయన ఒక స్వస్థపరచువాడైయున్నాడు.

[ఒక సహోదరుడు బ్రెన్హామ్ సహోదరునితో మాట్లాడుతున్నాడు—సంపా.] అవును. అవును. అవును, సహోదరుడా. ఆమేన్. ఖచ్చితంగా. అవును.

345 నేను నిశ్చయంగా...సరే, కుమారుడా, దేవుడు నీకు దానిని పునరుద్ధరిస్తాడని నేను ఆశపడుతున్నాను, నీవు దానితో నేరుగా వెనుకకు వెళ్ళి మరియు అతనికి చూపించగలుగుతావు. అది ఖచ్చితం. అది దేవుని మహిమార్థమైన ఒక సాక్ష్యము కొరకైయున్నది, దేవుడు దానిని చేయాలని ప్రార్థించండి. ఓ, ఆయన—ఆయన...

ఆయన సర్వశక్తిగల దేవుడైతే, ఆయన సమస్తమును చేయగలడు. ఆయన వాటిని, సమస్తమును చేయలేకపోతే, ఆయన సర్వశక్తిగల దేవుడు కాదు.

346 మనము ఏమైయున్నామో, ఆ విధంగా మనల్ని తయారు చేసినది ఒకటి ఉన్నది, లేదంటే మనకు ఒక——ఒక పక్షి వంటి తల, లేదా అలాంటిదేదో ఉండేది, మనలో ప్రతి ఒక్కరిని ఒక పోలికతో తయారుచేయడానికి, ఒక సింధూర వృక్షమును, ఒక చినారు వృక్షమును, ఒక తాటి చెట్టును తయారు చేసి, మరియు——మరియు అవి ఒకొక్కటి వాటి స్వభావం ప్రకారం భిన్నంగా ఉండేలా చేయడానికి మన వెనుక ఒక మహామేధస్సు లేకపోతే ఇది సాధ్యమయ్యేది కాదు. మనల్ని...కొందరిని బూరుతో, కొందరిని ఈకలతో, కొందరిని చర్మములతో తయారుచేయలేదు...చూశారా, దాని వెనుక ఉన్నది, దానిని——దానిని నియంత్రించేది ఒక మహామేధస్సుయైయున్నది. అవును ఆయన సమస్తమును తన చేతులలో పట్టుకొనియున్నాడు. మరియు ఆయన సమస్తమును చేయగలడని నాకు తెలుసు. మరియు మేము దాని కొరకు ప్రార్థిస్తాము, మేము ప్రార్థిస్తాము.

347 [ఒక సహోదరుడు బ్రెన్హామ్ సహోదరునితో మాట్లాడుతున్నాడు——సంపా.] సరియే. మనము...

348 ["బిల్లీ సహోదరుడా, నన్ను మన్నించండి," అని సహోదరి స్నైడర్ చెప్పింది.——సంపా.] అలాగే, అమ్మా, పర్వాలేదు, మాట్లాడండి. [గడిచిన ఆదివారము సహోదరుడు బ్రెన్హామ్ గారు తన కొరకు ప్రార్థించినప్పుడు, ఆమె స్వస్థత పొందిందని సహోదరి స్నైడర్ చెప్తున్నది.] ఆమేన్. మీకు తెలుసా, సహోదరి స్నైడర్, నేను ఆలోచించడానికి ప్రయత్నించాను, ఒకసారి నేను ఇక్కడ ఆ అభిషేకములో నిలబడియుండగా, నేను అనుకున్నాను...నేను సహోదరుడు కాక్స్ తో చెప్పాను, నేను ఇట్లన్నాను, "నేను ఇకపై టెబర్నికల్ వద్ద వివేచనా కూటములను కనీసం ప్రయత్నించబోవడంలేదు." ఓ, సహోదరీ, ఆ దయ్యం నన్ను ఎంతగా ఆటంకపరుస్తాడో మీకు తెలియదు. వాడు దానిని ఎలా——ఎలా చేస్తాడో! మీకు తెలుసా, ఈ వివేచనల గురించి నాకు చెప్తూ ఉంటాడు.

349 మరియు ఇక్కడ, ఏమి తెలిసిందంటే ఇక్కడ శ్రీమతి. ఉడ్ యొక్క సహోదరి...వారి ప్రజలలో ఎవరిని కూడా నేను నా జీవితంలో ఎన్నడూ చూడలేదు. ఆ సమయములో వారు అనేకమంది స్వస్థత పొందారు, మరియు ప్రతి ఒక్కరూ...అంతెందుకు, మీకు తెలుసు కదా, వారిలో చాలా శాతం మంది స్వస్థత పొందారు. మరియు ఆ తర్వాత...ఇప్పుడు వింతైన విషయం ఏమిటంటే: తన సహోదరి, దానికి రెండు వారముల క్రితం, ఒక రాత్రి నేను ఆమెతో కలిసి భోజనము చేశాను,...ఓ, అది ఆ దిగువున కెంటకీలోని పర్వతములలోయై యున్నది, మరియు ఆమె శ్రీమతి. ఉడ్ వంటి స్వరమును కలిగియున్నదని మాత్రమే నాకు——నాకు తెలుసు, మరియు గదిలో అంత ఎక్కువ వెలుగు లేదు. మరియు ఎలాగైనా నేను ఆమె పట్ల ఎటువంటి శ్రద్ధ చూపలేదు, నేను, ఆమె భర్తతోనే ఎక్కువగా మాట్లాడాను, ఆమె భోజనము సిద్ధపరచింది. మరియు మేము బయటకు వచ్చి కూర్చొని తిన్నాము; మరియు తిరిగి లోపలికి వెళ్ళాము, నేను తన భర్తతో మాట్లాడి, లేచి వెళ్ళిపోయాను. (ఈ వేదిక వద్ద నిలబడియుండగా) నేను ఆ స్త్రీని ఎన్నడూ గుర్తుపట్టలేదని నా గంభీరమైన న్యాయాధిపతియైన దేవునికి తెలుసు.

350 మరియు పిదప స్వస్థత కూటము ముగిసిన తర్వాత, పాపులు పశ్చాత్తాపపడటానికి బలిపీఠపు పిలుపు ఇచ్చాను. మరియు ఇదివరకు ఆమె దానికి వ్యతిరేకముగా చాలా కోపంగా ఉండినది; మరియు ఆమె పశ్చాత్తాపపడి ఆమె జీవితమును క్రీస్తుకు ఇచ్చినది, ఆమె తన జీవితమును క్రీస్తుకు లోబరచుకుంటుందని తన చెయ్యిని పైకెత్తినది, మరియు ఏడుస్తూ ఉన్నది. అభిషేకమంతా వెళ్ళిపోయిన తర్వాత, బలిపీఠపు పిలుపునిస్తూ, మరియు అటువంటివి చేస్తున్నాను. మరియు అప్పుడు నేను తిరిగాను, మరియు ఇదిగో ఒక దర్శనము వచ్చినది, మరియు నేను ఆమె సహోదరుణ్ణి చూశాను; అది ఒక సహోదరి, ఈమె అతని సహోదరియైయున్నది, మరియు వారు కలిసియున్నారు.

351 మరియు ఆమె చార్లీ భార్యయని నేను అనుకున్నాను, ఎందుకంటే ఈ మధ్యనే ఒక రోజు చార్లీవాళ్ళ ఇంటి దగ్గర——దగ్గర, బల్ల వద్ద కూర్చొనియుండగా... అతని భార్య, దీనురాలు, మరి ఆమె కలిగియున్న ఒక సమస్యను ప్రభువు నాకు చూపించాడు. మరియు సరిగ్గా ఆ ఘడియ నుండే, ఇప్పుడు తన బల్ల వద్ద కూర్చొనియున్నప్పుడే ప్రభువు ఆమె శరీరమును తాకాడు. టోనీ, ఆ దిగువున, ఉడుతల వేటకు మనము వెళ్ళిన చోటైయున్నది. మరియు ప్రభువు ఆమె శరీరమును తాకి మరియు ఆమె...తన జీవితమంతా ధరించవలసియున్న దీనిని, ఆమె నుండి తీసివేశాడు; కేవలం అక్కడ కూర్చొనియున్నది. మరియు ఆ చిన్న స్త్రీ ఎల్లప్పుడు బల్ల అవతలి చివరన కూర్చొని తినేది, కానీ ఈ రోజైతే, ఆమె నేరుగా వచ్చి, తన కుర్చీని లోపలికి జరుపుకొని, సరిగ్గా నా ప్రక్కన కూర్చొని తింటుంది. ఆమె ఏమి చేస్తుందో ఆమెకు అసలు తెలియదు. ఆమె భర్త ఈ విధంగా కూర్చొనియున్నాడు, మరియు సహోదరుడు బ్యాంక్స్ అక్కడ కూర్చొనియున్నాడు, మరియు మేము మాట్లాడుకుంటున్నాము. మరియు ఆమె చుట్టూ తిరిగి వచ్చి, తన కుర్చీని తీసుకొని, దానిని నా ప్రక్కన వేసుకున్నది. మరియు అది ఒక ఉద్దేశ్యము కొరకైయున్నది, ప్రభువు సరిగ్గా అక్కడే ఒక దర్శనమును చూపించాడు. మరియు అది ఒక స్త్రీ సమస్య గనుక, నేను ఆమె భర్తను పిలిచాను, నేను అతనికి ఏమి జరిగిందో చెప్పడం మొదలుపెట్టాను. అతడు ఇట్లన్నాడు, "బ్రెన్హామ్ సహోదరుడా, అది సరిగ్గా ఆ విధంగానే జరిగినది, ఖచ్చితంగా ఆ విధంగానేయైయున్నది." మరియు అక్కడే అతడు ఆమెతో చెప్పాడు, మరియు ప్రభువు ఆమెను స్వస్థపరిచాడు. మంచిది.

352 మరియు ఈ మధ్యనే ఒక రాత్రి కూటము ముగిసిన తర్వాత, మరియు ఈ మరొక సహోదరి, ఈ యవ్వన ఛార్లెస్ మరియు ఈ స్త్రీ కలిసియుండటాన్ని నేను చూశాను. నేను ఇట్లనుకున్నాను, "ఆమె అతని భార్యయై యుంటుంది; కాని అతని భార్య గోధుమ వర్ణపు తలవెంట్రుకలు గలది, మరి ఈమె నల్లని-తలవెంట్రుకలు గల స్త్రీయైయున్నది." మరియు ఆ దర్శనము ఇక్కడ ఒక మూలకి కదిలివెళ్ళడాన్ని నేను గమనించాను. మరియు ఆమె అక్కడ కూర్చొని తన కన్నులు తుడుచుకుంటున్నది మరియు ప్రభువు ఒక దర్శనమును చూపించాడు అదెప్పుడంటే ఆమె...బలిపీఠపు పిలుపు...ప్రార్థనా కూటము ముగిసిన తర్వాత, రోగులు స్వస్థతపరచబడటం తర్వాత, మరియు బలిపీఠపు పిలుపు ఇవ్వబడినప్పుడైయున్నది, మరియు ఆమె పశ్చాత్తాపపడి తన జీవితమును ఆయనకు ఇచ్చేవరకు దేవుడు వేచియుండి మరియు పిదప తిరిగి ఆమెను

స్పష్టపరిచాడు. మరియు ఆమె...సంవత్సరాలుగా ఆమెకున్న అనారోగ్య సమస్యలు ఆమెను ఉబ్బిపోయేలాగా చేసినవి. మరియు ఆమె ఒళ్ళు ఎంతగా తగ్గిపోయి, మరియు అటువంటిదంతా ఎంతగా జరిగిందంటే, ఆమె శరీరములో ఉన్న (ఆ విషపదార్థాలు) వెళ్ళిపోవడం వలన ఆమె పాదములు ముడతలుపడి ఉన్నాయి. ఎన్నో సంవత్సరాల తర్వాత ఇప్పుడామె ఎన్నడూ లేనంత మంచి అనుభూతిని అనుభవిస్తున్నది, చూడండి. మరియు ప్రభువు తన అద్భుతమైన కృప ద్వారా దానిని ఎలా చేస్తాడో కదా! ఆ కథ అంతేనని నేను అనుకుంటున్నాను; సహోదరి ఉడ్, అంతే కదా? మరియు ఆయన ఎలా చేస్తాడో కదా! తర్వాత... ఏమంటున్నారు? ["గడచిన వారంలో ఆమె ఏడు పౌండ్ల బరువు తగ్గినది," అని సహోదరి ఉడ్ చెప్పింది—సంపా.] ఒక్క వారంలో ఏడు పౌండ్ల బరువు. ఓ, ఆయన దేవుడైయున్నాడు, ఆయన కాడా?

353 ఇప్పుడు, నేను సహోదరుడు నెవిల్‌తో చెప్పడానికి కారణమేమిటో మీకు చెప్తాను...బహుశా ఈ రాత్రికి అతడు ఒక వర్తమానమును కలిగియున్నాడని నేను అనుకున్నాను. "లేదు," అని అతడు చెప్పాడు, అతడు కలిగిలేడు. మరియు మిగిలిపోయిన కొన్ని ప్రశ్నలను నేను ఇక్కడ కలిగియున్నాను, ఇక్కడికి వచ్చి మరియు ఈ ప్రశ్నలకు జవాబునివ్వాల్సిన నైతిక బాధ్యత నాకున్నదని నాకు అనిపించినది. పిదప ఈ రాత్రి నేను వాటి దగ్గరకు రాలేనివి ఇంకా రెండు లేదా మూడు ఉన్నాయి.

354 నేను మీకు చూపించగోరుతున్నాను ఇప్పుడే కొన్ని ఒక బోధకుని నుండి ఇవ్వబడినవి. సహోదరుడు నెవిల్, లేదా బీలర్ ఇప్పుడే వాటిని నాకిచ్చాడు. [ఈ క్రింది ఎనిమిది ప్రశ్నలకు సహోదరుడు బ్రెన్హామ్ గారు IIIవ భాగములో, 67 నుండి 74 ప్రశ్నలుగా జవాబునిస్తారు—సంపా.]

**ప్రకటన 21:19 మరియు 20లోని రాళ్ళు దేనిని సూచిస్తున్నాయి?**

**ప్రకటన 5లోని నాలుగు జీవులను వివరించండి...**అతని ఉద్దేశము 6 అని; అది ప్రకటన 5 కాదు, అది 6 అని, నేను అనుకుంటున్నాను.

**మరియు ఇరవై-నలుగురు పెద్దలు ఎవరు?**

**ఆదికాండము 38లోని ఎర్రని దారము యొక్క అర్థమేమిటి?**

**ప్రకటన 11లో, ఇద్దరు సాక్షుల మరణముకు సంబంధించిన కానుకలు ఎక్కడికి పంపబడవలసియున్నవి?**

**వెయ్యేండ్ల-పాలన తర్వాత పరిశుద్ధులు ఎక్కడుంటారు? మరియు వారు ఎటువంటి శరీరమును కలిగియుంటారు?**

**మనము దేవదూతలకు ఎలా తీర్పు తీర్చుతాము?**

**మొదటి కొరింథీయులలో తలవెంట్రుకల విషయము దేవదూతలను బట్టి అని ఎందుకున్నది?**

355 కొన్ని మంచి వాటి గురించి మాట్లాడండి, అవి కొన్ని మంచి ప్రశ్నలైయున్నవి. ఈ రాత్రి నేను వాటి దగ్గరకు రాలేకపోవచ్చును, కాని ప్రభువు చిత్తమైతే, వాటి కోసం ఈసారి మనం వచ్చినప్పుడు నేను వాటిని చెప్పడానికి ప్రయత్నిస్తాను.

356 ఈ రాత్రి ఇక్కడ నేను కొన్ని మంచివాటిని కలిగియున్నాను; కాబట్టి ఇప్పుడు మనం కేవలం ప్రార్థించి మరియు మనకు సహాయం చేయమని ప్రభువును అడుగుతాము, మరియు మనము తదుపరి, ఓ, ముప్పై-ఐదు, నలభై నిమిషములు వాటిలోనికి వెళ్తాము.

357 ఇప్పుడు, ధన్యుడవైన పరలోకపు తండ్రీ, నీవు మా కొరకు చేసిన వాటన్నిటిని బట్టి మేము నీకు కృతజ్ఞులమైయున్నాము. మరియు, ఓ, నీ కృప మా దగ్గరకు దిగిరావడమనేది ఎంతో ఆశ్చర్యకరముగా ఉన్నది. నేను ఇప్పుడు ఆలోచిస్తున్నాను, ఈ మధ్యనే ఒక రాత్రి, మరి నా చిన్న సహచరురాలు, ఓ, చాలా అనారోగ్యంతో ఉన్నది, మరియు నీవు రంగము మీదకు వచ్చావు. సరిగ్గా ఆ ఘడియనుండే ఆమెకు జ్వరము తగ్గిపోవడం మొదలైనది, మరియు ఇప్పుడు అది పూర్తిగా తగ్గిపోయింది. నేను నీకు కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. మరియు...ఈ రాత్రి ఒక విన్నపమును కోరిన ప్రతి ఒక్కరికి నీవు తోడుంటావని ప్రార్థిస్తున్నాను. మరియు విషయం తమ స్వంత గృహమువరకు వచ్చేదాకా, ఒక చిన్న ప్రార్థన, ఎంత విలువైనదో ఎవరికి అర్థం కాదు. ఓ దేవా, ఏమిటి...నీవు ఎంత——ఎంత వాస్తవమైనవాడిగా అవుతావో. ఒక వైద్యుడు వెళ్ళిపోయి, మరియు, "నాకు తెలియదు, ఎవరైనా ఆ విధమైన స్థితిలో ఉండటం నేను ఎన్నడూ చూడలేదు" అని చెప్పిన ఆ ఘడియలో, మరి అప్పుడు ప్రభువైన యేసు రంగము మీదకు కదిలివస్తాడు.

358 ఓ దేవా, నీవు మాకు ఎంతో వాస్తవమైనవాడిగా ఉన్నావు, మరియు దానినిబట్టి మేము ఎంతో సంతోషిస్తున్నాము. మా బద్ధకపు మార్గములు, మరియు మా తెలివితక్కువ మార్గములన్నిటికి నీవు మమ్మల్ని క్షమిస్తావని మేము ప్రార్థిస్తున్నాము. మరియు, ఓ, ప్రభువా, ఒక అంధకార ప్రపంచములో, పాపము మరియు గందరగోళముతో నిండిన ఒక అంధకార ప్రపంచములో మేము కేవలం మానవమాత్రులమై యున్నామని జ్ఞాపము చేసుకొనుము. మరియు అది మా ముఖము మీద ఉన్నట్లుగా, ఒక తెరగుండా మేము చూస్తున్నాము, మరియు మానవరిత్యా మాకిక్కడ ఎంతవరకు సాధ్యమవుతుందో అంతవరకే మేము చూస్తున్నాము మరియు తెలుసుకుంటున్నాము. కానీ ఒక రోజు ఆ తెర తొలగించబడినప్పుడు, మేము నిన్ను ముఖాముఖిగా చూస్తాము మరియు మేము యెరుగబడిన విధంగానే యెరుగుతాము. ఆ దినము కొరకే మేము పరితపిస్తున్నాము.

359 తండ్రీ, ఇప్పుడు, మేము ప్రజలకు తమ విన్నపము చొప్పున దేవునియొక్క వాక్యమును అందించడానికి ప్రయత్నిస్తుండగా, మాకు సహాయము చేయమని మేము ప్రార్థిస్తున్నాము. అనారోగ్యమంతటిని మా నుండి తీసివేయుము. ప్రభువా, మాకు నీవు అవసరము. మరియు నీవు దానిని అనుగ్రహిస్తావని మేము ప్రార్థిస్తున్నాము. నీ కనికరములు మాకనుగ్రహించబడును గాక, ఏలయనగా యేసు నామములో మేము దానిని అడిగాము. ఆమేన్.

360 ఇప్పుడు, మీకు తెలుసా, ప్రశ్నలకు జవాబునివ్వడంలో, నేను దేశములో అత్యుత్తమమైన వ్యక్తినేమి కాదు. అయితే నాకు సాధ్యమైనంత మంచిగా నేను జవాబునిస్తాను.

361 ఆ రాత్రి నేను మొదలుపెట్టి, మరియు ఆపివేయాల్సివచ్చిన ప్రశ్న ఇదే:

**60. "ఒక్క ఆత్మ ద్వారా మనమందరము క్రీస్తు శరీరములోనికి బాప్తిస్మము పొందియున్నాము."** (అప్పుడు నేను ఆ ప్రశ్నకే జవాబునిస్తున్నానని మీ అందరికీ గుర్తుండియుంటుంది. ఇప్పుడు అది, అవును, మొదటి కొరింథీ 12లో కనుగొనబడుతుంది)...**మనము...క్రొత్తజన్మను పొందుకునే సమయములో, ఇది జరుగుతుంది. ఇదే...ఇదే పరిశుద్ధాత్మ బాప్తిస్మమా, లేదా తర్వాత ఒక బాప్తిస్మము ఉంటుందా, లేదా అది ఒక నింపుదలయైయున్నదా?**

362 ఇప్పుడు, అది ఒక గట్టి ప్రశ్నయైయున్నది, మరియు మనము మన మిగతా సమయమంతా సరిగ్గా దాని మీదనే వెచ్చించవచ్చును, మరియు ఈ రాత్రి మరియు రేపు రాత్రి మరియు ఇంకా అలాగే దాని మీద కొనసాగవచ్చును. అది...అది— అది బైబిలు మొత్తాన్ని తీసుకొని మరియు కలిపి ముడివేస్తుంది. ప్రతి లేఖనము తప్పకుండా బైబిలులోని ప్రతి ఇతర లేఖనముతో సరిగ్గా ముడిపడవలసియున్నది.

363 అయితే దానిని నాకు తెలిసినంత క్లుప్తముగా, స్పష్టముగా చేయడానికి ప్రయత్నిస్తున్నాను, అవి ఒకటి కాదు; నీవు ప్రభువైన యేసుక్రీస్తును నమ్మినప్పుడు, అప్పుడు నీవు క్రొత్తజన్మను పొందుకుంటావు. నీవు ప్రభువును నమ్మినప్పుడు, నీవు ఒక నూతన ఆలోచనను, ఒక నూతన జీవమును పొందుకుంటావు, కానీ అది పరిశుద్ధాత్మ బాప్తిస్మము కాదు. చూశారా? నీవు నమ్మినప్పుడు, నీవు నూతన జన్మను పొందుకున్నావు, నీవు నిత్యజీవమును పొందుకున్నావు. అది దేవుడు నీకిస్తున్న వరమును అంగీకరించడం ద్వారా సార్వభౌమాధికార కృప ద్వారా దేవుడు నీకు ఇస్తున్న బహుమానమైయున్నది. "నా మాటలు విని నన్ను పంపినవానియందు విశ్వాసముంచువాడు, నిత్యజీవము గలవాడు." నిత్యజీవమును కలిగియుంటాడు; అది క్రొత్త జన్మయైయున్నది, నీవు మార్పుచెందావు, దాని అర్థమేమిటంటే నీ "మార్గము త్రిప్పబడినది."

364 అయితే పరిశుద్ధాత్మ బాప్తిస్మము నిన్ను క్రీస్తుయొక్క శరీరములో పెడుతుంది, పరిచర్య నిమిత్తము వరములకు లోబడునట్లుగా చేస్తుంది. అది నిన్ను ఇంకెక్కువ క్రైస్తవుడిగా చేయదు, అది కేవలం నిన్ను వరములయొక్క శరీరములో పెడుతుంది. చూశారా? "ఇప్పుడు, ఒక్క ఆత్మ ద్వారా" (మొదటి కొరింథీ 12) "మనమందరము ఒక్క శరీరములోనికి బాప్తిస్మము పొందియున్నాము. ఇప్పుడు," పౌలు ఇట్లు చెప్తున్నాడు, "భిన్నమైన వరములున్నవి, మరియు ఈ శరీరములో తొమ్మిది ఆత్మసంబంధమైన వరములున్నవి." మరియు ఈ శరీరములో...ఈ వరములలో ఒకదానిని కలిగియుండడానికి నీవు ఈ శరీరములోనికి బాప్తిస్మము పొందియుండాలి. అవి శరీరముతో పాటు వస్తాయి.

365 అయితే, ఇప్పుడు, నిత్యజీవమును కలిగియుండి ఒక క్రైస్తవునిగా ఉండే విషయమైతే, నీవు నమ్మిన క్షణమే నీవు ఒక క్రైస్తవుడవయ్యావు. ఇప్పుడు, అది నమినట్లు-చేయడం కాదు, అది నిజంగా ప్రభువైన యేసును నమ్మి మరియు ఆయనను నీ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించడమైయున్నది; సరిగ్గా అక్కడే నీవు తిరిగి జన్మించావు, మరియు నిత్యజీవమును కలిగియున్నావు. దేవుడు నీలోపలికి వస్తాడు.

366 ఇపుడు గమనించండి, నిత్యజీవము; యేసు ఇట్లు చెప్పాడు, "నా మాటలు విని నన్ను పంపిన వానియందు విశ్వాసముంచువాడు, నిత్యజీవము గలవాడు, అతడు

తీర్పులోనికి రాడు గాని మరణము నుండి జీవములోనికి దాటియున్నాడు." సరిగ్గా అప్పుడే నీవు ఒక నూతన సృష్టియైయున్నావు. పిదప పౌలు అపొస్తలుల కార్యములు 19లో, అటువంటి కొందరిని కలిశాడు. అక్కడ వారు ఒక బోధకుణ్ణి కలిగియున్నారు మరి అతడు అపొల్లో అను పేరుగల ఒక మార్పుచెందిన న్యాయవాదియైయున్నాడు. మరియు అపొల్లో లేఖనములలో ఒక ధీటైన వ్యక్తియైయున్నాడు, మరియు అతడు యేసే క్రీస్తని లేఖనముల ద్వారా ఋజువు చేస్తున్నాడు. చూశారా?

367 ఇపుడు గమనించండి. అపొల్లో, వాక్యము లోనుండి, వాక్యము ద్వారా ఋజువు చేస్తున్నాడు. "వినుటవలన విశ్వాసము కలుగును, వాక్యమును వినుటవలనైయున్నది. నా మాట విని, నన్ను పంపిన వానియందు విశ్వాసముంచువాడు, నిత్యజీవము గలవాడు." మీకు అది అర్థమైందా? అపొల్లో, వాక్యము ద్వారా, ఋజువు చేస్తున్నాడు. మరియు వీరు క్రైస్తవులు, వీరు అనుచరులు, శిష్యులైయున్నారు. మరియు అపొల్లో వాక్యము ద్వారా, యేసే క్రీస్తని ఋజువు చేస్తున్నాడు. మరియు వారు యోహాను బాప్తిస్మమును మాత్రమే ఎరిగినవారై, మరైనను గొప్ప ఆనందమును కలిగియున్నారు మరియు వాక్యమును స్వీకరించారు.

368 మరియు పౌలు ఎఫెసు పై ప్రదేశములలో సంచరించినప్పుడు, అతడు ఈ శిష్యులను కనుగొని మరియు అతడు ఇట్లన్నాడు, "మీరు విశ్వసించినప్పుడు మీరు పరిశుద్ధాత్మను పొందితిరా?" చూశారా?

369 ఇప్పుడు, మీరు నమ్మినప్పుడు, "మీరు నిత్యజీవమును కలిగియున్నారు," అని యేసు చెప్పాడు. అదే క్రొత్త జన్మయైయున్నది. అది నీ మార్పుయైయున్నది, మారడమైయున్నది. కానీ పరిశుద్ధాత్మ బాప్తిస్మమనేది మీరు దేనిలోనికైతే బాప్తిస్మము పొంది మరియు మీ ద్వారా పనిచేయునట్లు ఈ తొమ్మిది వరములకు లోబడతారో అట్టి దేవుని శక్తియైయున్నది; మరి అవి, ఉపదేశించడం, సువార్తికులు, అపొస్తలులు, కాపరులు, ప్రవక్తలు మొదలగునవి,...మరియు నీవు ఈ శరీరములోనికి బాప్తిస్మము పొందినప్పుడు, శరీరముయొక్క వరములన్నీ దీనిలోపలికి వస్తాయి. మరియు అది...నిన్ను ఇంకెక్కువ క్రైస్తవునిగా చేయదు గాని, అది నిన్ను స్థానం ప్రకారంగా జీవముగల దేవుని సంఘములో పరిచర్య చేసే ఆత్మగా నియమిస్తుంది. ఇప్పుడు మీకది అర్థమైందా? చూశారా?

370 ఇపుడు ప్రశ్న ఏమిటంటే...మనము దానికి ఒక్కొక్కటిగా జవాబునిద్దాము, మూడు ప్రశ్నలున్నాయి.

> **"ఒక్క ఆత్మ ద్వారా మనమందరము క్రీస్తు శరీరములోనికి బాప్తిస్మము పొందియున్నాము."**

> అది సరియే, మొదటి కొరింథీ 12 దానికి జవాబును ఇస్తుంది. మంచిది.

> **మనం క్రొత్త జన్మను పొందుకున్న ఆ సమయములో, ఇది జరుగుతుందా? అది అప్పుడేనా?**

371 వారు తెలుసుకోవాలనుకున్నది అదే, అవును..."ఒక్క ఆత్మ ద్వారా..." కాదు. కాదు. "ఒక్క ఆత్మ ద్వారా మనమందరము ఒక్క శరీరములోనికి బాప్తిస్మము

పొందియున్నాము." చూడండి, క్రొత్తజన్మ మొదలయ్యేది అప్పుడు కాదు, క్రొత్తజన్మ మొదలయ్యేది నీవు ప్రభువైన యేసును నమ్మినప్పుడైయున్నది.

372 ఇప్పుడు చూడండి, ఒక్కటి కూడా లేదు...ఒక్కటి కూడా లేదు...ఇప్పుడు వినండి. నమ్మడం తప్ప నీవు ఏమి చేయగలవు? నీవు ఇంకా ఏమి చేయగలవు? కేవలం దానిని నమ్మడానికిమించి నీవు ఏమి చేయగలవు? నీవు చేయగల ఒక్క విషయమును నాకు చెప్పు. దానిని నమ్మడం కాకుండా నీవు చేయగలిగేది ఒక్కటి కూడా లేదు. ఇప్పుడు, నీవు నమ్మడానికి అతీతంగా ఏదైనా జరిగినట్లైతే, అది నీ స్వంత క్రియ కాదు, అది దేవుని క్రియయైయున్నది. అందుచేత...

373 ఇప్పుడు మనము దానిని చెప్పినట్లైతే మీరు...నేను చాలాసార్లు చూశాను, అనేకసార్లు, ప్రజలు పరిశుద్ధాత్మను పొందుకున్నారనుటకు "భాషలలో మాట్లాడటాన్ని ప్రాథమిక ఋజువుగా" అంగీకరించడాన్ని చూశాను. మరియు కొన్నిసార్లు ప్రజలను కుదిపివేసి, లేదా వారిని కొట్టి మరియు వారిని తట్టి, "దాన్ని చెప్పండి. దాన్ని చెప్పండి. దాన్ని చెప్పండి. దాన్ని చెప్పండి" అని అంటారు. మీకు తెలుసు కదా, ఒక మాటను పదే పదే చెప్పిస్తారు, "దాన్ని చెప్పండి. దాన్ని చెప్పండి. దాన్ని చెప్పండి" అంటారు. చూశారా, అది మీయంతట మీరు చేస్తున్న ఒక విషయమైయున్నది. మరియు—మరియు—మరియు అది...అది...అది—అది అసలేమియు కాదు. మీరు భాషల గందరగోళమును పొందుతారేమో. మీరు అటువంటి చాలా విషయాలను, మరియు అనుభూతులను పొందుతారేమో. కానీ మీ వ్యక్తిగత విశ్వాసమునకు అతీతంగా ఏదైనా జరిగినట్లైతే, తప్పకుండా అది మీకు ఇవ్వబడిన దేవునియొక్క దైవిక వరమైయుండవలసి యున్నది. చూశారా?

374 "మరియు ఒక్క ఆత్మ ద్వారా మనమందరము ఒక్క శరీరములోనికి బాప్తిస్మము పొందియున్నాము." అది నిజము, చూడండి. పరిశుద్ధాత్మ బాప్తిస్మము మరియు క్రొత్తజన్మ భిన్నమైన కార్యములైయున్నవి. ఒకటి ఒక జన్మయైయున్నది, ఒకటి ఒక బాప్తిస్మమైయున్నది. ఒకటి మీకు నిత్యజీవమును తీసుకువస్తుంది, మరొకటి మీకు శక్తిని ఇస్తుంది. అది పనిచేసేటట్లు చేయడానికి, నిత్యజీవములోనికి శక్తిని ఇస్తుంది, చూడండి. ఇప్పుడు మీకు అది అర్థమైందా? సరే. మంచిది.

375 ఇప్పుడు ఇక్కడ మరొకటి ఉన్నది, రెండవ ప్రశ్న, ఆ రాత్రి నేను తీసుకున్నవాటిలో ఉత్తమమైనది:

## 61. యేసుయొక్క శరీరము సమాధిలో ఉన్న మూడు దినములు ఆయన ఆత్మ ఎక్కడున్నది? ఆయన ఆత్మ ఎక్కడున్నది?

376 ఇప్పుడు, ఆయన ఆత్మ, మీరు గనుక లేఖనములను వెంబడించినట్లైతే,... మంచిది, మనము అనేక స్థలములను తీసుకోగలుగుతాము. అయితే, నేను ఆశ్చర్యపోతున్నాను, ఎవరి దగ్గరైనా ఒక బైబిలు ఉన్నదా? స్ట్రైకర్ సహోదరుడా, నీ దగ్గర బైబిలు ఉందా? మంచిది. సహోదరుడా నెవిల్, నీ దగ్గర ఒకటి ఉందా? నా కొరకు కీర్తనలు 16:10 ని తెరవండి. మరి ఇంకెవరి దగ్గర ఉంది? సహోదరి ఉడ్, అక్కడ నీ దగ్గర బైబిలు ఉందా? మంచిది, స్ట్రైకర్ సహోదరుడా, (మంచిది, ఎవరైనా ఒకరు), మీరు అపొస్తలుల కార్యములు 2:27 ను తెరవండి, అపొస్తలుల కార్యములు 2:27.

377 మరియు ఇప్పుడు, మొదటిగా, యేసు మరణించినప్పుడు_ _ _మీరు మరణించినప్పుడు, మీ శరీరము చనిపోతుంది. మరణము అనే పదముకు "వేరుచేయబడుట" అని అర్థము, కేవలం మీ ప్రియమైన వారినుండి వేరుచేయబడుట. అయితే ఇక్కడ, పరిశుద్ధ యోహాను 11వ అధ్యాయములో, ఆయన ఇది చెప్పాడు, "వినువాడు_ _ _" కాదు_ _ _నన్ను మన్నించండి; "నా మాటలు వినువాడు నిత్యజీవము గలవాడు" అనేది, అది పరిశుద్ధ యోహాను 5:24లో ఉన్నది.

378 అయితే ఆయనను ఎదుర్కోడానికి వచ్చిన మార్తతో, యేసు ఇట్లన్నాడు,_ _ _ ఆమె ఇట్లన్నది, "నీవు ఇక్కడ ఉన్నట్లైతే, నా సహోదరుడు చనిపోయియుండేవాడు కాదు. అయితే ఇప్పుడైనా గాని, నీవు దేవుడిని ఏది అడిగినను, దేవుడు దానిని నీకు అనుగ్రహిస్తాడు."

379 అప్పుడాయన ఇట్లన్నాడు, "పునరుత్థానమును జీవమును నేనే." చూశారా? "నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రతుకును; మరియు బ్రతికి నాయందు విశ్వాసముంచువాడు, ఎన్నటికిని చనిపోడు."

380 ఇప్పుడు——ఇప్పుడు, చనిపోని ఒక భాగము మనలో ఉన్నది. మరియు నేను ఈ మధ్యనే లేఖనాల వరుసగుండా చూసినట్లుగా, ప్రారంభమును కలిగియున్న ప్రతీది అంతమును కలిగియుంటుంది. ప్రారంభము లేనివాటికే, అంతము ఉండదు. కాబట్టి మనము క్రీస్తును, అనగా దేవుడిని అంగీకరించినప్పుడు, మనము దేవుని కుమారులు మరియు కుమార్తెలుగా మారతాము, మరియు సరిగ్గా దేవుని జీవము అంతములేనిదైయున్నట్లే; మన జీవము కూడా అంతములేనిదైయుంటుంది; మనము నిత్యమైనదానిని కలిగియుంటాము.

381 ఇప్పుడు, ఎప్పటికీ అనే పదము, మనము దానిని చూశాము. ఎప్పటికీ అనే పదము "ఒక కాల పరిమితియైయున్నది," ఎప్పటికీ మరియు (సంయోగము) ఎప్పటికీ. మరియు అది——అది ఒక అంతమును కలిగియున్నదని మనమిక్కడ కనుగొన్నాము, సరిగ్గా బాధలన్నిటికీ, మరియు అనారోగ్యమంతటికీ, మరియు దుఃఖమంతటికీ, మరియు శిక్షయంతటికీ ఉన్నట్లేయైయున్నది, మరియు నరకానికి కూడా ఒక అంతమున్నది.

382 కానీ నిత్యజీవమునకు అంతము లేదు, ఎందుకంటే దానికి ఎటువంటి ప్రారంభము లేదు. అది ఎన్నడూ చనిపోజాలదు, ఎందుకంటే అది ఎన్నడూ పుట్టలేదు. దాని దినములకు ప్రారంభము లేదు, దాని కాలమునకు అంతము లేదు. ఇప్పుడు, మనము నిత్యముగా జీవించగలుగుటకు ఒకే ఒక్క మార్గము ఏమిటంటే, నిత్యమైన ఒకదానిని పొందుకోవడం ద్వారానేయైయున్నది. మరియు దేవుడు; అసలు ఏదైనా లేకముందే, దేవుడు ఉన్నాడు. దేవునికి ఒక ప్రారంభమైనా లేదా అంతమైనా ఎన్నడూ లేదు.

383 మరియు దేవుడే ఈ గొప్ప ఆత్మయైయున్నాడు. మనం ఆయనను వర్షధనస్సులోని ఆ ఏడు రంగులుగా పోల్చాము అది——అది చుట్టూ వస్తుంది_ _ _ భూమి గనుక దానికి అడ్డం రాకపోతే ఆ ధనస్సు నిజానికి పూర్తిగా వృత్తములాగా కనిపిస్తుంది. వర్షధనస్సును కలుగజేసేది, కేవలం భూమియొక్క గోళాకార వంపుచుట్టూ వృత్తాకారములో ఏర్పడిన నీటి బిందువులేయైయున్నవి. అయితే,

ఇప్పుడు, దేవుడు నిత్యుడైయుండగా, మరి ఆయన పరిపూర్ణుడైయున్నాడు: పరిపూర్ణమైన ప్రేమ, పరిపూర్ణమైన సమాధానము, పరిపూర్ణమైన ఆనందం, పరిపూర్ణమైన సంతృప్తి. ఆ ఏడు ఆత్మలన్నీ (మనకు ప్రకటనలో ఉన్నట్లు), అవి బయలు వెళ్ళినవి; దేవుడు, పరిపూర్ణుడని వ్యక్తపరచినవి. దానికి వెలుపల ఉన్న మిగతా ప్రతీది దాని నుండి వక్రీకరించబడినదై యున్నది.

384 ఇప్పుడు మనము తిరిగి పరిపూర్ణతలోనికి రావడానికి ఒకే ఒక్క మార్గమేమిటంటే, ఆ (పరిపూర్ణతయైయున్న, దేవుని దగ్గరకు) తిరిగి రావడమేయైయున్నది. అప్పుడు మనము పరిపూర్ణతలోనికి వస్తాము, అప్పుడు మనము నిత్యజీవమును కలిగియుంటాము; అంతము లేకుండా, లేదా—లేదా అటువంటిదేదీ లేకుండా ఉంటాము, అది ఎప్పటికీ నిత్యజీవమైయున్నది.

385 ఇప్పుడు అతడు అంతరాత్మ-...ఆత్మను గూర్చి మాట్లాడుచున్నాడు. ఏలయనగా మనలో అత్యంత పరిశుద్ధులైనవారి శరీరములను కూడా మనం సమాధిచేస్తాము, ఎందుకంటే అది ఈ శరీరమైయున్నది. మరియు శరీరము... మొదటిగా, దేవుడు, దేవుని నుండి బయలువెళ్ళిన లోగాస్...

386 లేదా, నేను దానిని చెప్పినట్లుగా, క్యాథలిక్కులు దానిని, “నిత్యమైన దేవుని కుమారత్వము,” అని పిలుస్తారు. మరది, నేను ఇంతకుముందు చెప్పినట్లుగా, ఆ మాటకు అసలు అర్థమే లేదు. చూడండి, ఒక నిత్యమైన కుమారుడు ఉండజాలడు, ఎందుకనగా ఒక కుమారుడు ఒక ప్రారంభమును కలిగియుండవలసియున్నది. మరియు కావున యేసుకు ఒక ప్రారంభమున్నది, దేవునికి ఎటువంటి ప్రారంభము లేదు. చూశారా? కాని కుమారుడు...అది నిత్యమైన కుమారత్వము కాదు, అయితే ఆదిలో తండ్రితో ఉన్న కుమారుడు దేవుని నుండి బయటకు వెళ్ళిన లోగాస్ అయ్యున్నాడు.

387 మరియు ఆ బయటకు వెళ్ళినది దేవునియొక్క థియోఫనీయైయున్నది. మీరు చూస్తున్నటువంటి కళ్ళను కలిగిలేని మానవ రూపమైయున్నది; అది మరి శ్రేష్ఠమైన కన్నుగలది. మీరు వింటున్నటువంటి చెవులు దానికి లేవు, కానీ అది మరి శ్రేష్ఠమైన వినికిడి గలది. చూడండి, అది ఒక థియోఫనీయైయున్నది, అదేమిటంటే, ఈ వర్షధనస్సుయంతా కుదించబడి ఒక—ఒక థియోఫనీలోకి దిగివచ్చినది. అది ఆ విధంగా ఆ బండగుండా వెళ్ళినప్పుడు మోషే దానిని చూశాడు. అతడు వెనుక భాగములను చూసి, “అది చూడటానికి ఒక మనిషి వలె ఉన్నది,” అని చెప్పాడు.

388 ఆయన మానవ శరీరములోనికి దిగివచ్చి మరియు ఒక దూడను తిని, కొన్ని పాలు త్రాగి, వెన్నను తిన్నప్పుడు అబ్రాహాము ఆయనను చూశాడు. ఆయన కేవలం దానిలోనికి అడుగుపెట్టి, మరియు పిదప అప్పుడే దానినుండి అదృశ్యమైపోగా అబ్రాహాము ఆయనను చూశాడు. మన శరీరములు భూమియొక్క పదహారు మూలకాలతో తయారు చేయబడియున్నవని మనము తెలుసుకున్నాము, అవి ఒకచోటుకి చేర్చబడతాయి. మరియు దేవుడు వాటిని ఏకము చేసి, మరియు ఈ శరీరములలో ఇద్దరు దూతలను పెట్టాడు; నిలబడి మాట్లాడిన దూతలైయున్నారు. మరియు ఆ సమయములో...దేవదూతలు మనుష్యులైయున్నారు.

389 ఇప్పుడు గమనించండి, మెల్కీసెదెకు స్వయంగా దేవుడు గాక మరెవరో కాదని, మనము కనుగొంటాము! అది మరెవ్వరూ అయ్యుండజాలరు, ఏలయనగా

ఆయన షాలేముకు అనగా యెరూషలేముకు రాజైయున్నాడు. ఆయనకు తల్లియైనా తండ్రియైనా లేరు; ఆయన యేసు అయ్యుండజాలడు, ఎందుకంటే ఆయనకు తల్లి మరియు తండ్రి ఉన్నారు. ఆయన దినములకు ఆదియైనను, జీవమునకు అంతమైనను లేదు; ఆ విధంగా ఉండగలిగే ఒకే ఒక్కరు ఉన్నారు, అది దేవుడే. అది దేవుడే ఇక్కడ ఒక థియోఫనీలో నివసించుటయైయున్నది. చూశారా? గమనించండి, షాలేము రాజు.

390 ఇప్పుడు, దేవుడు కాలముగుండా, తన ప్రజలలో జీవించాడు. ఒక త్రోసివేయబడిన రాజుగా, దావీదును పర్వతము మీద కూర్చొని ఏడ్చేలా చేసినది, అతనిలో ఉన్న దేవుడేయైయున్నాడు. అదే ఆత్మ దావీదు కుమారుడైన యేసులో ప్రత్యక్షపరచబడినది, ఆయన యెరూషలేములో త్రోసివేయబడి మరియు ఏడ్చాడు.

391 యోసేపు, ముప్పై వెండి నాణెములకు అమ్మివేయబడి, తన సహోదరులచేత ద్వేషించబడి, తన తండ్రిచేత ప్రేమించబడి, ఫరోయొక్క కుడి పార్శ్వమున కూర్చుండబెట్టబడ్డాడు, మరియు యోసేపు ద్వారా వస్తేనే తప్ప...ఏ మనుష్యుడును ఎన్నడూ లోపలికి రాలేడు, మరియు బూర మ్రోగినది మరియు యోసేపు ఎదుట ప్రతి మోకాలు వంగినది: క్రీస్తుకు పరిపూర్ణమైన సాదృశ్యమైయున్నాడు. అది ఆ మనుష్యులలో జీవిస్తున్న క్రీస్తుయొక్క ఆత్మయైయున్నది. చూశారా?

392 ఇప్పుడు, ఇప్పుడు ఇక్కడ యేసు మరణించినప్పుడు, అది శరీరములో ప్రత్యక్షపరచబడిన దేవుడైయున్నాడు. దేవుడు మనిషిగా మారాడు. విమోచనా చట్టములలో, ఇశ్రాయేలీయులు పోగొట్టుకున్న స్వాస్థ్యమును ఒక వ్యక్తి విమోచించడానికి గల ఒకే ఒక్క మార్గమేమిటంటే, అతడు ఒక బంధువుడై యుండవలసియున్నది. అతడు ఒక సమీప బంధువుడై యుండవలసియున్నది. రూతు గ్రంథము దానిని అందముగా వివరిస్తుంది; మరియు అతడు ఒక బంధువుడై యుండవలసియున్నది. కాబట్టి మానవుడు దేవునికి బంధువుగా మారడానికి, దేవుడు మానవుడికి బంధువుగా మారాల్సివచ్చింది. చూశారా?

393 అతడు తనలో ఒక ఆత్మను కలిగియున్నాడు, ఒక మనిషి పుట్టినప్పుడు అతడు ఆత్మను కలిగియుంటాడు, ఎందుకనగా అది ప్రకృతిసంబంధమైన ఆత్మయైయున్నది. అది లోకముయొక్క ఆత్మయైయున్నది, అది ఈ——ఈ లోకపు దేవుడి ఆత్మయైయున్నది. అతడు కేవలం ఆదాముయొక్క సంతానమైయున్నాడు.

394 ఒక చెట్టు దానినదే పునరుత్పత్తి చేస్తుంది. వృక్షజీవము దానినదే పునరుత్పత్తి చేస్తుంది. జంతువులు వాటినవే పునరుత్పత్తి చేస్తాయి. మనుషులు తమనుతామే పునరుత్పత్తి చేస్తారు. వారు అసలైన సృష్టియొక్క ఉపఉత్పత్తియైయున్నారు. అది అర్థమైందా?

395 ఇప్పుడు, ఒక మనిషి పుట్టినప్పుడు, అతడు తనలో ఈ లోకపు ఆత్మను కలిగియుండి జన్మిస్తాడు. ఆ కారణముచేతనే అతడు తప్పక తిరిగి జన్మించవలసియున్నది. ఏలయనగా ఈ ఆత్మ తల్లితండ్రుల ద్వారాయైన గర్భధారణ నుండి వచ్చినది, మరది లైంగిక చర్య ద్వారా వచ్చిన గర్భమైయున్నది, మరియు అతడు ఖచ్చితంగా నిరంతరమూ జీవించలేడు. కాబట్టి అతడు తప్పక తిరిగి

జన్మించవలసియున్నాడు. మరియు అతడు దానిని చేయగలగడానికిముందు, దేవుడు దిగివచ్చి మరియు అతడు తిరిగి జన్మించడానికి ఒక మార్గమును కలుగజేయాల్సివచ్చింది; ఎందుకంటే తననుతాను విమోచించుకోడానికి అతనికి ఏ మార్గము లేదు, అతడు నిరీక్షణ లేనివాడైయున్నాడు. అతడు... నిరీక్షణ లేకుండా, దేవుడు లేకుండా, క్రీస్తు లేకుండా, లోకములో, తప్పిపోయి నశించిపోయిన స్థితిలో ఉన్నాడు. అతడు—అతడు...తననుతాను రక్షించుకోడానికి అతడు చేయగలిగేది ఏదియు లేదు. అతడు...ప్రతియొక్కరు... అతడు ఒక ప్రధానయాజకుడైనా, అతడు ఒక బిషప్పుయైనా, అతడు ఒక పోపుయైనా, అతడు ఏమైనా గాని, తన ప్రక్కన వ్యక్తి ఎంత దోషియైయున్నాడో అతడు కూడా అంతే దోషియైయున్నాడు.

396 కాబట్టి, దానిని చేయడానికి, ఒక నిర్దోషి అవసరమైయున్నాడు. మరియు నిర్దోషియైన ఒకేఒక్కడు స్వయంగా దేవుడేయైయున్నాడు. మరియు దేవుడు దిగివచ్చి మనిషిగా మారాల్సివచ్చింది (మరియు ఆయన క్రీస్తు రూపములో వచ్చాడు) మనల్ని విమోచించడానికి, మరణపు ముల్లును తనలో గుచ్చుకొనుటకు, మరణముయొక్క ముల్లును లాగివేయుటకు వచ్చాడు, తద్వారా మనము...మన క్రియల ద్వారా లేదా మన మంచితనము ద్వారా కాదు గాని (మనకు ఏ మంచితనము లేదు), కానీ ఆయన కృప ద్వారా, రక్షింపబడుటకైయున్నది. పిదప మనము ఆయనయొక్క జీవమును ఈ మర్త్యమైన శరీరములోనికి పొందుకుంటాము, మరియు ఇప్పుడు మనము దేవునియొక్క కుమారులము మరియు కుమార్తెలమైయున్నాము, మరియు మనయందు నిత్యజీవమును కలిగియున్నాము. మనము దేవుని కుమారులము మరియు కుమార్తెలమైయున్నాము. కావున, యేసు, సజీవుడైయుండి...

397 మరియు ఏ మనుష్యుడు కూడా, ఎంత చెడ్డవాడైనా లేదా ఎంత మంచివాడైనా, అతడు తప్పక...అతడు ఈ భూమిని విడిచివెళ్ళినప్పుడు, అతడు చనిపోలేదు. అతడు మరొక చోట ఉన్నాడు. అయితే తన క్రియలను బట్టి నరకములో శిక్షించబడిన తర్వాత, అతడు ఒక నశించిపోవునట్టి జీవమును కలిగియున్నాడు, అతడు...అయితే మరైనను ఆ జీవము ఆగిపోవలసిందే. ఒకే ఒక్క విధమైన నిత్యజీవమున్నది.

398 ఇప్పుడు, మనము దానిని చూశాము. ఒక మనిషి పాపియైయుండి మరియు ఎప్పటికీ శిక్షించబడగలిగితే...అతడు నిత్యజీవమును కలిగియుంటేనే తప్ప అతడు ఎప్పటికీ శిక్షింపబడటం సాధ్యపడదు. అతడు నిత్యజీవమును కలిగియుంటే, అతడు రక్షించబడినట్లే. చూశారా? కాబట్టి ఒకేఒక్క విధమైన నిత్యజీవమున్నది, మరియు అది జోయీ యైయున్నది, "దేవునియొక్క జీవమైయున్నది." మరియు అతడు నశించిపోజాలడు.

399 అయితే దుష్టులు చివరి దినమున వారి తీర్పు కొరకు (శరీరములో వారు చేసిన క్రియల చొప్పున తీర్పుతీర్చబడుటకు) వేచియుండే స్థలములో (వేదనకరమైన స్థలములో) ఉన్నారు. ఇప్పుడు, కాని మనము...కొందరి పాపములు వారికి ముందుగా వెళ్తాయి, కొందరివి వారివెంట వెళ్తాయి.

400 ఇప్పుడు మనము మన పాపములను ఒప్పుకున్నట్లైతే, ఆయన మనల్ని క్షమించడానికి న్యాయవంతుడైయున్నాడు, తద్వారా మనమేన్నడూ దేవునియొక్క

తీర్పులో నిలబడవలసిన అవసరము ఉండదు. మీకు అది అర్థమైందా? చూడండి, రోమా 8:1, "కాబట్టి ఇప్పుడు క్రీస్తుయేసులో ఉన్నవారికి ఏ శిక్షావిధియు లేదు." క్రీస్తు **లో** ఉన్నవారికి. మరణము నుండి జీవములోనికి దాటినవారికి; చూడండి, మనకు ఏ శిక్షావిధి లేదు మరియు మనము క్రీస్తుయేసులో ఉన్నాము. "శరీరమునను సరింపక, ఆత్మనను సరించియే నడుచుకొనువారికైయున్నది." చూశారా? "నా మాటలు విని, నన్ను పంపినవానియందు విశ్వాసముంచువాడు, నిత్యజీవము గలవాడు."

401 మరియు నేను క్రీస్తులో అంగీకరించబడి, మరియు క్రీస్తు నా తీర్పును తీసుకొనగా, మరియు నా పాపముల కొరకు ఆయనయొక్క ప్రాయశ్చిత్తమును నేను అంగీకరించినట్లైతే, దేవుడు నాకు ఎలా తీర్పు తీర్చగలడు? ఆయన క్రీస్తుకు తీర్పు తీర్చినప్పుడే, ఆయన నాకు తీర్పు తీర్చేశాడు. అప్పుడు నేను తీర్పు నుండి స్వతంత్రుడనైయున్నాను. "అప్పుడు నేను రక్తమును చూసినప్పుడు, నేను మిమ్మును దాటిపోయెదను." చూశారా?

402 అయితే, ఇప్పుడు, దుష్టుడు అలా కాదు. అతడు వేదనకరమైన స్థలములోనికి వెళతాడు. మరియు అది నిజమని మనకు తెలుసు. దుష్టుడు జీవిస్తున్నాడు. అతడు వేదనకరమైన స్థలములో ఉన్నాడు. అతడు ఎటువంటి ఒక స్థలములో ఉన్నాడంటే అతనికి---ఆ విధంగానే ఈ మృతాత్మవాదులు మరియు మధ్యవర్తులు చనిపోయిన ప్రజలయొక్క ఈ ఆత్మలను పిలుస్తారు, మీరు గనుక ఎన్నడైనా వాటిలో దేనినైనా చూసియుంటే తెలుస్తుంది, ఏదో ఒక విధంగా ఊగిపోతూ అసహ్యమైన జోకులను వేస్తూ మరియు అటువంటి మాటలు పలుకుతుంటారు. మంచిది. ఎందుకు? వారు---

403 *ది మిరాకిల్ ఆఫ్ డానీ మార్టన్* అనే నా వ్యాసమునకు ముందు, ఈ మిస్ పైపర్ ను చూడండి. ఆ వ్యాసాన్ని ఎంతమంది చదివారు? అవును, మీలో చాలామంది చదివారు, నిశ్చయంగా. మరియు అది *రీడర్స్ డైజెస్ట్* పత్రికలో వచ్చినది. మీరు గమనించారా? సరిగ్గా దానికి ముందే, మిస్ పైపర్ గురించి ఉన్నది, ఆమె ప్రపంచమెన్నడూ ఎరుగని అతిగొప్ప మృతాత్మవాదియైయున్నది. ఆమె కథకు పన్నెండు పేజీలు ఇవ్వబడ్డాయి. మరియు యాభై సంవత్సరాలుగా--- వారు ఆమెను ప్రపంచమంతటికీ పిలిపించారు, మరియు "ఆమె ఖచ్చితంగా మృతులతో మాట్లాడుతుందని, మరియు ప్రజలు లేచి వస్తారని," విజ్ఞానశాస్త్ర పరమైన ఋజువు మరియు సమస్తము ఉన్నది. ఏమిటి? దేవుని నామము ఒక్కసారి కూడా ప్రస్తావించబడలేదు, పశ్చాత్తాపము గురించి, దైవికస్వస్థత గురించి, దాని గురించి ఏమియు లేదు, చూడండి.

404 అక్కడ జరిగిన ఒకేఒక్కటి ఏమిటంటే, ఆ ప్రజలు ఇలాంటివాటిని ప్రస్తావించారు, "జాన్, నీకు నేను తెలియదా? నేను ఒక ఫలానా చోట ఉన్న జార్జ్ ని, మరియు నేను ఫలానా-ఫలానా పనిని మరియు ఫలానా-ఫలానా దానిని చేశాను. మనము వెళ్ళి దీనిని చేసిన ఆ స్థలము నీకు గుర్తుందా?" చూడండి, వారికి తెలిసిందతా అది మాత్రమేయైయున్నది. వారు నశించిపోయారు. దాటిపోయారు---తీర్పు తప్ప వారికి—వారికి మరేదియు మిగలిలేదు.

405 చెట్టు ఎటువైపు ఒరుగుతుందో, అది అటువైపే పడిపోతుంది. మరియు మీరు మరణించే స్థితి---ఆ కారణమును బట్టియే చనిపోయినవారి కొరకు ప్రార్థించే

విషయంలో నేను విభేదిస్తాను, చూడండి, ప్రార్థనల మధ్యవర్తిత్వము లేదా——లేదా పరిశుద్ధులతో సహవాసము మరియు మొదలగువాటిని విభేదిస్తాను. దేవుని వాక్య ప్రకారముగా, అది జరగడం అసాధ్యం. ఎవరైనా చనిపోయిన తర్వాత వారి కొరకు ప్రార్థించడంవలన ఎటువంటి ప్రయోజనం ఉండదు. వారి పనైపోయినది. వారు...వారు...వారు కనికరమునకు మరియు తీర్పుకు మధ్యనున్న గీతను దాటివేశారు. వారు కనికరము వద్దకైనా వెళ్ళారు, లేదా కనికరము నుండి దూరముగానైనా వెళ్ళిపోయారు. యేసు ఆలాగు చెప్పాడు, పరిశుద్ధ మత్తయి 16వ అధ్యాయములో, ఆయన——ఆయన——ఆయన దానిని బోధించాడు; అది మార్కు 16వ అధ్యాయమని, నేను నమ్ముతున్నాను. ధనవంతుడు మరియు లాజరు విషయము; ఏ మనుష్యుడు ఈ అగాధమును దాటలేడు, మరియు ఎన్నడూ దాటడు కూడా! విషయం అదేయైయున్నది. చూశారా? కాబట్టి అది దానిని స్థిరపరుస్తుంది.

406 ఇప్పుడు, అయితే క్రీస్తు మరణించినప్పుడు, ఆయన క్రీస్తని సమస్తమూ సాక్ష్యమివ్వవలసయున్నది. ఇప్పుడు మీ ప్రశ్న దగ్గరకు వెళ్దాము. మొదటి విషయమేమిటంటే, నక్షత్రాలు ప్రకాశించడానికి నిరాకరించాయి, సూర్యుడు అస్తమించాడు, చంద్రుడు దాని వెలుగును ఇవ్వలేదు, ఆయన మరణమప్పుడు భూమి దాని బండలను వెళ్ళగ్రక్కినది. మరియు ఆయన చెరలో ఉన్న ఆత్మల దగ్గరకు, అనగా నోవహు దినములలో దీర్ఘశాంతము కనిపెట్టుచుండగా పశ్చాత్తాపపడని ఆత్మల దగ్గరకు వెళ్ళి బోధించాడు. ఆయనను, వారు గుర్తించవలసియున్నది. దానిని చూడండి! మరియు ఒకవేళ ఈ రాత్రి ఇక్కడ ఒక పాపి ఉన్నట్లైతే, ఒక్క నిమిషం దానిని ఆలోచించండి. సరిగ్గా ఇప్పుడు బోధించబడుటను మీరు వింటున్న ఈ సువార్త, ఏదో ఒక రోజు మీరు దాని విషయమై సాక్ష్యమివ్వవలసియుంటుంది. నీవు ఎవరివైనా గానీ, ఎక్కడో ఒక దగ్గర నీవు మోకాలు వంచుతావు. అది ఈ రోజు నుండి పదివేల సంవత్సరాల తర్వాత కావచ్చును, అది...రేపు ఉదయం కల్లా కావవచ్చును. అది ఎప్పుడైనా గాని, నీవు ఎక్కడో ఒక దగ్గర మోకరించబోతున్నావు, మరియు నీవు సరిగ్గా ఇదే సువార్త తిరిగి నీకు ప్రకటించబడుటను వినబోతున్నావు.

407 ఏలయనగా ఆ ఆత్మలు చెరలో ఉన్న తర్వాత, మరి అవి హనోకు మరియు వారందరు, మరియు నోవహు ప్రకటించినప్పుడు...ఆ సమయము కొరకు వేచియుంటూ, ఇప్పుడున్నట్లుగానే, దేవుని దీర్ఘశాంతము ఇంకను కనిపెట్టుచుండగా పశ్చాత్తాపపడని ఆత్మలైయున్నవి. నోవహు మరియు హనోకు మరియు వారందరూ బోధించారు, మరియు ఆ ప్రజలు నవ్వారు మరియు వారిని ఎగతాళి చేశారు. మరియు వారు చెరసాల గృహములో ఉన్నారు, మరియు యేసు వెళ్ళి చెరలో ఉన్న ఆత్మలకు బోధించాడు. ఆయన సాక్ష్యమిచ్చాడు! ఆయన అదేనని ఆకాశము సాక్ష్యమిచ్చినది, ఆయన అదేనని భూమి సాక్ష్యమిచ్చినది, ఆయన అదేనని పాతాళము సాక్ష్యమిచ్చినది!

408 బైబిలు ఇట్లు చెప్పింది...దావీదు, అనేక సంవత్సరముల క్రితం, కీర్తనల్లో...మంచిది, సహోదరుడా, నీవు కోరినట్లైతే, నీవు కీర్తనలను చదువు. కీర్తనలు 16:10. [సహోదరుడు నెవిల్ లేఖనమును చదువుతున్నాడు——సంపా.]

*[ఏలయనగా నీవు నా ఆత్మను పాతాళములో విడిచిపెట్టవు; నీ*

*పరిశుద్ధుని కుళ్ళుపట్టనియ్యవు.]*

409 సహోదరుడా, దానినే, పేతురు బోధించిన చోట, అపొస్తలుల కార్యములు, 2వ అధ్యాయము, 27వ వచనములో చదువు. [సహోదరుడు స్ట్రైకర్ లేఖనమును చదువుతున్నాడు—సంపా.]

*[ఎందుకనగా నీవు నా ఆత్మను పాతాళములో విడిచిపెట్టవు, నీ పరిశుద్ధుని కుళ్ళుపట్టనియ్యవు.]*

410 సహోదరుడా, మీరు దాని సందర్భమును తెలుసుకొనగలుగుటకు, దాని పైన రెండు వచనములను చదవండి.

*[ఏలయనగా ఆయనను గూర్చి దావీదు ఇట్లనెను, నేనెల్లప్పుడు నా యెదుట ప్రభువును చూచుచుంటిని, ఆయన నా కుడిపార్శ్వముననున్నాడు గనుక, నేను కదల్చబడను:]*

*[కావున నా హృదయము ఉల్లసించెను, నా నాలుక ఆనందించెను; మరియు నా శరీరము కూడ నిరీక్షణ గలిగి నిలకడగా ఉండును:]*

*[ఏలాయనగా నీవు నా ఆత్మను పాతాళములో విడిచిపెట్టవు, నీ పరిశుద్ధుని కుళ్ళుపట్టనియ్యవు.]*

411 ఇప్పుడు తర్వాత వచనమును చదవండి.

*[నీవు నాకు జీవమార్గములను తెలిపితివి; నీ ముఖదర్శనమనుగ్రహించి నన్ను ఉల్లాసముతో నింపెదవు.]*

412 అవును, గమనించండి. ఇప్పుడు, నా యెహోవాసాక్షి స్నేహితుడా, దాని గురించి నేను నిన్ను అడగాలనుకుంటున్నాను. చూశారా? పాతాళమనేది, హెడీస్, షియోల్, లేదా మీరు దానిని ఏమని పిలువగోరుతారో అది ఒక స్థలమైనట్లైతే, అది గనుక సమాధి వద్ద అంతమైపోతే, అటువంటప్పుడు ఆయన ఎందుకని, "నేను నా ఆత్మను పాతాళములో విడిచిపెట్టను, నీ పరిశుద్ధుని కుళ్ళుపట్టనియ్యను" అని అన్నాడు? దాని సంగతేమిటి? చూశారా?

413 ఇక్కడ ఆయన శరీరము, సమాధిలో ఉన్నది; మరియు ఆయనయొక్క ఆత్మ పాతాళములో, ప్రకటిస్తూ, సజీవముగా ఉన్నది! దాని సంగతేమిటి? ఆయన మరలా ఆయనయొక్క థియోఫనీలో ఉన్నాడు. థియోఫనీలోనే ఉన్న ఆ ప్రజలతో ఆయనయొక్క ఆత్మ ఆ దిగువున ఉన్నది. మరియు "దీర్ఘశాంతము వేచియున్నప్పుడు వారు పశ్చాత్తాపపడలేదని," వారికి సాక్ష్యమిచ్చుచున్నది.

414 ఆయన...మరొక మాటలో చెప్పాలంటే, ఆయన తలుపును తట్టాడు. మరియు ఆ తలుపు తెరువబడినప్పుడు, మరియు పశ్చాత్తాపపడిన ఆ ఆత్మలన్నిటితో, ఆయన ఇట్లన్నాడు, "స్త్రీ సంతానమును నేనే. అక్కడున్న హనోకు చూచినది నన్నే..." అక్కడున్న పరదైసులోయైయున్నది, మరొక స్థలమైయున్నది. ఇప్పుడు, ఆ మూడు స్థలాల గురించి ఎన్నడూ తప్పిపోకండి: దుష్టులు ఉండే స్థలము, నీతిమంతులు ఉండే స్థలము, మరియు స్వయంగా పాతాళము. చూశారా?

415 సరిగ్గా పరలోకముయొక్క త్రిత్వమువలె ఉన్నది, ఎలాగంటే: తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ. మృగముయొక్క త్రిత్వము వలెనైయున్నది:

అబద్ధ ప్రవక్త, మృగము, మరియు—మరియు మృగముయొక్క ముద్ర. మరియు అదంతా కూడా, గుర్తుంచుకోండి, అదంతా త్రిత్వములో ఉన్నది. త్రిత్వము ఒక్కదానిని చేస్తుంది, పరిపూర్ణము చేస్తుంది. ఒక్కటి పరిపూర్ణమవుతుంది. మీరు మూడిటిలో ఒక్కటిగా, పరిపూర్ణము చేయబడ్డారు: అంతరాత్మ, శరీరము, మరియు ఆత్మ; నీరు, రక్తము, మరియు నరములు. చూడండి, మీరేమైయున్నా గానీ, పరిపూర్ణమైన ఒక్కదానిని తయారు చేయడానికి మీరు మూడిటిని తీసుకోవాలి. మూడు-మూలలున్న ఒక గాజు ముక్కను తీసుకొని, దానిపై సూర్యకాంతిని పడనివ్వండి, మీకు ఒక పరిపూర్ణమైన వర్షధనస్సు ఏర్పడుతుంది. చూశారా, ప్రతిదానిలో, ఒక్క పరిపూర్ణమైనదానిని కలుగజేయడానికి మీరు మూడిటిని కలిగియుండవలసియున్నది.

416 మరియు ఇప్పుడు, దీనిని గుర్తుంచుకోండి, ఆయన మరణించినప్పుడు, ఆయన మొదట వెళ్ళి చెరలో లేని ఆత్మలకు...చెరలో ఉన్న ఆత్మలకు ప్రకటించాడు, మరియు ఆయనే “ఆ స్త్రీ సంతానమని” సాక్ష్యమిచ్చాడు. “ఆయన తన పదివేలమంది పరిశుద్ధులతో వచ్చుటను హనోకు చూసినది” ఆయననేయైయున్నది. నోవహు ద్వారా, మరియు హనోకు ద్వారా, మరియు నీతిమంతుల ద్వారా ప్రకటించబడిన లేఖనములకు, ఆయన సాక్ష్యమివ్వవలసియున్నది, “అది ఆయనే” అని సాక్ష్యమివ్వవలసియున్నది. సమస్తమూ దానిని గుర్తించవలసియున్నది!

417 అప్పుడు ఆయన పాతాళములోనికి దిగివెళ్ళాడు, మరియు అపవాది నుండి మరణముయొక్కయు పాతాళముయొక్కయు తాళపుచెవులను తీసుకున్నాడు.

418 తిరిగి పరదైసులోనికి వచ్చి, మరియు అబ్రాహామును, ఇస్సాకును, యాకోబును, మరియు నీతిమంతులను తీసుకొని, మరియు తిరిగిలేచాడు, మత్తయి 27, మరియు వారు సమాధిలో నుండి బయటకు వచ్చి మరియు పట్టణములో ప్రవేశించి, వీధులలో ప్రజలకు అగుపడ్డారు. హల్లెలూయా! విషయం అదేయైయున్నది!

419 ఇప్పుడు, అయితే ఆయన శరీరము...ఆయనయొక్క ఆత్మ నశించిపోయినవారికి సాక్ష్యమిస్తూ, దిగువున ఇక్కడ అపవాది నుండి తాళపుచెవులను తీసుకొని, మరియు తిరిగివస్తూ అబ్రాహాము ఇస్సాకులను తీసుకొనివస్తుండగా; ఆయనయొక్క ఆత్మ అక్కడ...దానిని చేస్తూ ఆయనయొక్క ఆత్మ అక్కడ ఉండగా, మరి ఆయన శరీరము సమాధిలో ఉండియున్నది. ఆ కారణమును బట్టియే యేసు దానిని చెప్పాడు...“మంచిది, ‘మూడు దినములలో, నేను దానిని లేపుతాను, మూడు దినములలో నేను లేస్తాను,’ అని యేసు ఎందుకన్నాడు? ఆయన—ఆయన శుక్రవారము మధ్యాహ్నము చనిపోయి, ఆదివారము ఉదయమునే లేచాడు కదా,” అని ప్రజలు అంటారు.

420 కానీ గమనించండి, మీరు గనుక పదకోశములో చూసినట్లైతే, అది “మూడు దినముల లోపు” అయ్యున్నది. ఏలయనగా దావీదు, అభిషేకము క్రింద (పరిశుద్ధాత్మయొక్క అభిషేకము) క్రింద ఉండి, “నా పరిశుద్ధుని కుళ్ళుపట్టనియ్యను,” అని పలికాడని ఆయనకు తెలుసు. అది ఆయనకు వర్తిస్తుందని ఆయనకు తెలుసు. దాని అర్థం తానేనని ఆయన ఎరిగియున్నాడు. ఆయనే దేవునియొక్క పరిశుద్ధుడైయున్నాడు, మరియు డెబ్బై-రెండు గంటల్లో

కుళ్ళుపట్టడం మొదలవుతుందని ఆయనకు తెలుసు. ఆ మూడు రోజులలోపు ఏదో ఒక సమయంలో, ఆయన మరలా అక్కడనుండి బయటకు రాబోవుచున్నాడు, ఎందుకనగా లేఖనములు బ్రద్దలు చేయబడలేవు.

421 మరియు దానిలో ఉన్న ప్రతీ వాగ్దానము నాకు చెందియున్నది మరియు మీకు చెందియున్నది, అది మనది!

422 ఆయన ఇట్లు చెప్పాడు, “మీరు ఈ శరీరమును నాశనము చేయండి, మూడు రోజులలలో నేను దానిని లేపుతాను.” ఏలయనగా ఆయన ఇట్లు పలికాడు, “నేను నా ఆత్మను పాతాళములో విడిచిపెట్టను, నా పరిశుద్ధుని కుళ్ళుపట్టనియ్యను.”

423 మూడు దినములలో ఆ శరీరము అక్కడ నుండి బయటకు వస్తుందని ఆయన ఎరిగియున్నాడు. ఆయన పూర్తిగా మూడు దినములు లేడు. లేదు, అయ్యా, ఆయన నిశ్చయంగా లేడు. ఆయన కేవలం శుక్రవారము మధ్యాహ్నము నుండి ఆదివారము ఉదయము వరకు ఉన్నాడు, ఆ శరీరములోని ఒక్క కణము కూడా కుళ్ళిపోజాలదు.

424 మరియు ఆయన మరణించియున్నాడు, మరియు సుగంధద్రవ్యము పూయబడి, మరియు-‐-లేదా వస్త్రములలో చుట్టబడి, సమాధిలో పెట్టబడ్డాడు. తేమగా ఉండే, ఆ వేడి దేశంలో, కేవలం కొన్ని గంటలైతే చాలు, మరి ఆయన కుళ్ళిపోవడం మొదలవుతుంది. కుళ్ళిపో-‐-‐కుళ్ళిపోవడం మొదలవుతుంది, మీకు తెలుసు కదా, ఆయన శరీరము కుళ్ళిపోతూ, ఆయన ముక్కు రాలిపోవడం మరియు అటువంటివి జరుగుతాయి, కుళ్ళిపోవడమనేది జరుగుతుంది; తేమగానున్న, ఆ వేడి దేశములో ఆ విధంగా జరుగుతుంది. మరియు అది కుళ్ళిపోవడం మొదలయ్యేది, ఎందుకంటే అది ఒక శరీరమైయున్నది. అయితే ఆ కణము కుళ్ళిపోవడానికి ముందే, “నా పరిశుద్ధుని కుళ్ళుపట్టనియ్యను,” అని ప్రవక్తయైన దావీదు ద్వారా, దేవుడు పలికాడని ఆయన ఎరిగియున్నాడు.

425 ఆయన దేవుని వాక్యమును తీసుకొని మరియు దాని ద్వారా ఏ విధంగా జీవించాడో కదా! ఇప్పుడు, అక్కడ ఆయనకు చెందియున్న వాగ్దానములలో ప్రతీది, మరి దేవుడు వాటిలో ప్రతిదానిని నెరవేర్చాడు. మరియు విశ్వాసికి చెందియున్న ప్రతీ వాగ్దానము, మరి వాటిలో ప్రతీ వాగ్దానమును దేవుడు నెరవేరుస్తాడు. ఆమేన్. కేవలం అది సత్యమైయున్నదని నిశ్చయతతో ఉండండి. ఆమేన్. కాబట్టి, ఆయన ఆత్మ-‐-

**మీరు ఇట్లనుకుంటున్నారా అది-‐-**కాదు, నన్ను మన్నించండి. **యేసుయొక్క శరీరము సమాధిలో ఉన్న మూడు దినములు ఆయన ఆత్మ ఎక్కడున్నది?**

426 ఆయన ఆత్మ పాతాళములో ఉన్నది, దిగువ ప్రాంతములలో ఉన్నది; మరియు ఆయన తిరిగిలేచాడు. మరియు మీకు ఎంతగానో సహాయపడే ఒక చిన్న—చిన్న ప్రకటనను నేను ఇక్కడ జతచేయవచ్చును. ఆయన లేచినప్పుడు, ఆయన-‐-ఆయన మృతులలో నుండి లేచినప్పుడు, ఆయన అప్పటికి విమోచనా కార్యమును సంపూర్ణముగా పూర్తిచేయలేదు. అది నిజము. ఆయన ఆ సమస్తమును శుద్ధిచేయవలసియున్నది. వెల చెల్లించబడినది, అయితే పాతాళముయొక్క భయము, సమాధియొక్క భయము-‐-మరియు ఇక్కడ, ఆయన—ఆయన మరణించినప్పుడు, ఆయన నేరుగా వెళ్ళాడు. ఆయన మరణించినప్పుడు ఆయన

పనిచేయడం అసలు ఆపలేదు, ఆయన ప్రకటిస్తూనే ఉన్నాడు!...?...బహుశా, నా అతి ప్రవర్తనకు నన్ను మన్నించండి, అయితే ఆయన ఎన్నడూ ఆగలేదు!

427 మీరు ఎన్నడూ చనిపోరు! మీ శరీరము కొంతకాలం విశ్రాంతి పొందవచ్చేమో గాని, దేవుడు దానిని లేపుతాడు, ఆయన దానిని లేపుతానని ఆయన వాగ్దానము చేశాడు. అయితే దేవుడు ఎలాగైతే నశించిపోలేడో అలాగే మీరు కూడా నశించిపోలేరు. అది వాస్తవం. చూడండి, ఆయన...ఆయన మరణించిన తర్వాత, ఎవరికి...శిష్యులకు మరణించినవాడిగా ఉన్నాడు. ఆయన నిద్రిస్తున్నాడు, ఆయన దానినే చేస్తున్నాడు. వారు ఆయనను నిద్రలోకి పంపారు; "నేను వెళ్ళి అతణ్ణి మేల్కొల్పుతాను," అని ఆయన లాజరు గురించి చెప్పినట్లుగానే ఉన్నది. దేవుడు ఆయనను మేల్కొల్పవలసియున్నది.

428 చూడండి, ఆయన నేరుగా క్రిందకు వెళ్ళాడు, ఆయన ప్రకటించడాన్ని కొనసాగించాడు. మరియు ఆయన ఇక్కడ చెరలో ఉన్న ఆత్మలకు బోధించాడు. నేరుగా పాతాళములోనికి వెళ్ళి, అపవాది నుండి తాళపుచెవులను తీసుకున్నాడు. తిరిగి నేరుగా పైకి వచ్చి మరియు మరలా పరదైసులో ప్రకటించాడు, మరియు మూడవ దినమున మరలా తిరిగి పైకిలేచాడు. నలభై దినములు తన అపొస్తులులను దర్శించాడు, మరియు నలభైయవ దినముయొక్క ముగింపులో, ఆయన నేరుగా పైకి వెళ్ళాడు; ఎందుకంటే, మనపైనున్న సమస్తమును, మూఢనమ్మకాలను మరియు మిగతా ప్రతిదానిని...ఆయన ప్రతి మూఢనమ్మకమును, ప్రతి సందేహమును నరికివేసి, మరియు ఆయనయొక్క ఆరోహణములో భూమినుండి మహిమలోనికి ఒక ప్రార్థనా వరుసను కట్టాడు. పైకి వెళ్ళి మరియు తన మహోన్నతుని కుడిపార్శ్వమున కూర్చున్నాడు. జయించినవాడు! గొప్ప జయశీలుడైయున్నాడు, ఖచ్చితంగా. మరణము ఆయనను పట్టుకోలేకపోయినది! పాతాళము ఆయనను పట్టుకోలేకపోయినది! భూమి ఆయనను పట్టుకోలేకపోయినది!

429 ఆయన ఇక్కడ భూమి మీద ఉన్నప్పుడు, ఆయనకు ఇవ్వబడినది...ఆయన అత్యంత తక్కువ స్థాయిగల పట్టణమునకు మరియు అత్యంత తక్కువ స్థాయిగల ప్రజల యొద్దకు వెళ్ళాడు, మరియు అత్యంత తక్కువ స్థాయి పేరు ఆయనకు ఇవ్వబడినది. మానవుడు ఆయనకు చేసినది అదేయైయున్నది. ఆయన అత్యంత దయనీయమైన పట్టణమైనట్టి, యెరికోకు వెళ్ళాడు. ఆయనను చూడటానికి అత్యంత పొట్టివ్యక్తి చెట్టునెక్కాల్సివచ్చింది. మానవుడు ఆయనను ఉంచినది ఆ చోటనేయైయున్నది. ఆయన ఒక కాళ్ళు-కడిగేవాడిగా ఉన్నాడు, అది ఒకరికి ఇవ్వబడగల అత్యంత తక్కువ స్థాయి పనియైయున్నది. ఆయన అత్యల్పుడిగా మారినాడు. మరియు పెట్టబడటగల అత్యంత నీచమైన పేరుతో ఆయన పిలువబడ్డాడు, బయెల్జెబూబు, "దయ్యములకు అధిపతి" అని పిలువబడ్డాడు. మానవుడు ఆయనకు అత్యంత అల్పమైన పేరును, అత్యంత తక్కువ స్థానమును ఇచ్చాడు, మరియు ఆయనను అధమ పాతాళముయొక్క అత్యంత అధమ భాగములలోనికి పంపించాడు.

430 దేవుడు ఆయనను లేపి మరియు ఆయనను అత్యున్నతమైన ఆకాశములకు పంపించాడు, మరియు నామములన్నిటికన్నా ఉన్నత నామమును ఇచ్చాడు. హల్లెలూయా! అంతెందుకు, ఆయన పరలోకమును చూడటానికి కూడా క్రిందకు

వంగి చూడవలసియుంటుంది. నీ సింహాసనము ఆకాశమహాకాశములకు పైగా హెచ్చించబడియున్నది. మరియు పరలోకములోను మరియు భూమి మీదను ఎన్నడైనా పెట్టబడిన అత్యంత గొప్ప నామము---ఆయనకే చెందియున్నది. దేవుడు ఆయనకు చేసినది అదేయైయున్నది. మనుష్యుడు ఆయనను అత్యంత తక్కువ స్థానములో ఉంచాడు, మరియు దేవుడు ఆయనను అత్యంత ఉన్నతమైనవాడిగా చేశాడు. అదిగో ఆయన అక్కడున్నాడు, అత్యంత తక్కువ స్థానము నుండి, అత్యున్నతమైన స్థానమునకు చేరుకున్నాడు.

431 ఆయన మనల్ని అత్యున్నతమైన స్థానమునకు తీసుకురాగలుగుటకు ఆయన అత్యంత తక్కువ స్థాయికి వచ్చాడు. ఆయన కృప ద్వారా మనము ఆయనగా, దేవుని కుమారులుగా మారడానికి, ఆయన మనవలె మారాడు. ఆయన అక్కడికే వెళ్ళాడు. ఆమేన్! ఆయన నామము స్తుతింపబడును గాక. ఏదో ఒక రోజు మనము కూడా రాగలుగుటకు ఆయన ఒక మార్గమును కలుగజేశాడు, "నేను జీవిస్తున్నాను గనుక, మీరును జీవింతురు."

432 ఓ, ఎటువంటి ఆశ్చర్యము లేదు---మనిషి ఆ దర్శనమును పట్టుకున్నప్పుడు, దానిని వివరించగలిగిన ఒక మనిషి ఎన్నడును లేడు. వారు దానిని వివరించడానికి ప్రయత్నించి, తమ మతిని కోల్పోయారు; ఈ గొప్ప పాట: "ఓ, దేవుని ప్రేమ, ఎంత ఉన్నతమైనది మరియు స్వచ్ఛమైనది! కొలువలేనిది మరియు దృఢమైనది!" ఆ చివరి వచనము---లేదా అది, మొదటి వచనమని నేను నమ్ముతున్నాను: "మనము సముద్రమునంతా సిరాతో నింపి, మరియు ఆకాశమంతటిని తోలు కాగితమువలె చేసి;---" అది ఎక్కడ కనుగొనబడిందో మీకు తెలుసా? పిచ్చి---ఒక పిచ్చి ఆసుపత్రిలో గోడ మీద వ్రాయబడియున్నది. దేవునియొక్క ఆ ప్రేమను ఏ మనుష్యుడూ ఎన్నడూ వివరించలేడు. ఓ, ఆయన మన కొరకు ఏమి చేశాడన్న దానిని చెప్పడం, ఎప్పటికీ సాధ్యపడదు. మై, అక్కడ మీరు ఒక్క యోగ్యతనైనా ఎలా పెట్టగలుగుతారు? ఆది నుండి అంతము వరకు, అది ఆయన కృపేయైయున్నది. నేను తప్పిపోయి, పాడైపోయి, నిస్సహాయునిగా ఉన్నాను, ఏ మంచి లేదు, అటువంటిదేదీ లేదు, మరియు ఆయన తన కృప ద్వారా వచ్చి మనల్ని రక్షించాడు. ఓ, మై. అది ఆయన---అదీ నా ప్రభువు. అది ఆయన ప్రేమ, అది ఆయన మంచితనము.

433 ఇప్పుడు మనకు దాదాపు ఏడు నిముషములున్నవి మరియు పదిహేను ప్రశ్నలున్నవి మరియు---

## 62. స్త్రీలు సంఘమునకు వెలుపల వ్యక్తిగత పని చేయడం సరియైనదని మీరు అనుకుంటున్నారా?

434 అవును. అది కేవలం ఒక ప్రశ్న, కేవలం ఒక---ఒక లేఖన సంబంధమైన ప్రశ్న కాదు, అయితే---నిశ్చయంగా, నేను సరియేనని అనుకుంటున్నాను. అవును, అయ్యా, మనమందరము కలసి పనివారమైయున్నాము. స్త్రీలకు వారి స్థలములున్నవి, మరియు నిశ్చయముగా వారు కలిగియున్నారు. అవును, అయ్యా. మీరు చేయగలిగిన వ్యక్తిగత పనంతటినీ చేయండి, మరియు దాని కొరకు దేవుడు మిమ్మల్ని దీవిస్తాడు.

మంచిది, ఇప్పుడు మనము చూద్దాం:

## 63. దయచేసి త్రిత్వమును వివరించండి. వారు ఇద్దరు వ్యక్తులు కాకపోతే, కుమారుడు ఎలా తండ్రియొక్క కుడిపార్శ్వమున కూర్చొని తండ్రికి... విజ్ఞాపన, చేయగలడు?

435 మంచిది, ప్రియమైన స్నేహితుడా, అది ఒక...అది—అది ఒక ప్రత్యక్షతైయున్నది. "నేను మరియు నా తండ్రి ఒక్కటైయున్నాము," అని యేసు చెప్పినట్లైతే, అప్పుడు వారు ఎలా ఇద్దరు అయ్యుండగలరు? చూశారా? ఇప్పుడు, వారు ఇద్దరు కాదు.

436 ఒకసారి ఒక స్త్రీ నాతో ఇట్లు చెప్పింది, మరియు నేను దానిని వివరిస్తూ ఉన్నాను, ఆమె ఇట్లన్నది, "నీవు మరియు నీ భార్య ఇద్దరు—ఉన్నారు, మరైనను మీరు ఒక్కటైయున్నారు."

437 నేను ఇట్లు చెప్పాను, "కానీ, దేవుడు మరియు కుమారుడి విషయము దానికి భిన్నమైనది, చూడండి." నేను ఇట్లన్నాను, "నీవు నన్ను చూస్తున్నావా?"

"అవును."

"నీకు నా భార్య కనిపిస్తుందా?"

"లేదు."

438 నేను ఇట్లన్నాను, "అలాగైతే, తండ్రి మరియు కుమారుని విషయము భిన్నమైనది; యేసు, 'మీరు నన్ను చూసినప్పుడు, మీరు తండ్రిని చూసియున్నారు' అని అన్నాడు." చూశారా?

439 తండ్రి మరియు కుమారుడు...తండ్రి సర్వశక్తిమంతుడైన యెహోవా (దేవుడు) దేవునియొక్క అభిషేకించబడిన కుమారుడైన, యేసుక్రీస్తు అనబడే ఒక మందిరములో నివసించుచున్నాడు. యేసు ఒక మనిషియైయున్నాడు, దేవుడు ఒక ఆత్మయైయున్నాడు. మరియు ఏ మనుష్యుడును ఎన్నడును దేవుణ్ణి చూడలేదు, కానీ తండ్రి యొక్క అద్వితీయ కుమారుడే ఆయనను బయలుపరిచాడు. ఆయన...ఆయన...ఆయనయొక్క వ్యక్తిత్వము, ఆయనయొక్క ఉనికి, ఆయనయొక్క దైవత్వము, ఆయన ఏమైయున్నను, ఆయన దేవుడైయున్నాడు! ఆయన దేవునికంటే తక్కువ కాదు లేదా ఎక్కువ ఏమీ కాదు. అయినను, ఆయన ఒక మానవుడైయున్నాడు. ఆయన ఒక మానవుడైయున్నాడు, దేవుడు నివసించినట్టి ఒక ఇల్లైయున్నాడు. అది నిజము, ఆయన దేవునియొక్క నివాస స్థలమైయున్నాడు.

440 ఇప్పుడు, దాని మీద మీకు కొన్ని లేఖనములు కావాలంటే: సహోదరుడా నెవిల్, నీవు నా కొరకు పరిశుద్ధ మార్కు 14:62 ను తెరువగలవు. మరియు సహోదరి ఉడ్, నీవు నా కొరకు ఎఫెసీ 1:20 తెరువగలవు. ఇంకెవరైనా బైబిలును కలిగియున్నారా? మంచిది, మీ చెయ్యిని పైకెత్తండి. సహోదరి ఆర్నాల్డ్, అక్కడ నీ దగ్గర ఒకటి ఉన్నదా? మంచిది, నీవు నా కొరకు అపొస్తలుల కార్యములు 7:55 ను తెరువగలవు. మంచిది. మార్కు 14:62, సహోదరుడు నెవిల్; మరియు సహోదరి ఉడ్స్ ఎఫెసీ 1:20; అపొస్తలుల కార్యములు 7:55, సహోదరి ఆర్నాల్డ్.

441 మంచిది, నెవిల్ సహోదరుడా, నీవు దానిని తీశావా? మంచిది, ఇప్పుడు చదువు. [సహోదరుడు నెవిల్ లేఖనమును చదువుతున్నాడు—సంపా.]

[*యేసు, నేనే: మరియు మీరు మనుష్యకుమారుడు సర్వశక్తిమంతుని కుడిపార్శ్వమున కూర్చుండుటయు, ఆకాశమేఘారూఢుడై వచ్చుటయు చూచెదరు అని చెప్పెను.*]

442 మంచిది, ఇప్పుడు, అక్కడ మొదటి పదబంధమును గమనించండి, యేసు, "నేనే" అని చెప్పాడు.

443 "నేనే." నేనే అనువాడు ఎవరు? దానిని అనువదించగల ఒక వ్యక్తి ప్రపంచమంతటిలోను ఎన్నడును లేడు. చివరికి...పదకోశములను మరియు అటువంటివాటిని చదివే మీలో కూడా, దానిని కనుగొనగలిగే వ్యక్తి ఎన్నడూ లేడు...అది J-v-h-u అయ్యున్నది. మరియు హెబ్రీ పండితులు సైతం దానిని ఎన్నడూ ఉచ్చరించలేకపోయారు. అక్కడ ఆ మండుచున్న పొద, ఆ రోజు ఆయన మోషేను కలిసినప్పుడు, అది J-v-h-u అయ్యున్నది. కాబట్టి వారు దానిని "J-o-h, యెహోవా" అని ఉచ్చరించారు, కానీ అది "యెహోవా" కాదు. J-v-h-u, చూడండి, ఎవరికీ తెలియదు.

444 మరియు "మంచిది, మోషే కూడా దానిని కనుగొనలేకపోయాడు," అని మీరంటారు.

445 అతడు ఇట్లాడిగాడి, "ఎవరివని నేను చెప్పగలను?"

446 అందుకాయన ఇట్లన్నాడు, "'ఉన్నవాడు' నిన్ను పంపాడని చెప్పు. నేను ఉన్నవాడను."

447 ఇప్పుడు గమనించండి, నేను ఉన్నవాడను అనేది వర్తమాన కాలమైయున్నది, "నేను ఇదివరకు ఉన్నాను" లేదా "నేను ఇకమీదట ఉంటాను" కాదు, నేను ఉన్నవాడను. ఇప్పుడు, ఆయన ఇట్లన్నాడు, "తరతరములకు ఇది నా జ్ఞాపకార్థముగా ఉండును: నేను ఉన్నవాడను."

448 ఇప్పుడు ఆ రోజు పండగ వద్ద ఇక్కడ నిలబడియున్న యేసును చూడండి. వారు ఇట్లన్నారు, "నీకు పిచ్చి పట్టిందని ఇప్పుడు మేమెరుగుదుము." సరియైన మాటల్లో చెప్పాలంటే, "నీవు వెఱ్ఱివాడవు." (వెఱ్ఱి అంటే "పిచ్చి" అయ్యున్నది.) "నీకు పిచ్చి పట్టిందని మాకు తెలుసు. నీవు ఒక సమరయుడవు, నీకు దయ్యము పట్టినది." (పరిశుద్ధ యోహాను, 6వ అధ్యాయం) మరియు అతడు ఇట్లన్నాడు, "ఇప్పుడు నీవు...నీకు యాభై సంవత్సరాలైనా లేవే, నీవు అబ్రాహామును చూశావని నీవు చెప్తున్నావా?" (ఆయన తనకున్న వయస్సుకంటే పెద్దవాడిగా కనబడియుండవచ్చును, అయితే ఆయనకు ముప్పై సంవత్సరాలు మాత్రమే, కానీ ఆయనయొక్క సేవ అటువంటిది.) ఇట్లన్నారు, "నీకు యాభై సంవత్సరాలైనా లేవు, మరియు నీవు 'అబ్రాహామును చూశావని' చెప్తున్నావా? నీకు పిచ్చి పట్టిందని ఇప్పుడు మేమెరుగుదుము." చూశారా?

అప్పుడాయన ఇట్లన్నాడు, "అబ్రాహాము పుట్టకముందే, నేను ఉన్నాను."

449 "నేను ఉన్నాను," ఆ గొప్ప ఉన్నవాడు ఆయనేయైయున్నాడు. ఇక్కడ ఆయన మరలా ఆ యూదులతో దానిని చెప్తున్నాడు, చూడండి, "నేనే! మరియు నేను సర్వశక్తిమంతుని కుడిపార్శ్వమునకు వచ్చుటను మీరు చూసినప్పుడు..." అది సరియేనా?

450 సహోదరుడా, దానిని మరలా చదువు. [సహోదరుడు నెవిల్ లేఖనము చదువుతున్నాడు—సంపా.]

*[...మరియు మీరు మనుష్యకుమారుడు సర్వశక్తిమంతుని కుడిపార్శ్వమున కూర్చుండుటయు, ఆకాశమేఘారూఢుడై వచ్చుటయు చూచెదరు.]*

451 సహోదరి ఉడ్, ఇప్పుడు మీది చదవండి. [టేపులో ఖాళీగా ఉన్నది. సహోదరి ఉడ్ ఈ విధంగా అడుగుతున్నది, "ఎఫెసీ 1:20 యేనా?"—సంపా.] అవును, అమ్మా. [సహోదరి ఉడ్ లేఖనమును చదువుతున్నది.]

*[క్రీస్తును మృతులలోనుండి లేపి, పరలోకమునందు ఆయనను, తన కుడిపార్శ్వమున కూర్చుండబెట్టుకున్నప్పుడు ఆయన ఆ బలాతిశయమును క్రీస్తులో కనబరిచెను.]*

452 మంచిది, సహోదరీ, మీది చదవండి. చూడండి, అది సరిగ్గా అదేయైయున్నది. [సహోదరి ఆర్నాల్డ్ అపొస్తలుల కార్యములు 7:55 ను చదువుతున్నది—సంపా.]

*[అయితే అతడు, పరిశుద్ధాత్మతో నిండుకొనినవాడై, ఆకాశమువైపు తేరిచూచి, దేవుని మహిమను, యేసు దేవుని కుడిపార్శ్వమందు నిలిచియుండుటను చూచెను,]*

453 ఇప్పుడు, మీరు చూడండి, యే-...దేవుడు ఒక పెద్ద కుడి చెయ్యిని కలిగియుండి, చూడండి, మరియు యేసు ఆయనయొక్క కుడి చెయ్యి మీద నిలబడియుండటం కాదు. కుడి చెయ్యి అంటే "అధికారము" అని అర్థము. చూశారా? కేవలం ఉదాహరణకు, ఒకవేళ—ఒకవేళ సంఘము పూర్తిగా నా అధికారము క్రింద ఉండి, లేదా నేను ఏదో ఒక విధమైన బిషప్పునైయుండి, మరియు సహోదరుడు నెవిల్ నా స్థానమును తీసుకున్నట్లైతే ఏమవుతుంది, అతడు నా కుడి చెయ్యి అవుతాడు. చూడండి, దాని అర్థం ఏమిటంటే అతడు...అతడు నా కుడి పార్శ్వమున ఉంటాడు.

454 ఇప్పుడు, యేసు సర్వశక్తిమంతుని కుడి పార్శ్వమున ఉన్నాడు. ఇప్పుడు, ఇక్కడ ఎఫెసీలో, అతడు దానిని వివరిస్తున్నప్పుడు, ఆయన ఆ విధంగా చెప్తాడు, ఆయన సర్వశక్తిమంతుని కుడిపార్శ్వమున ఉన్నాడు. "పరలోకమందును భూమిమీదను సర్వాధికారము" (ఆయన పునరుత్థానము తర్వాత ఆయన దానిని చెప్పాడు) "నా చేతులకు ఇవ్వబడినది. పరలోకమందును భూమి మీదను నేను సర్వాధికారమును కలిగియున్నాను. కావున మీరు వెళ్ళి మరియు సర్వజనులకు ఉపదేశించండి, తండ్రియొక్కయు కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మము ఇస్తూ, నేను మీకు ఆజ్ఞాపించిన వాటన్నిటిని గైకొనవలెనని వారికి బోధించండి; ఇదిగో నేను యుగసమాప్తి వరకు, సదాకాలము మీతో కూడ ఉన్నాను."

455 "పరలోకమందును భూమి మీదను సర్వాధికారము." అది ఎక్కడున్నది...ఆయన కాకుండా మరొక దేవుడు పైన అక్కడ ఉన్నట్లైతే, అతడు శక్తిలేనివాడవుతాడు. చూశారా, వేరే ఏ దేవుడు ఉండజాలడు. "పరలోకమందును భూమి మీదను సర్వాధికారము" ఆయన చేతిలో ఉన్నది. కాబట్టి, మీరు చూడండి,

“ఆయన కుడిపార్శ్వమున నిలబడియున్నాడు,” (ఆ వ్యక్తి ప్రశ్న అడిగినట్లుగా), దాని అర్థము అది కాదు...

456 ఇప్పుడు చూడండి, శరీరము...దేవుడు ఒక ఆత్మయైయున్నాడు. అవును, అది ఎంతమందికి అర్థమవుతుంది? “ఆమేన్,” అని చెప్పండి. దేవుడు ఒక ఆత్మయైయున్నాడు, యేసు ఒక మానవుడైయున్నాడు, మరియు యేసు శరీరధారియైన దేవుడైయున్నాడు. యేసు...మనము దేవుడిని ఎన్నడూ చూడలేము, చూడండి, ఆయన ఒక ఆత్మయైయున్నాడు. మీరు ఆత్మను చూడలేరు. “ఏ మనుష్యుడు దేవుడిని ఎన్నడూ చూడలేదు.” ఏ మనుష్యుడు దేవుడిని చూడలేడు.

457 మరియు నన్ను దీనిని చెప్పనివ్వండి, “మీరు నన్ను ఎన్నడూ చూడలేదు.” మీ జీవితమంతటిలో కూడా మీరు నన్ను ఎన్నడూ చూడలేదు, మరియు మీరు నన్ను ఎన్నడూ చూడరు కూడా. అది నిజము. దీనిలో ఉన్న ఈ వ్యక్తిని వ్యక్తపరిచే ఈ శరీరాన్ని, మీరు చూస్తారు. ఇప్పుడు, ఈ శరీరమునకు నిత్యజీవము లేదు, కానీ ఆత్మ నిత్యజీవమును కలిగియుంటుంది. ఈ శరీరము తిరిగి వెనుకకు వెళ్ళిపోతుంది, అయితే సరిగ్గా భూమిలోనికి వెళ్ళే గోధుమ గింజ వలెనే, అది దాని పోలికలో మరలా తిరిగి వస్తుంది. క్రైస్తవ్యము పునరుత్థానముపై ఆధారపడియున్నది, అసలైనదాని స్థానములో మరొకదానిని పెట్టడంపై కాదు. పునరుత్థానము; క్రిందకు వెళ్ళిన అదే యేసు, అదే యేసు తిరిగి వచ్చాడు. నీవు ఎర్రని తల-వెంట్రుకలు కలిగి క్రిందకు వెళ్తే, నీవు ఎర్రని తల-వెంట్రుకలతోనే తిరిగి వస్తావు; నీవు నల్లని తల-వెంట్రుకలు కలిగి క్రిందకు వెళ్తే, నీవు నల్లని తల-వెంట్రుకలతోనే పైకి వస్తావు. చూడండి, అది ఒక పునరుత్థానమైయున్నది.

458 మీరు తింటున్నప్పుడు...ఈ మధ్యనే, నేను వైద్యుడిని అడిగాను, నేను ఇట్లన్నాను, “ఇది ఎందుకని ఇలాగున్నది...నాకు పదహారేళ్ళ వయస్సు ఉన్నప్పుడు నేను తిన్న ప్రతిసారి, నా జీవమును నూతనపరచుకుంటున్నాను కదా?”

459 “అది నిజము,” అని అతడన్నాడు.

460 మీరు తిన్నప్పుడల్లా క్రొత్త—క్రొత్త కణాలను లోపలికి తీసుకుంటారు... ఆ—ఆ శరీరము తయారుచేస్తుంది...లేదా ఆ ఆహారము రక్తకణాలను తయారుచేస్తుంది, మరియు ఆ రక్తకణము మిమ్మల్ని బలవంతులుగా చేస్తుంది. ఆ విధంగానే మీరు జీవిస్తారు. పిదప, మీరు జీవించడానికి, ప్రతీసారి ఏదో ఒకటి చనిపోవలసియున్నది. ప్రతీ రోజు, ఏదో ఒకటి చనిపోతుంది: మీరు మాంసము తింటే, ఆవు చనిపోతుంది; లేదా మీరు ఏది తిన్నా అంతే; మరియు చేపలు చనిపోయాయి; లేదా—లేదా రొట్టె తయారవ్వడానికి, గోధుమలు చనిపోయాయి; ఆలుగడ్డ చనిపోయింది, అది ఆలుగడ్డ వంటగా తయారైనది; మరియు...జీవముయొక్క ప్రతీ రూపములోను అంతే; చనిపోయిన పదార్థము ద్వారా మాత్రమే మీరు జీవించగలుగుతారు.

461 మరియు ఒకటి చనిపోయినది కాబట్టే మీరు నిత్యము జీవించగలరు: అది యేసుయైయున్నాడు. మీరు సంఘములో చేరినందువలన కాదు, మీరు బాప్తిస్మము పొందినందువలన కాదు, మీరు క్రైస్తవ్యమును ఒప్పుకున్నందువలన కాదు; యేసుక్రీస్తు యొక్క జీవమును...మీ కొరకు చిందించబడిన రక్తమును

మీరు అంగీకరించారు గనుకనైయున్నది, మరియు మీరు ఆయనను మీ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించడం వలనైయున్నది.

462 ఇప్పుడు, గమనించండి, నేను దీనిని అడుగుతున్నాను. నేను మిమ్మల్ని దీనిని అడగాలనుకుంటున్నాను. దీనిని చూడండి, ఇది అద్భుతమైన విషయమైయున్నది. బహుశా ఇదివరకు నేను దాని మీద ఇక్కడ బోధియుండవచ్చును (నాకు తెలియదు); ప్రతిచోట బోధిస్తున్నప్పుడు, ఒక...కొన్ని చోట్ల మనం ఏమి చెప్పామో మనం మర్చిపోతాము. అయితే, పిదప, ఎందుకని ఇది ఇలాగున్నది...

463 ఇప్పుడు, నాకు తెలిసి, సహోదరి స్మిత్...సహోదరుడు ఫ్లీమన్ నాకు అంత కాలం క్రితము నుండే తెలుసో లేదో నాకు గుర్తులేదు. మరియు ట్రైఫీనా అయితే, ఆమె చిన్నపిల్లగా ఉన్నప్పటినుండి నాకు ఆమె గుర్తున్నది. మీకు నేను గుర్తున్నాను, నేను ఒకప్పుడు...కొంచెం పొట్టిగా, బలిష్టంగా ఉండి; నల్లని, ఉంగరాల జుట్టు కలిగియుండేవాణ్ణి. అప్పుడు నేను బాక్సింగ్ చేసేవాణ్ణి. ఓ, నేను ప్రపంచములోనే అత్యంత ఫ్యాషనుగా ఉండే వ్యక్తినని నేను అనుకున్నాను. "ఓ," నేను ఇట్లనుకున్నాను, "నన్ను ఓడించగలిగేవారు ఎవ్వరూ లేరు. లేదు, అయ్యా." కానీ ఆ విషయంలో నేను—నేను అనుకున్నది తప్పని తేలినది, మీరు చూడండి. అయితే నేను...ఇప్పుడు, "ఓ, మై," అని నేననుకున్నాను. "మీరు గనుక దీనిని నా వీపు మీద పెట్టగలిగితే, నేను దానితో వీధిలో నడవగలను," అని నేను అనుకున్నాను. నిశ్చయంగా, ఏదీ నన్ను ఇబ్బంది పెట్టలేదు. మరియు నేను తిన్న ప్రతిసారి, అన్నివేళలా నేను పెద్దగా ఎదిగాను మరియు బలంగా మారాను. నేను నూతన జీవమును లోపలికి పంపిన ప్రతిసారి...సరిగ్గా ఈ రోజున నేను తింటున్నట్లే, నేను క్యాబేజీని, ఆలుగడ్డలను, చిక్కుళ్ళను, మరియు మాంసమును తిన్నాను. మరియు నేను అన్నివేళలా బలంగా తయారయ్యాను మరియు పెద్దగా ఎదిగాను. మరియు నాకు దాదాపు ఇరవై-ఐదు సంవత్సరాలు వచ్చినప్పుడు...

464 అప్పుడు తిన్నదానికంటే నేను ఇప్పుడే బాగా తింటున్నాను, నన్ను ఎరిగియున్న మీ అందరికీ, అది తెలుసు. ఇప్పుడే నేను బాగా తినగలుగుతున్నాను, మనమందరము అంతే. కానీ అలాగైతే, సహోదరుడా ఈగన్, నేను శ్రేష్ఠమైన ఆహారాన్ని తింటున్నా గానీ, దానిని ఎక్కువగా తింటున్నా గానీ, శ్రేష్ఠమైన విటమిన్లను మరియు అన్నిటినీ తింటున్నా గానీ, అది ఎందుకని ఈ విధంగా ఉన్నది...మరియు నేను తింటున్నా కొలది, నేను క్రమేణా క్షీణించిపోతున్నాను. మరియు ఇప్పుడు నేను వంగిపోయిన-భుజములు గల ఒక వృద్ధుడనవుతున్నాను, బట్టతల వచ్చినది, ఉన్న వెంట్రుకలు తెల్లబడుతున్నాయి, మరియు చేతులు ముడతలు పడుతున్నాయి, ముఖం లోపలికి పీక్కుపోతుంది, భుజములు వంగిపోతున్నాయి, ఉదయమున లేవడం కష్టంగా అనిపిస్తుంది, మరియు...ఓ, మై. అది ఎందుకని ఆ విధంగా ఉన్నది? నేను తిన్న ప్రతీసారి నా జీవము నూతనమైతే, అలాగైతే అది ఎందుకని ఆ విధంగా ఉన్నది?

465 నేను ఒక జగ్గులోనుండి ఒక గ్లాసులోనికి నీళ్ళను పోస్తున్నట్లైతే, మరి అది సగము నిండి, ఇక ఆ తర్వాత నీళ్ళు పైకి రావడానికి బదులు అవి తగ్గిపోతూ ఉండడం మొదలవుతుంది; మరియు నేనెంత ఎక్కువగా నీళ్ళను పోస్తే, అవి అంతే వేగంగా తగ్గిపోతాయి. విషయం అలాగే ఉంది. మరియు మీరు దానిని

ఋజువు చేయాల్సివస్తే విజ్ఞానశాస్త్రపరంగా మీరు దానిని ఋజువు చేయలేరు. దేవుడు నియమించాడని ఋజువు చేయడానికి ఈ గ్రంథమొక్కటే ఉన్నది; అది ఒక నియమమైయున్నది, మనము రావడాన్ని దేవుడు చూశాడు.

466 వృద్ధ పురుషులైన మీరు, మరియు వృద్ధ స్త్రీలైన మీరు, బహుశా మీలో—మీలో కొందరి భర్తలు మరియు మీ భార్యలు వెళ్ళిపోయియుండవచ్చును, అది—అది ఎటువంటి ఇబ్బంది కలిగించదు. హల్లెలూయా! వారు కేవలం ఆవలిన ఆ తెర వెనుక ఉన్నారు, వేచిచూస్తున్నారు, ఖచ్చితంగా, మరియు వారు మరలా మీతో కలిసియుండటానికి పరితపించుచున్నారు. అది నిజము, ఖచ్చితంగా, వారు పరితపిస్తున్నారు. మరలా కలిసియుండటానికి వారు పరితపించుచున్నారు. వారు ఆ విధంగా చేస్తున్నారని బైబిలు గ్రంథము చెప్పినది, బలిపీఠము క్రిందనున్న ఆత్మలు, "ప్రభువా, ఎంత కాలము?" అని ఏడుస్తూ ఉన్నాయి. చూశారా? వారు వారియొక్క సరియైన స్థితిలో లేరు.

467 దేవుడు ఎన్నడూ మనల్ని దేవదూతలుగా చేయలేదు, ఆయన మనల్ని పురుషులుగా మరియు స్త్రీలుగా చేశాడు. మనము ఎల్లప్పుడూ పురుషులుగానే మరియు స్త్రీలుగానే ఉంటాము, ఎందుకంటే మనము దేవుని స్వంత జ్ఞానమునుండి వచ్చిన ఉత్పత్తియైయున్నాము. మనము ఎల్లప్పుడూ పురుషులుగా మరియు స్త్రీలుగా ఉంటాము.

468 అయితే దానిని చేసేది ఏమిటి? చూడండి, మీరు బలిపీఠము దగ్గరకు నడిచి వెళ్ళినప్పుడు బహుశా మీరు ఇట్లనుకొనియుండవచ్చును, నీవు మరియు నీ భర్త, మేము ఒకరినొకరము చట్టబద్ధమైన భార్యాభర్తలుగా స్వీకరిస్తున్నామని మరియు దేవుని కృపతో, ఈ పవిత్ర వివాహబంధములో ఒక్కటిగా జీవిస్తామని, మరియు మొదలగువాటిని చెప్పియుండవచ్చును, మరియు మీ సాక్ష్యమంతటినీ మీరు చెప్పియుండవచ్చును, మరియు మీ ప్రమాణాలను చేసియుండవచ్చును. మొదటి విషయమేమిటో మీకు తెలుసా, మీరు ఇద్దరు, గమనించడం మొదలుపెడతారు. అతడు నిటారుగా ఉండేవాడు, మరియు ఆ జుట్టు మెరుస్తూ ఉండేది; మరియు అమ్మ తన అందమైన చిన్న గోధుమరంగు కళ్ళతో, లేదా నీలిరంగు కళ్ళతో, లేదా అది ఏ రంగైతే అది, వాటితో అందంగా ఉండేది. ఓ, నీవు ఆమెను ఎలా చూశావో. నీవు బయటకు వెళ్ళావు, నీవు నాన్న వైపు చూశావు, "ఇప్పుడు, ఆ భుజాలు నిటారుగా ఉండటాన్ని" చూశావు; మరియు కొంతకాలమైన తర్వాత అవి వంగిపోవడం ప్రారంభమైనది. అమ్మకు తెల్ల-వెంట్రుకలు వస్తాయి, కీళ్ళ వ్యాధి మరియు అటువంటివి వస్తాయి. మరియు కొంతకాలానికే, ఆమె వెళ్ళిపోయింది, లేదా అతడు వెళ్ళిపోయాడు.

469 అదేమిటి? మీరు అక్కడ నిలబడటాన్ని దేవుడు చూసినప్పుడు, ఆయన ఇట్లన్నాడు, "అంతే, మీరు ఆ విధంగా ఉండాలనే నేను కోరుతున్నాను. సరి. మరణమా, నీవు రా, కానీ నేను నీకు అనుమతించేవరకు నీవు వారిని తీసుకోలేవు."

470 ఓ, ఓ, నేను యోబు గురించి ఆలోచిస్తున్నాను. అవును, దేవుడు క్రిందకు చూస్తున్నాడు, దేవుడు తనను ప్రేమించాడని యోబు ఎరిగియున్నాడు. (మరియు గమనించండి వాడు మిమ్మల్ని తీసుకోలేడు.) ఆయన ఇట్లు చెప్పాడు, "అతడు నీ చేతుల్లో ఉన్నాడు, కానీ నీవు అతని ప్రాణమును తీయవద్దు."

471 మరియు పిదప మొదటి విషయమేమిటో తెలుసా, భుజములు వంగిపోవడం మొదలవుతుంది, మరియు కొంత కాలానికే మీరు వెళ్ళిపోతారు. దానిని చేసినది ఏమిటి?

472 ఇప్పుడు, పునరుత్థానములో మరణమును సూచించేది ఒక్కటి కూడా ఉండదు. ఈ భూమిని సూచించేది ఒక్కటి కూడా ఉండజాలదు, అది... చూడండి, మీరు దేవుని చిత్తము ద్వారా పైకి వస్తూ ఉన్నారు, మీరు జీవమును కలిగియున్నారు. పిదప మరణము ప్రవేశించి, మిమ్మల్ని క్రిందకు తీసుకెళ్తుంది. అదే ఆహారమును మరియు సమస్తమును తింటున్నారు, అదే రకమైన నీరును త్రాగుతున్నారు, సమస్తమూ ఒకే రకమైనదైయున్నది; మరైనను మరణము ప్రవేశించినది. అయితే దృశ్యము ఇదివరకే సిద్ధముచేయబడియున్నది. హల్లెలూయా! పునరుత్థానములో మీరు మరలా జీవముగా ఉంటారు. మరియు ఎటువంటి మరణము ఉండదు, లేదా మరణము గూర్చిన ఎటువంటి పోలికైనా ఉండదు, లేదా వృద్ధాప్యమైన, లేదా అంగవైకల్యతయైన లేదా మరేదైనా ఉండదు. అమర్త్యులుగా, మనము ఆయనయొక్క పోలికలో, ఎప్పటికీ పరిపూర్ణులుగా చేయబడి నిలబడతాము. హల్లెలూయా. ఓ, నేను...అది ఎవరినైనా కేకలు వేసేటట్లు చేస్తుంది, ప్రత్యేకించి నా వయస్సు వచ్చాక అలాగుంటుంది.

473 ఇప్పుడున్న నా వయస్సు ఎలాంటిదని నేను అనుకుంటున్నానంటే, మీరు ముందెన్నటికంటెను, ఇప్పుడే, దాని గురించి, ఎక్కువగా ఆలోచిస్తారు. మీరు సరిగ్గా మలుపు తిరిగే ఆ దశలో ఉంటారు, మీరు చూడండి. ఆ...మీరు ఈ విధంగా ఆలోచించడం మొదలుపెడతారు, "అసలు ఇదంతా ఏమిటి? నేను ఏమి చేశాను?" నేను ఈ వెనుకకు చూసి, నేను ఇట్లనుకుంటాను, "ఓ, దేవా! సరి, అంతా ఏమైపోయినది, ప్రభువా? ఇదిగో, నలభై-ఎనిమిది సంవత్సరాలు గలవాడనై నేను ఇక్కడున్నాను, ఇంకా రెండు సంవత్సరాలైతే, నా వయస్సు వందలో సగం ఉంటుంది. ఫ్యూ! నేను కేవలం...నేను గెలిచిన కొన్ని ఆత్మలను చూడుము; నాకింకా మిలియన్ల కొలది మరియు మిలియన్ల కొలది ఆత్మలను గెలవాలని ఉంది." దేవుడు నాకు, సహాయము చేయును గాక.

474 కనీసం సెలవులకు ఇంటికి రావడానికి కూడా నా మీద నాకే సిగ్గుచేటుగా అనిపిస్తుంది. ఇట్లనుకుంటాను, "ఓ, కోత పరిపక్వము చెందియున్నది, మరియు పనివారు తక్కువగా ఉన్నారు. లక్షల కొలది మంది అనుదినము పాపములో మరియు అవమానములో మరణిస్తున్నారు, వారి పిలుపును విను." అక్కడ రాత్రివేళ నేను పడక మీద పడుకున్నప్పుడు ఆవలిన ఆ ప్రాంతములో ఆ చిన్న దయనీయమైన అన్యులు కేకలువేయడం నాకు వినబడుతుంది. వారు వేవేలమంది ఏ విధంగా వచ్చి, నా వెనుక పరుగెత్తుతూ ఉంటారో, మరియు—మరియు బయట అక్కడ విమానాశ్రయము వద్ద నిలబడతారు, అక్కడ వారిని దూరంగా ఉంచడానికి వారు మిలిటరీ సహాయక దళమును పెట్టాల్సివచ్చింది, యేసుక్రీస్తు యొక్క గాథను వినడానికి ఆ విధంగా వస్తుంటారు.

475 మరియు ఇక్కడేమో మనము బ్రతిమాలి, మరియు వార్తాపత్రికలో ప్రకటన వేసి మరియు మిగతా ప్రతీది చేసి, మరియు వారు కూర్చోడానికి వారి కొరకు అత్యంత చక్కని స్థలములను తీసుకొని, చక్కని పాటలతో చక్కని ఆహ్లాదమును ఇచ్చి అంత చేసినా గానీ, వారు వచ్చి మరియు, "ఆహ్! మంచిది, అది బానే ఉందని

నేను అనుకుంటున్నాను, ఏదేమైనా అది నా విశ్వాసానికి చెందినది కాదు" అని అంటారు.

476 ఓ, మై, అది ఎంత——ఎంత——ఎంతకాలం ఆ విధంగా ఉండగలదు? అది...అది సరి కాదు. మరియు ఇక్కడ మనము వందల బిలియన్ల టన్నుల ఆహారమును చెత్తబుట్టలలో పడవేస్తున్నాము, మరి ఆ ప్రజలైతే సంతోషంగా దానిని తీసుకుంటారు. మనము సరిగ్గా మనలాగానే వారు కూడా ఈ భూమి మీద జీవులైయున్నారు. మై, మనము...సరి, అది ఎంతోకాలం ఆ విధంగా కొనసాగదు.

477 మంచిది, ఇప్పుడు, తండ్రి ఎవరు? తండ్రి మరియు కుమారుడు ఒక్కటే. గమనించండి, మొదటి యోహాను 5:7లో, అది ఇట్లు చెప్పబడినది, "పరలోకమందు సాక్ష్యమిచ్చువారు ముగ్గురు, తండ్రి, వాక్యము (మరది కుమారుడైయున్నాడు)...తండ్రి, కుమారుడు, మరియు పరిశుద్ధాత్మ: ఈ ముగ్గురు ఒక్కటే."

478 "భూమి మీద సాక్ష్యమిచ్చునవి మూడు, అవి నీరు, రక్తము, మరియు ఆత్మ." అవి క్రీస్తు శరీరము నుండి బయటకు వచ్చిన మూడు మూలకములైయున్నవి. వారు ఆయన ప్రక్కలో పొడిచారు: నీరు బయటకు వచ్చినది, రక్తము బయటకు వచ్చినది, "నీ చేతులకు నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను." విషయం అదే, అవే ఆ మూడు మూలకములు. ఈ మూడు ఒక్కటి కాదు, అయితే అవి ఒక్కదానిలో *ఏకీభవించియున్నవి.*

479 తండ్రి, కుమారుడు, మరియు పరిశుద్ధాత్మ; మొదటి యోహాను 5:7, ఇట్లు చెప్తున్నది, "ఈ ముగ్గురు ఒక్కటే."

480 "నీరు, రక్తము, మరియు ఆత్మ ఒక్కదానిలో *ఏకీభవించియున్నవి.*" ఒక్కటి కాదు, కానీ ఒక్కదానిలో *ఏకీభవించియున్నవి.* కాబట్టి తండ్రి...మరియు శరీరము చేయగల ఒకే ఒక్కటి ఏమిటంటే, దేవుడు తననుతాను చూడగలిగినప్పుడు, ఈ శరీరము ఎటువంటి శిక్షగుండా వెళ్ళినదో చూడగలిగినప్పుడు, అదియే...అదియే అడ్డుగా నిలుస్తుంది, మీరు చూడండి. మరప్పుడే ఆయన తనకు మరియు తీర్పుకు మధ్య ఆ రక్తము నిలబడటాన్ని చూస్తాడు. ఇక్కడ ఆయనయొక్క వాక్యమున్నది, ఇట్లు చెప్పినది, "నీవు దానిని తినుదినమున, ఆ దినమునే నీవు నిశ్చయముగా చచ్చెదవు." మరియు ఇక్కడేమో యేసు ఇట్లన్నాడు, "నేను...కానీ నేను వారి స్థానమును తీసుకున్నాను. చూడు, నేను వారి స్థానమును తీసుకున్నాను."

481 అక్కడ ఒక గదిలో చాలా చెడ్డగానున్న ఒక స్త్రీకి సంబంధించి నేను చూసిన ఒక దర్శనము గురించి ఈ మధ్యనే ఒక రాత్రి నేను చెప్పినది జ్ఞాపకమున్నదా? మరియు నేను ఆమెను ఖండిస్తూ ఉన్నాను, "దేవా, నీవెందుకని ఈ స్థలమును పేల్చివేయకూడదు?" అని అన్నాను. అప్పుడు ఆయన నాకు చూపించాడు, చూడండి. మరియు నేను ఆమె దగ్గరకు నడిచి వెళ్ళి మరియు ఏమి జరిగిందో ఆమెకు చెప్పాను.

ఇప్పుడు, ఇది నేను తీసుకునే చివరి ప్రశ్నయైయున్నది.

### 64. లేఖనానుసారంగా, యూదులు...సరిగ్గా సంఘము ఎత్తబడుటకు ముందు క్రీస్తును స్వీకరిస్తారని, నీవు అనుకుంటున్నావా?

482 నేను——నేను——నేను ఏమని నమ్ముతున్నానంటే సంఘము ఎత్తబడటం... మరిది నా స్వంత అభిప్రాయమైయున్నది, చూడండి. మరియు మనకు సమయమున్నట్లైతే, మనం దానిని వివరంగా చూసేవాళ్ళము, కానీ ఇప్పుడు—— ఇప్పుడు తొమ్మిది దాటింది. చూడండి, ఆయనయొక్క రెండవ రాకడలో యూదులు క్రీస్తును స్వీకరిస్తారని నేను నమ్ముతున్నాను. ఇప్పుడు గుర్తుంచుకోండి, అడిగిన వ్యక్తి దీనిని తెలుసుకుంటాడని చెప్తున్నాను, మన కళ్ళకు గ్రుడ్డితనము కలుగజేయబడినది, లేదా, మనము మన చూపును పొందుకోగలుగునట్లు వారి కన్నులకు గ్రుడ్డితనము కలుగజేయబడినది. లేఖనము దాని గురించి మాట్లాడుతున్నదని, ఎవరికైనా తెలుసు. అది సరియేనా? మన...మనకు గ్రుడ్డితనము కలుగజేయబడినదని ఆ...మనము క్రీస్తును పొందుకొనునట్లు యూదులకు గ్రుడ్డితనము కలుగజేయబడినదని పౌలు మనకు చెప్తాడు. చూశారా? మరియు మనము దత్తపుత్రత్వము ద్వారా చెట్టులోనికి అంటుకట్టబడిన అడవి ఒలీవయైయున్నాము.

483 ఇప్పుడు ఇది నా అభిప్రాయము, నేను మీకు చెప్పబోతున్నది కేవలం... వారు నన్ను, “నీవు అనుకుంటున్నావా...?” అని అడిగారు. ఇప్పుడు అది ఇలా జరుగుతుందని నేను అనుకుంటున్నాను. నాకు ఖచ్చితంగా తెలియదు. అది ఎలాగైనా గానీ, దేవుని కృప ద్వారా మరియు ఆయన కనికరము ద్వారా, మనం అక్కడుంటామని నేను నిశ్చయత కలిగియున్నాను; చూడండి, అది ఎలాగైనా గానీ, ఆయన కృప ద్వారా అక్కడుంటాము. నేను దానిని తేల్చలేకపోవచ్చును, కానీ ఇదిగో నేను ఈ విధంగా అనుకుంటున్నాను. మనము అంత్యకాలములో ఉన్నామని నేను నమ్ముతున్నాను. అన్యుల కాలము సరిగ్గా ఇప్పుడే ముగిసిపోతున్నదని నేను నమ్ముతున్నాను. మనము ముగింపున ఉన్నామని నేను నమ్ముతున్నాను.

484 మరియు ఇప్పుడు యూదుల విషయమైతే; యూదులను ఎల్లప్పుడూ తప్పుదోవ పట్టించిన రెండు విషయాలు ఉన్నాయి: వారు గ్రుడ్డివారిగా ఉన్నారు, వారు దానిని చూడలేకపోయారు; మరియు మరొకటి, వాస్తవానికి, అన్యులు అనేకసార్లు...

485 సహోదరి స్మిత్, బెంటన్ హార్బర్ వద్ద నేను ఒక యూదుడితో మాట్లాడాను, మరియు అతడు నాతో ఏమన్నాడో మీకు తెలుసా? అక్కడ ఇశ్రాయేలీయులు... ఇశ్రాయేలీయులు నివాసముండే స్థలములలో ఒక స్థలము వద్దనైయున్నది. అది ఒక గ్రుడ్డి వ్యక్తియొక్క స్వస్థతను గూర్చిన ఒక ప్రశ్నయైయున్నది. మరియు అతడు ఇట్లన్నాడు, “మీరు యూదులను ముక్కలు చేయలేరు...మీరు దేవుడిని మూడు ముక్కలు చేసి, ఒక యూదుడికి ఇవ్వలేరు; ఆయనను తండ్రిగా, కుమారుడిగా, మరియు పరిశుద్ధాత్మగా చేసి ఇవ్వలేరు.” ఇంకా ఇట్లన్నాడు, “ఒక యూదునికి మీరలా ఇవ్వలేరు, మేము విగ్రహారాధికులము కాదు.” ఇట్లు చెప్పాడు, “మేము ఒక్క దేవుడిని నమ్ముతాము.” చూశారా?

486 మరియు మీరు దేవుడిని ముగ్గురిగా చేయడం మొదలుపెడితే: తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు, మరియు పరిశుద్ధాత్మయైన దేవుడు అనడం మొదలుపెడితే; మీరు ఒక యూదునికి సరిగ్గా అక్కడే నిశ్చయంగా గ్రుడ్డితనము కలుగజేస్తారు, ఎందుకంటే అతనికి అంతకంటే బాగుగా తెలుసు. అతనికి

అంతకంటే మెరుగుగా తెలుసు. విగ్రహారాధన ఉండటం ఎంత వాస్తవమో అంతే వాస్తవంగా అది మిమ్మల్ని ఒక విగ్రహారాధికునిగా చేస్తుంది, మీరు ముగ్గురు దేవుళ్ళను కలిగియుంటున్నారు. మీరు వారిని ఒకేఒక్క దేవునిగా చూపించవలసియున్నది, అది ముగ్గురు దేవుళ్ళు కాదు, అది ఒకే దేవునియొక్క మూడు కార్యాలయములైయున్నవి. చూడండి, దేవుడు పితృత్వములో పనిచేశాడు, ఆయన కుమారత్వములో పనిచేశాడు, మరియు ఇప్పుడాయన పరిశుద్ధాత్మ కాలములో పనిచేస్తున్నాడు. అది అదే-ఏకైక దేవుడైయున్నాడు.

487 ఆ కారణముచేతనే తండ్రియొక్క, కుమారునియొక్క, పరిశుద్ధాత్మయొక్క నామములో బాప్తిస్మమము ఇవ్వమని మనకు ఆజ్ఞాపించబడినది; ఎందుకంటే, నామములో...నామములో యైయున్నది, నామములు కాదు; నామములలో కాదు, లేదా తండ్రియొక్క నామములో, కుమారునియొక్క నామములో, పరిశుద్ధాత్మయొక్క నామములో కాదు; కానీ "తండ్రి, కుమార, మరియు పరిశుద్ధాత్మయొక్క నామములో" అయ్యున్నది. చూడండి, అదే ఏకైక దేవుడు క్రీస్తేయున్నాడని గుర్తించడం. చూడండి, ఆయన అదేయైయున్నాడు, అది వేరే ఏ విధంగాను ఉండజాలదు. చూశారా? మరియు లేఖనము...

488 మరియు—మరియు పిదప మన ప్రత్యక్షత గనుక తప్పైనట్లైతే, అలాగంటే పేతురు మరియు ఆ మిగతా అపొస్తులులందరు మనకు తప్పును బోధించినట్లే; ఎందుకంటే బైబిలు గ్రంథములో ప్రతీ వ్యక్తికి ప్రభువైన యేసుక్రీస్తు నామములోనే బాప్తిస్మము ఇవ్వబడినది. "తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలో," ఒక్క వ్యక్తి కూడా ఎన్నడూ బాప్తిస్మము పొందలేదు, అది క్యాథలిక్ సిద్ధాంతమైయున్నది. వారి స్వంత మాటల ద్వారానే, మరియు వారి స్వంత పదకోశములు మరియు అటువంటివాటి ద్వారానే నేను దానిని మీకు నిరూపించగలను. అది ఒక క్యాథలిక్ మతసిద్ధాంతమైయున్నదే గాని ఒక—ఒక బైబిలు సిద్ధాంతము కాదు. మరియు ఏ మనుష్యుడు కూడా...

489 చివరికి ఇంగ్లాండ్ రాజు కూడా యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందాడు. చివరి అపొస్తులుని మరణానంతరం దాదాపు ఆరువందల సంవత్సరాల తర్వాతయైయున్నది, అప్పటికింకా అది ఇంగ్లాండ్ అని కూడా పిలువబడలేదు, అది "ఏంజిల్ ల్యాండ్" అని పిలువబడినది. అది, ఆ పేరు అక్కడనుండే వచ్చింది. అతడు యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందాడు.

490 అతణ్ణి మార్చినది, ఒక చిన్న పిచ్చుకయైయున్నది. ఎప్పుడైతే...నేను గుర్తుచేసుకోగలిగితే, అతడు పరిశుద్ధ ఆంజెలో కాదు. ఇప్పుడు, అతని పేరేమిటి? ఆగబస్, అది పరిశుద్ధ ఆగబస్ అని, నేను నమ్ముతున్నాను, ఇప్పుడు, ఆ పేరే అని నేను ఖచ్చితంగా చెప్పలేను. అయితే, ఏదేమైనా, అతడు అక్కడికి వెళ్ళాడు, మరియు వారు ఈ...

491 వారు వారిని ఏంజిల్స్ అని పిలిచారు, ఎందుకంటే ఆ ప్రజలు మరియు అష్యూరీయులు మరియు మొదలగువారు నలుపురంగు గలవారైయున్నారు, మరియు ఈ ఇంగ్లీషువారు పొడవైన, తెల్లని, ఉంగరాల జుట్టు గలవారు, బంగారు-వర్ణపు తలవెంట్రుకలు గలవారు, ఆంగ్లో-సాక్సన్లు, మీకు తెలుసు కదా, నీలి-రంగు కన్నులు గలవారైయున్నారు. మరియు, "వారు చూడటానికి ఏంజిల్స్

లాగా ఉన్నారు" అని వారన్నారు, మరియు కాబట్టి వారు దానికి "ఏంజిల్ ల్యాండ్" అని పేరు పెట్టారు.

492 మరియు ప్రభువుయొక్క సేవకుడు అక్కడికి వెళ్ళి మరియు వారి రాజుకు బోధిస్తున్నాడు, మరియు వారు ఒక పెద్ద, బహిరంగ చలిమంట వద్ద కూర్చొనియున్నారు. ఈ మధ్యనే నేను దాని చరిత్రను చదువుతూ ఉన్నాను. మరియు ఒక చిన్న పక్షి ఆ వెలుగులోకి ఎగిరివెళ్ళి మరియు తిరిగి బయటకు వెళ్ళినది, మరియు ఆ రాజు ఒక ప్రశ్నను అడిగాడు, "అది ఎక్కడనుండి వచ్చినది మరియు అది ఎక్కడికి వెళ్ళినది?" చూశారా? "అది వెలుగులోకి వచ్చినది, మరియు మనం దానిని చూశాము, మరియు అది తిరిగి చీకటిలోనికి వెళ్ళిపోయినది. ఒక మనిషి వెళ్ళే మార్గం కూడా అదే కదా?" అని అతడన్నాడు.

493 "కానీ అసలు అది ఇక్కడికి రాగలుగుటకు ముందు అది ఏమైయున్నది?" అని ఆ బోధకుడు అన్నాడు, చూడండి. అది ఆ రాజును పట్టుకున్నది; మరియు ఆ మరుసటి ఉదయం, అతడు మరియు అతని ఇంటివారంతా యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందారు. అది నిజము.

494 అలాగైతే ఏమిటి? చిలకరించబడియైనా లేదా ఏ విధానములోనైనా "తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ" నామములో మొట్టమొదట ఒక వ్యక్తికి బాప్తిస్మము ఇవ్వబడినది, క్యాథలిక్ సంఘములోనేయైయున్నది. మొట్టమొదట చిలకరించబడటం జరిగినది, క్యాథలిక్ సంఘములోనేయైయున్నది. మొట్టమొదట కుమ్మరించబడటం జరిగినది, క్యాథలిక్ సంఘములోనేయైయున్నది. ప్రొటెస్టెంటు సంఘము---బైబిలులో, అపొస్తలులు ఎల్లప్పుడూ, యేసుక్రీస్తు నామములో ముంచడం ద్వారానే బాప్తిస్మము ఇచ్చారు. ప్రతీ చోటా అంతే. అసలు వారు వేరే ఏ విధంగానైనా చేసిన ఒక్క చోటునైనా కనుగొనండి, చూడండి.

495 ఇప్పుడు, ఈ విషయంలో, ఈ గొప్ప సమయములో, యూదులు---నేను ఆ రబ్బీని అడిగాను, నేను ఇట్లన్నాను, "రబ్బీ, ప్రవక్తలను నమ్మడం మీకు కష్టంగా ఉంటుందా?"

496 "నేను ప్రవక్తలను నమ్ముతాను," అని అతడు చెప్పాడు.

497 నేను ఇట్లడిగాను, "యెషయా 9:6 లో, అతడు 'మనకొక కుమారుడు పుట్టెను' అని చెప్పడంలో అతని భావమేమిటి? అతడు ఎవరి గురించి మాట్లాడుతున్నాడు?"

498 అందుకతడు ఇట్లన్నాడు, "అతడు మెస్సీయా గురించి మాట్లాడుతున్నాడు."

499 "అలాగైతే మెస్సీయా జన్మిస్తాడా?" అని నేను అడిగాను.

500 "అవును, ఆయన జన్మిస్తాడు."

501 అందుకు నేను ఇట్లన్నాను, "అలాగైతే ఆయన జన్మించాల్సి ఉంటే, ఆయన ఒక---ఆయన ఒక తల్లిని కలిగియుంటాడు."

502 "అవును, ఆయన తప్పకుండా ఒక తల్లిని కలిగియుండాలి. మరియు ఆయన తప్పకుండా ఒక తండ్రిని కూడా, కలిగియుండాలి," అని అతడు అన్నాడు.

503 నేను ఇట్లన్నాను, "ఖచ్చితంగా. మరియు మీకు దీనిని నమ్మడం కష్టంగా ఉంటుందా...ఎర్ర సముద్రమును పాయలు చేసిన ఆ గొప్ప దేవుడైన యెహోవా, పాపరహితమైన జన్మ ద్వారా, ఈ శిశువుకు జన్మను ఇవ్వలేడా?" చూశారా? అక్కడ అతడు దొరికాడు.

504 "కానీ మీరు ఆయనను ముగ్గురు దేవుళ్ళుగా చేయలేరు," అని అతడన్నాడు.

505 "ఆయన ముగ్గురు దేవుళ్ళు కాదు," అని నేను అన్నాను. ఇంకా నేను ఇట్లన్నాను, "మెస్సీయా దేవునికి ఏమవుతాడు?"

506 "ఆయనే దేవుడైయుంటాడు," అని అతడన్నాడు.

507 నేను ఇట్లన్నాను, "ఇప్పుడు అది నీకు అర్థమైంది. ఇప్పుడు అది నీకు అర్థమైంది, ఆయనే దేవుడైయున్నాడు." అది ఖచ్చితమైయున్నది.

508 అప్పుడతడు, "సరి, ఈ మనిషి, ఈ నజరేయుడైన యేసు ఒక దొంగయైయున్నాడు. అతడు ఒక దొంగయైయున్నాడు," అని నాకు చెప్పడానికి ప్రయత్నించాడు.

509 "రబ్బీ, ఆయన ఏ విధంగా ఒక దొంగ అయ్యాడు?" అని నేను అన్నాను.

510 "మంచిది," అతడు ఇట్లన్నాడు, "'ఆయన విశ్రాంతి దినమున ఒక మొక్కజొన్న పొలములోకి వెళ్ళి, మరియు మొక్కజొన్నలు తీసుకున్నాడని' మీ స్వంత లేఖనములే చెప్తున్నాయి."

511 నేను ఇట్లన్నాను, "ఇప్పుడు, రబ్బీ, నీకు లేఖనము గురించి అంతకంటే బాగుగా...అంతకంటే మెరుగుగా తెలుసు. అది చట్టబద్ధమేనని మీ స్వంత లేఖనములే చెప్తున్నాయి, 'ఒక మనిషి తాను కోరినంత ధాన్యమును తినడం చట్టబద్ధమే, కానీ అతడు దానిని తన సంచిలో వేసుకొని బయటకు తీసుకెళ్ళకూడదు.' రబ్బీ, అది మీ స్వంత ధర్మశాస్త్రమైయున్నది."

512 మరియు అతడు కొద్దిసేపు అక్కడే నిలబడ్డాడు, అతడు—అతడు—అతడు దానిని నమ్మాడు, ఎందుకంటే అతడు—అతడు సాక్ష్యమిచ్చాడు. అతడు ఇట్లు చెప్పాడు, కొద్దిసేపటి తర్వాత, అతడు ఇట్లన్నాడు, "మంచిది, జాన్ కళ్ళు బాగవ్వడానికి కారణం ఏమిటి—ఏమిటి..." ఇట్లన్నాడు, "నువ్వు దానిని ఎలా చేసావు?"

513 "యేసు క్రీస్తు నామములో," అని నేను చెప్పాను.

514 "అహ్." అతనికి—అతనికి తెలియలేదు; ఇట్లన్నాడు, "సరే, నీవు దేవుడిని మూడు ముక్కలుగా చేయలేవు."

515 నేను ఇట్లన్నాను, "రబ్బీ, ఆయన శరీరములో ప్రత్యక్షపరచబడిన యెహోవాయైయున్నాడు. ఆయన...ఆయన అదేయైయున్నాడు, ఆయన శరీరములో ఉన్న యెహోవాయైయున్నాడు. ఆయన స్వంత మానవ నామమే, మరది విమోచనా నామమైయున్నది, ఎందుకనగా కేవలం ఆ మానవ విమోచనా నామము తప్ప, మనుష్యుడు రక్షింపబడగలుగుటకు ఆకాశము క్రింద మరి ఏ నామము ఇవ్వబడలేదు: అదియే ప్రభువైన యేసుక్రీస్తు. అది సరియైయున్నది. ఇదివరకు ఆయనే దేవుడైయున్నాడు, ఇప్పుడు ఆయనే దేవుడు, ఎప్పటికీ ఆయనే దేవుడైయుంటాడు, అది ఖచ్చితంగా సరియైయున్నది, ప్రభువైన యేసుక్రీస్తు."

516 ఇప్పుడు, అన్య సంఘము...అన్య సంఘముయొక్క శరీరము త్వరలో పూర్తవ్వనున్నదని నేను నమ్ముతున్నాను. ద్వారములు...మత్తయి 24లో, యేసు ఇట్లు చెప్పాడు, (ఒక నిమిషము నేను ఆ ఒక్క లేఖనమును తీసుకుంటాను), ఆయన ఇట్లన్నాడు, "అన్యజనుల కాలము సంపూర్ణమగువరకు వారు యెరూషలేముయొక్క ప్రాకారములను త్రొక్కుదురు."

517 ఇప్పుడు గమనించండి. మత్తయి 24లో, మన ప్రభువైన యేసు ద్వారా ఇట్లు చెప్పబడినది, అదేమిటనగా యూదులు దృశ్యము నుండి తొలగించబడతారు. ఆ పూర్వకాలపు ప్రవక్తలలో, దానియేలు ఇట్లు చెప్పాడు, యూదులకు, ఇంకా డెబ్బది వారములు కేటాయించబడ్డాయని అతడు చెప్పాడు. మరియు మెస్సీయ (అధిపతి) వస్తాడు మరియు డెబ్బదియవ వారముల మధ్యలో ప్రవచిస్తాడు, మరవి ఏడు సంవత్సరాలైయున్నవి, ఆయన మధ్యలో నిర్మూలము చేయబడతాడు. అది ఎంత పరిపూర్ణముగా ఉందో గమనించండి, యేసు ఖచ్చితంగా మూడు-న్నర సంవత్సరాలు ప్రకటించాడు మరియు సిలువ వేయబడ్డాడు. అయితే ఇంకా మూడు...అది నేరుగా ఇక్కడున్న ఈ మరొక ప్రశ్నలోకి వస్తుంది. వారికి, అనగా యూదులకు ఇంకా మూడు-న్నర సంవత్సరాలు కేటాయించబడ్డాయి. అది ఆ విధంగా ఉండవలసియున్నది.

518 ఇప్పుడు మీరు గనుక ప్రకటన గ్రంథము, 7వ అధ్యాయమును తీసుకున్నట్లైతే, ఇశ్రాయేలుయొక్క పన్నెండు గోత్రములనుండి, ఒక లక్షా నలుబది నాలుగు వేలమంది యూదులందరు ముద్రించబడటాన్ని యోహాను చూశాడు. నా భావమేమిటో చూస్తున్నారా? మీదటికి జరుగనున్నదానికి ముందుగా జరుగవలసిన విషయమైయున్నది.

519 ఇప్పుడు మనము ముగించడానికి ముందు, అది ఎంత అద్భుతంగా ఉన్నదో ఇప్పుడు చూడండి. అది ఏ విధంగా—ఏ విధంగా చుట్టూ తిరుగుతుందో గమనించండి. ఇప్పుడు, ఆ యూదులు గ్రుడ్డివారిగా చేయబడ్డారు.

520 ఇప్పుడు, ఇక్కడున్న ఈ యూదులు, వారిలో ఇక్కడున్న చాలామంది, కేవలం...వారు ఎలా ఉంటారో మీకు తెలుసు, వారు ప్రపంచ సంపదను కలిగియున్నారు. మరియు వారు కేవలం—కేవలం డబ్బు మనుషులైయున్నారు, మీరు వారిలో దానిని మాత్రమే చూడగలుగుతారు, చూడండి; మరియు చాలా తలబిరుసుతనం, నిర్లక్ష్య స్వభావం కలిగియుండి, మాట విననొల్లని ప్రజలైయున్నారు. కానీ, మీరు గమనించినట్లైతే, ఆయన మాట్లాడేది అటువంటివారి గురించి కాదు.

521 ఇప్పుడు, అన్యజనులు...ఇప్పుడు గమనించండి, ఈ యూదులకు ఇంకా మూడు-న్నర సంవత్సరాలు మిగిలియున్నవి. ఇప్పుడు, అన్యుల కాలము పూర్తియగు వరకు యెరూషలేము పట్టణము అన్యజనుల చేత త్రొక్కబడుతుందని యేసు చెప్పాడు...(ఇప్పుడు, కాలముల విభజనను నమ్మని మీరు, దాని విషయం ఏమిటి?)...అన్యుల కాలము పూర్తయ్యేవరకు అట్లు జరుగుతుంది. మరియు అన్యులకాలము పూర్తయినప్పుడు (అన్యులయొక్క సమయం ముగించబడినప్పుడు), అప్పుడు పట్టణము తిరిగి యూదులకు ఇవ్వబడుతుంది. మరియు యేసు ఇంకా మాట్లాడుతూ ఇట్లు చెప్పాడు ఈ తరము...ఇట్లన్నాడు, "మీరు బయటకు వెళ్ళి మరియు అంజూరపు చెట్టు చిగురించుటను, మరియు ఇతర చెట్లన్నీ

చిగురించుటను చూసినప్పుడు," ఇంకా ఇట్లన్నాడు, "వసంతకాలము సమీపముగా ఉన్నదని మీకు తెలియును." ఇట్లన్నాడు, "ఆ ప్రకారమే ఈ సంగతులు జరుగుటను మీరు చూసినప్పుడు, సమయము సమీపించి, ద్వారము నొద్దనే ఉన్నదని తెలుసుకోండి; మరియు ఇవన్నియు జరుగువరకు ఈ తరము గతింపదని నిశ్చయముగా నేను మీతో చెప్పుచున్నాను."

522 ఇప్పుడు, ఆ తరములోనే వారు దానికొరకు ఎదురుచూశారు, "ఆయన మాట్లాడుతున్నది అదేనని" అనుకున్నారు. అస్సలు కాదు!

523 వినండి! "అంజూరపు చెట్టు చిగురించుటను చూచిన తరము," అని ఆయన చెప్పాడు. ఇప్పుడు గమనించండి, "అంజూరపు చెట్టు మరియు ఇతర చెట్లన్నీ," అని ఆయన చెప్పాడు. ఇప్పుడు, ఇంకోమాటలో చెప్పాలంటే, "ఆ సమయంలో ఒక విశ్వవ్యాప్తమైన ఉజ్జీవము ఉండబోతుంది." ఇప్పుడు ఈ ప్రవచనము, అది ఏ విధంగా కార్యరూపము దాల్చి మరియు సరిగ్గా ఎంత పరిపూర్ణముగా ఇమిడిపోతుందో గమనించండి. ఇప్పుడు గమనించండి. "ఆ ఇతర చెట్లన్నీ చిగురించడం, అంటే ఉజ్జీవింపబడటం." ఒక చెట్టు, అది చిగురిస్తుందంటే, అది ఉజ్జీవింపబడుతుందని అర్థం. అది నిజమేనా? ఇప్పుడు, అంజూరపు చెట్టు ఎల్లప్పుడూ యూదులను సూచిస్తుందని, ఎవరికైనా, ఏ ప్రవచన బోధకునికైనా తెలుసు. మనకది తెలుసు. అది యూదులైయున్నారు. ఇప్పుడు...

524 మరియు యోవేలును గమనించండి, అతడు దీనిని ప్రస్తావించినప్పుడు, అతడు ఇట్లన్నాడు, "పసరు పురుగులు మిగిల్చినదానిని, గొంగళి పురుగులు తిన్నాయి; గొంగళి పురుగులు మిగిల్చినదానిని, మిడుతలు తిన్నాయి; మరియు మిడుతలు తినినదానిని..." మీరు గమనించినట్లైతే, అది భిన్నమైన దశలలో ఉన్న, ఒకే రకమైన పురుగైయున్నది: పసరు పురుగు, గొంగళి పురుగు, మిడుత. అదంతయూ ఒకే పురుగైయున్నది, అయితే అది కేవలం దాని జీవముయొక్క భిన్నమైన దశలైయున్నవి. ఇప్పుడు గమనించండి, అదే పురుగు ఆ వెనుక ఆ యూదుల చెట్టును తినడం ప్రారంభించినది, దానిని తొలిచి, మరియు తింటూ మరియు తింటూ మరియు తింటూ దాని మొద్దు వరకు తినివేసినది; అయితే పిదప అతడు ఇట్లు చెప్పాడు, "'నేను పునరుద్ధరించెదను,' అని ప్రభువు సెలవిచ్చుచున్నాడు, 'గొంగళి పురుగులు తినివేసిన సంవత్సరముల పంటను పునరుద్ధరిస్తాను. మరియు నా ప్రజలను నేను ఆనందముతో నింపుతాను.'" చూశారా? ఇప్పుడు, ఆ చెట్టు మొత్తం తినివేయబడినది. అన్యజనులు దానిలోనికి అంటుకట్టబడ్డారు, అది నిజము. అది సరియే, మనము ఫలమును తీసుకురావలసియున్నాము.

525 ఇప్పుడు అంత్యకాలము వచ్చినప్పుడు, మనము అంతమునకు వస్తుండగా (నేను దానిని సరిగ్గా చూస్తున్నట్లైతే), సువార్త ఏమిటంటే: ఒక గొప్ప ఉజ్జీవము జరుగుతుండవలసియున్నది.

526 ఇప్పుడు, యూదుల జెండా ప్రపంచములోనే అత్యంత పురాతనమైన జెండా అని మీకు తెలుసా? మరియు రెండు వేల సంవత్సరాలుగా, అంతకంటే ఎక్కువగానే, దాదాపు రెండు వేల-ఐదు వందల సంవత్సరాలుగా అది చలనం లేకుండా పడియున్నది. బబులోనుకు చెరపట్టబడినప్పటి నుండి; ఆ యూదుల జెండా, ఆ ఆరు-కోణముల దావీదు నక్షత్రము, రెండువేల-ఐదు

వందల సంవత్సరాలుగా ఎన్నడూ ఎగురవేయబడలేదు. మరియు ఇప్పుడు, రోమా సామ్రాజ్యము వారిని స్వాధీనపరచుకున్నది గనుక (మరి మెస్సీయా వచ్చాడు మరియు వారు ఆయనను త్రోసివేసారు), మరి వారు భూమియొక్క నలుదిక్కులకు చెదరగొట్టబడ్డారు. కానీ 1946, మే 6వ తారీఖున, ఆ జెండా మరలా యెరూషలేమునకు తిరిగి వచ్చిందని మీకు తెలుసా? 1946, మే ఏడవ తేదీన, (అనగా మరుసటి దినమున) ప్రభువుయొక్క దూత ఇక్కడ నాకు ప్రత్యక్షమై, మరియు ఒక ఉజ్జీవమును తీసుకువచ్చుటకు నన్ను ప్రపంచమంతటికీ పంపినాడని, మీకు తెలుసా? సరిగ్గా ఆ మరుసటి ఉదయమునైయున్నది! యెరూషలేములో ఆ జెండా లేచినప్పుడు, ఆ మధ్యాన్నము సూర్యుడు అస్తమించుచుండగా, అదే సమయానికి ఇక్కడ అమెరికాలో ప్రభువుయొక్క దూత ప్రత్యక్షమయ్యాడు. “అంజూరపు చెట్టు మరియు ఇతర చెట్లు చిగురించుటను మీరు చూసినప్పుడు!”

527 అనేక సంవత్సరాల క్రితం, ఇక్కడ ఓహియో నది వద్ద ఆ నక్షత్రము వ్రేలాడటం గురించి ఎంతమందికి జ్ఞాపకమున్నది, ఆయన చెప్పినప్పుడు---దాని ఫోటో ఇప్పటికీ ఇక్కడ ఉన్నది, ఆయన దిగి వచ్చినప్పటిదైయున్నది. ఇట్లు చెప్పాడు, “మొదటి రాకడకు పరిచయకర్తగా సరిగ్గా యోహాను పంపబడినట్లే, రెండవ రాకడకు పరిచయకర్తగా నీ వర్తమానము బయలువెళ్తుంది.” మరియు, గమనించండి, ప్రపంచమంతటా ఒక ఉజ్జీవము పెల్లుబికినది. పదిలక్షల కొలది మరియు లక్షల కొలది మధ్యన, ఒక గొప్ప ఉజ్జీవము కలిగినది.

528 నియమవాదులందరూ, మరియు దేశములోని వివిధమైన వర్గాలు, మరియు పెద్ద పెద్ద సంఘాలు ఇలా చెప్పారు, “ఆ బిల్లీ సండే దినములు అయిపోయాయి.” కానీ సంఘము (సామాన్యమైన ప్రజలు) ఉజ్జీవింపబడటాన్ని వారు చూసినప్పుడు, వారు వారి ముఖమును దాచుకోవాల్సి వచ్చింది. చార్లెస్ ఫుల్లర్ ఆ స్థానమును తీసుకునేవాడు, కానీ అతడు బాగా వృద్ధుడైపోయాడు; కాబట్టి వారు బిల్లీ గ్రాహమ్ ను తీసుకొచ్చారు. మరియు దేవుడు, లేదా బ్యాప్టిస్టు సంఘము బిల్లీ గ్రాహమ్ ను తీసుకుంది, మరియు వారంతా అతని చుట్టూ గుమిగూడారు. మరియు ఒక బోధకుడిగా ఉండే విషయానికి వస్తే, బిల్లీ గ్రాహమ్ నెవిల్ సహోదరుడిలో సగం బోధకుడు కూడా కాదు, కానే కాదు---కాదు, ఏ విధంగానైనా కాదు. కానీ విషయం ఏమిటి? వారు అలా చేయక తప్పలేదు, అది ఒక సంస్థాగత వ్యవస్థయైయున్నది, మరియు ప్రతిఒక్కరూ దాని చుట్టూ తిరుగుతున్నారు, గుమిగూడుతున్నారు. బిల్లీ కూడా అదే విషయాన్ని చెప్తున్నాడు. చూడండి, వారు దానిని చేయాల్సివచ్చింది. మరియు దేవునియొక్క వాక్యమును నెరవేర్చడానికి అది జరగాల్సివచ్చింది. గుమిగూడటానికి వారు ఆత్మను కలిగిలేరు గనుక, గుమిగూడటానికి వారు వాక్యమును తీసుకోవాల్సి వచ్చింది; కాబట్టి వారు దానిని చేశారు. మరియు బిల్లీ ఒక వాక్య బోధకుడైయున్నాడు, మరియు ఒక బడాయివాడు, మరి వారు చుట్టూ గుమిగూడారు; కాబట్టి అది చల్లబడిన నామకార్థపువారిని కలిసి అతని వెంట తిరిగేలా చేసినది. మరియు దైవికమైన స్వస్థతతో, మరియు శక్తులతో మరియు కార్యములు జరుగుట మరియు మొదలగువాటితో, దేవునియొక్క మహత్కార్యములతో, సహజాతీతమైనది, ఈ---సంఘమును, ఆమె దివిటీలో నూనెను కలిగియున్న ఎత్తబడిన వధువును, ఒక ఉజ్జీవములో పెట్టినది. చూశారా?

మరియు చల్లబడిన నామకర్థ సంఘము దానియొక్క ఉజ్జీవమును కలిగియున్నది. మరియు ఇక్కడ వారి ఉజ్జీవముతో ఇశ్రాయేలు తిరిగి వస్తుంది.

529 మా ఇంట్లో సరిగ్గా ఇప్పుడే, *అర్ధరాత్రికి ఇంకా మూడు నిమిషాలు,* అనే చిత్రము ఉన్నది. మరియు ఆ యూదులు లోపలికి రావడమును గూర్చిన ఒక చిత్రపటము ఉన్నది. లోపలికి రావడం; మీరు దానిని లుక్ మ్యాగజీన్ లో చూశారు. మరియు ఇరాన్ నుండి మరియు అ దిగువున నుండి, ఆ ఓడల నిండా, వారు వస్తున్నారు; అసలు యేసు భూమి మీద ఎన్నడైనా ఉన్నాడన్న సంగతే ఆ యూదులకు తెలియదు, బబులోనుకు చెరగొనిపోబడినప్పుడు వారు అక్కడికి వెళ్ళారు. వారికి తెలిసినదంతా అంతే. వారు దున్నినారు... మీరు దానిని *లుక్* లేదా *లైఫ్* మ్యాగజీన్ మరియు వాటిలో చూశారు, అక్కడ వారు ఆ ప్రాచీన చెక్క పరికరములతో దున్నినారు. మరియు ఆ విమానాలు రావడాన్ని వారు చూసినప్పుడు, వారు ఇట్లనుకున్నారు, "ఇది అదే," ఎందుకంటే దేవుడు వారితో ఇట్లు చెప్పాడు "'వారు అక్కడ ఉంటారు, మరియు పక్షిరాజుల రెక్కల మీద వారు తిరిగి యెరూషలేమునకు మోసుకొనిపోబడతారు.'" అది నిజము. అదిగో వారక్కడ ఉన్నారు. మరియు ఆ యూదుడు ఇట్లన్నాడు, "ఇది అదేయైయున్నది." వారు నేరుగా అడుగుపెట్టారు, మరియు వారి స్వంత స్వరముతోనున్న వీడియోలను మేము కలిగియున్నాము, మరియు వారిని ఇంటర్వ్యూ చేశారు; ప్రపంచమంతటి నుండి వస్తున్నారు. వారిలో కొందరు తమ వృద్ధులను, మరియు గ్రుడ్డివారిని, కుంటివారిని తమ వీపు మీద ఎక్కించుకొని వస్తున్నారు. మరియు వారు ప్రపంచములోని వివిధ స్థలముల నుండి వస్తున్న ఓడలలోనుండి దిగుతున్నారు, లోపలికి వస్తున్నారు.

530 మరియు వారు నేల మీద నుండి, రాళ్ళను తీసుకొని సంచులలో వేసుకోవడం మొదలుపెట్టారు; మరియు ఈనాడు వారు నీటి ఊటలను కనుగొన్నారు, మరది, ప్రపంచంలోనే అత్యంత గొప్ప వ్యవసాయము గల దేశమైయున్నది. మిగతా ప్రపంచమంతటిలో ఉన్నదానికంటె కూడా మృత సముద్రము ఎక్కువ సంపదను కలిగియున్నది. యూదులు తిరిగి వస్తున్నారు; అది అన్యజనులకు మరుగు చేయబడినది, కాని వారు గులాబివలె వికసిస్తున్నారు.

531 వారు——వారు ఆ యూదులతో ఇట్లన్నారు, వారు ఇట్లడిగారు, "మీరు స్వదేశమునకు చనిపోడానికి తిరిగి వస్తున్నారా."

532 వారిట్లు జవాబిచ్చారు, "మేము మెస్సీయాను చూడటానికి తిరిగి వస్తున్నాము. ఆయన ఎక్కడ ఉన్నాడు? ఆయన ఇక్కడ ఉండవలసియున్నాడు."

533 సహోదరుడా, అంజూరపు చెట్టు చిగురించుటను మీరు చూసినప్పుడు, ఆయన ఇట్లు చెప్పాడు, "ఇవన్నియు నెరవేరువరకు ఈ తరము గతించదు." ఆచారబద్ధమైన ప్రజల మధ్యనున్న ఉజ్జీవమును చూడండి. సంఘములోనున్న ఉజ్జీవమును చూడండి. యూదులతో వస్తున్న ఉజ్జీవమును చూడండి, వారు మెస్సీయాయొక్క రాకడ కొరకు కనిపెట్టుచున్నారు. సంఘము, ఆత్మ-నింపుదల గల సంఘము, పెండ్లికుమార్తె...తమ దివిటీలలో నూనెను కలిగియున్న కన్యకలు పెండ్లి విందులోనికి వెళ్లారు.

534 యూదులు ఇట్లంటారు, "ఇది అదే. ఇదిగో మేము ఎదురుచూసిన మా

దేవుడు." అక్కడే మీ ఒక లక్షా నలభై-నాలుగు వేలమంది ఉన్నారు...వారి విషయంలోనే రస్సెల్ ను వెంబడించేవారు గందరగోళమయ్యారు. అదిగో ఆయనను స్వీకరించే ఆ యూదులు అక్కడ నిలబడియున్నారు. వారు ఇట్లన్నారు, "ఇదిగో మేము ఎదురుచూసిన మా దేవుడు." వారు ఆయనను చూస్తారు, ఇట్లంటారు, "అవి నీకు ఎక్కడ కలిగినవి? నీ చేతులకు ఆ గాయములు ఎక్కడ కలిగినవి?"

535 ఆయన ఇట్లన్నాడు, "నా స్నేహితుల ఇంటిలో అవి నాకు కలిగినవి." అది నిజము, "నా స్నేహితుల ఇంటిలో."

536 ఆయన ఏమి చేస్తాడు? అన్య సంఘము మహిమలోనికి తీసుకొనిపోబడుతుంది మరియు పెండ్లికుమార్తెకు క్రీస్తుతో వివాహము చేయబడుతుంది.

537 యోసేపు తన ప్రజలకు తననుతాను ఎలా తెలియజేసుకున్నాడు? అతడు అతని సన్నిధినుండి ప్రతీ అన్యుడిని పంపివేశాడు. అతడు నిశ్చయంగా అలా చేశాడు. స్త్రీ సంతానములో శేషించినవారికి ఏమి సంభవిస్తుంది? ఘటసర్పము యుద్ధము చేయడానికి తన నోటినుండి నీటిని వెళ్ళగ్రక్కినది; యేసు ఇట్లు చెప్పాడు, "వారు వెలుపలి చీకటిలోనికి పడద్రోయబడుదురు, మరియు అక్కడ ఏడ్పును, రోధించుటయును మరియు పళ్ళు కొరుకుటయును ఉండును," అన్య సంఘమునకు శ్రమలు మరియు హింసలు కలిగే తీవ్రమైన ఘడియలు వస్తాయి.

538 అప్పుడు ఏమి జరుగుతుంది? హతసాక్షులయ్యే సమయం వచ్చినప్పుడు, దేవుడు ఆవలిన ఆ యూదుల నుండి సమస్తమును వేరు చేసినప్పుడు, యోసేపు చేసినట్లుగానే యేసు తిరిగివస్తాడు. వారు యోసేపు మాటలు విన్నప్పుడు, అతడు తన కాపలాదారులందరినీ మరియు మిగతా ప్రతిదానిని అక్కడనుండి పంపివేసినప్పుడు, మరి అతడు చిన్న బెన్యామీనును చూశాడు మరియు వారు అక్కడ నిలబడి, మరియు యోసేపును చంపినందుకు పశ్చాత్తాపపడటాన్ని అతడు చూశాడు. వారు యోసేపును చంపేశామని అనుకున్నారు, మరి ఇక్కడ అతడు వారి యెదుట నిలబడియున్నాడు. అతడు ఇట్లన్నాడు, "నేను యోసేపును. నేను మీ సహోదరుడను."

539 అప్పుడు వారు నిజంగా వణికిపోయారు, "అతడు యోసేపు. ఇప్పుడు మనము అతణ్ణి ఎరుగుదుము."

540 "నేను యేసును. నేను మెస్సీయాను" అని ఆయన చెప్పినడప్పుడు,

541 "ఓ, మై, ఇప్పుడు మనకేమి సంభవిస్తుందో!" అని వారంటారు.

542 అదంతా దేవుని మహిమ కొరకే జరిగినది. అది ఆయన...సరి, ఫరో భవనంలో అతడు ఏడ్వడాన్ని వారు వినగలిగారు, యోసేపు వారి కొరకు ఏడుస్తున్నాడు.

543 అన్యజనులమైన మనము ప్రవేశించుటకు మనకు ఒక అవకాశమును ఇవ్వడానికి యేసు ఏ యూదులనైతే గ్రుడ్డితనముతో మొత్తాల్సివచ్చిందో ఆ యూదులను ఆయన చూసేవరకు వేచియుండండి, నేను మీకు చెప్తున్నాను కదా, అది ఎంతో అద్భుతమైన ఘడియగా ఉంటుంది. ఆయన ఆ యూదులను తీసుకుంటాడు, మీరెన్నడూ చింతించకండి, ఆ యూదులు రక్షించబడతారు.

అవును, అయ్యా, అది తప్పకుండా జరుగవలసియున్నది. మరియు దాని విషయంలో అది నా ఆలోచనయైయున్నది, నేను దానిని లేఖనములో మరెక్కడా చూడలేకపోతున్నాను. మరలా, మీరు ఆ మూడిటిని దృష్టిలో ఉంచుకోవలసియున్నది.

544 మీరు ఆ——ఆ నిద్రిస్తున్న కన్యకను చూపించవలసియున్నది, మరది కేవలం ఆ——ఆ సాధారణమైన, నామమాత్రంగా ఒప్పుకోలుచేయు సంఘమైయున్నది, చూడండి. మీరు సంఘమును చూపించవలసియున్నది...మరి, మొదట యూదులను చూపించవలసియున్నది, మొదట యూదులైయున్నారు, మరి వారు ఒక ప్రక్కన వేచియుంటున్న ఒక గ్రుడ్డి వ్యక్తిగా ఉన్నారు. మీరు తర్వాత మెట్టు పైకి ఎక్కవలసియున్నది, మరది నిద్రిస్తున్న కన్యకయైయున్నది, ఆమె జాగు చేసినది, మరి కేవలం బయటకు వెళ్ళి మరియు సంఘమునకు వెళ్ళి, మరియు సంఘములో చేరి, మరియు ఒక మంచి వ్యక్తిగా ఉన్నది. పిదప మీరు ఆత్మసంబంధమైన సంఘమును, ఎత్తబడుటను, వధువును చూపించవలసియున్నది, ఆమె అక్కడ నిలబడియుంటుంది. ఆ ముగ్గురు ప్రజలు, మీరు...వారు కలిసిపోలేదు, కొంచెమైనా కలిసిపోలేదు. వారందరూ ఒక్కటి కాదు. "ఒక లక్షా నలభై-నాలుగు వేలమంది వధువైయున్నారు" అని యెహోవాసాక్షులు చెప్తున్నది కాదు; అది తప్పైయున్నది. వారు యూదులైయున్నారు, చూడండి. అక్కడ ఒక వధువు, యూదులు, మరియు నిద్రిస్తున్న కన్యక ఉన్నారు. మరియు మీరు వారందరినీ తీసుకొని, మరియు, "మంచిది, వారు ముగ్గురు వేరువేరు స్థానములలో ఉన్నారు" అని చెప్పవచ్చును. వారందరూ, మూడు భిన్నమైన వర్గముల ప్రజలైయున్నారు. నిశ్చయంగా, వారు ఒక్క స్థానములో ఉండలేరు.

545 పిదప యేసు భూమి మీదకు తిరిగి వచ్చినప్పుడు...యూదులు, వారు ఏమైయున్నారు? ఆలయముయొక్క నపుంసకులైయున్నారు. మరియు యేసు తిరిగి వచ్చినప్పుడు, ఆయన వధువు *తో* వస్తాడు. యేసు మూడుసార్లు వస్తాడు: మొదటిసారి ఆయన తన సంఘమును *విమోచించడానికి* వచ్చాడు, రెండవసారి ఆయన తన సంఘమును *స్వీకరించడానికి* వస్తాడు, మూడవసారి ఆయన తన సంఘము *తో* వస్తాడు. చూశారా? ఖచ్చితంగా అంతే. కాబట్టి అదంతా ఒక్క గొప్ప పరిపూర్ణమైన రాకడయైయున్నది, అదంతా ఒక్క గొప్ప పరిపూర్ణమైన దేవుడైయున్నాడు; అదంతా ఒక్క గొప్ప పరిపూర్ణమైన క్రీస్తైయున్నాడు; ఒక్క గొప్ప పరిపూర్ణమైన సంఘము, ఒక్క గొప్ప పరిపూర్ణమైన విమోచన,...ప్రతిదీ అంతే; అది ఒక త్రిత్వముగా వస్తుంది, కానీ అదంతా ఒక్కదానిలో ఉన్నది. చూశారా? అది ముగ్గురు వ్యక్తులు కాదు, ముగ్గురు ఇది కాదు; అది కేవలం ఒక్క వ్యక్తి, ఒక్క సంఘము, ఒక్క శరీరమైయున్నది, ఒక్క క్రీస్తు, ఒక్క ప్రభువు "మీ అందరిలోను, మరియు మీ అందరి ద్వారాను ఉన్నాడు," మరియు ఆ విధంగా ఉన్నది. అంతా ఒక్కటే!

546 ప్రభువు మిమ్మల్ని దీవించును గాక. నేను మిమ్మలని చాలా సేపు ఉంచాను.

547 ప్రభువు చిత్తమైతే, ఇప్పుడు, కొన్ని రాత్రులలో, లేదా ఆదివారము రాత్రి లేదా ఆ విధంగా ఎప్పుడైనా నేను తిరిగి వచ్చే అవకాశం వస్తే, ఇక్కడున్న సంఘకాపరి మాట్లాడటానికి తన హృదయములో దేనిని కలిగియుండకపోతే, ఇక్కడున్న వీటికి జవాబునివ్వడానికి నేను ప్రయత్నిస్తాను. ఓ, ఇక్కడ కొన్ని మంచి ప్రశ్నలున్నవి.

ఎంతమంది వాటిని వినడానికి ఇష్టపడతారు? ఓ, అవి నాకు బాగా నచ్చాయి. మనము కూడికను సంఘకాపరికి అప్పగించే ముందు, చాలా త్వరగా, నన్ను వాటిని మరొకసారి చదవనివ్వండి.

548 కేవలం దీనిని వినండి:

**రాళ్ళు ఎక్కడ...? ప్రకటన 21లో ఆ రాళ్ళు దేనిని సూచిస్తున్నాయి?** అది ఒక మంచి ప్రశ్నయైయున్నది.

**ప్రకటన 5లోని నాలుగు జీవులను వివరించండి.** అది మరొక మంచి ప్రశ్నయైయున్నది.

**ఇరువది-నలుగురు పెద్దలు ఎవరు?** అది మరొక మంచి ప్రశ్నయైయున్నది, చూడండి.

**ఆదికాండము 38లోని ఎర్రని దారమునకు అర్థం ఏమిటి?** మీకు గుర్తుంటుంది, అతడు వెళ్ళి తన స్వంత కోడలిని తీసుకొని మరియు ఒక వేశ్యలాగా ఉండగా ఆమెతో జీవించాడు; మరియు ఏమి ఇస్తాడో చెప్పాడు మరియు తిరిగి వచ్చాడు; మరియు పిదప ఆ బిడ్డ జన్మిస్తున్నప్పుడు, వారు అతని చేతి చుట్టూ ఎర్రని దారమును కట్టారు (అతడు మొదట చెయ్యి బయటకు పెట్టి మళ్ళీ లోపలికి తీసుకున్నాడు), ఆ—ఆ మరొకడు అతనికంటే ముందు పుట్టాడు. ఓ, అది మంచి ప్రశ్నయైయున్నది; అది ఖచ్చితంగా మంచిది.

**ప్రకటన 11లో, సాక్షుల మరణముకు సంబంధించి పంపబడవలసిన కానుకలు ఏమిటి?** అది మోషే మరియు ఏలీయా ఈ లక్షా నలభై-నాలుగు వేలమందికి ఉజ్జీవము కొరకు తిరిగి వచ్చునప్పుడైయున్నది. **ఆ కానుకలు ఏమిటి?** అవి ఏమైయున్నవో గమనించండి, అది అద్భుతమైనది.

**వెయ్యేండ్ల తర్వాత పరిశుద్ధులు ఎక్కడుంటారు...**(అబ్బాయ్, అది చాలా మంచి ప్రశ్నయైయున్నది. ఆ...)**...పాలన తర్వాత ఎక్కడుంటారు? వారు ఏ రకమైన శరీరమును కలిగియుంటారు?**

**మనము దేవదూతలకు ఎలా తీర్పు తీర్చుతాము?**

**మొదటి కొరింథీలో తలవెంట్రుకల విషయము దేవదూతలను బట్టి అని ఎందుకు ఉన్నది? కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రికలోయైయున్నది.** కొన్ని మంచి ప్రశ్నలు, నిజంగా మంచి ప్రశ్నలైయున్నవి.

549 ప్రభువు మిమ్మల్ని దీవించును గాక. మనము కూడుకొని మరియు ఈ విషయాలను చర్చించుకోడానికి ప్రభువు మనకు అనుమతిస్తాడని నేను ఆశపడుతున్నాను, అదంతా ఆయన మహిమ కొరకైయున్నది. వాటిని గూర్చిన ఆలోచనలలో మనము విభేదించవచ్చును; కానీ నేను ఒక్క విషయమును మాత్రం చెప్తాను, నేను వాటి గురించి మాట్లాడుతూ పొందుకుంటున్నంత ఆనందమును మీరందరూ వాటిని వినుచుండగా పొందుకోగలిగితే, మనమొక అద్భుతమైన సమయమును కలిగియుంటాము. ఆమేన్. ఆమేన్.

550 మంచిది, ప్రభువు ఇప్పుడు మీ యెడల చాలా మంచిగా ఉండును గాక. కూడికలను మర్చిపోకండి. ఇప్పుడు, నెవిల్ సహోదరుని ప్రసారము, అది

శనివారం ఉదయం తొమ్మిది గంటలకు, WLRP లో ప్రసారమవుతుంది; నెవిల్ చతుష్టయ బృందపువారిది, మరియు అది మీకు ఆశీర్వాదకరంగా ఉంటుందని నేను నిశ్చయంగా చెప్పగలను, రేడియో ఆన్ చేసి వారి ప్రసారమును వినండి. మరియు వెళ్ళి వృద్ధుడైన ప్రియమైన బోస్వర్త్ సహోదరుణ్ణి చూడడానికి ప్రభువు నాకు అనుమతిస్తే; నాకు సాధ్యమైతే, నేను సకాలములో తిరిగి రాగలిగితే, లేదా నేను తిరిగి రాగలుగుతానేమో చూస్తాను, నేను నా భార్యకు ఫోన్ చేస్తాను. నేను... మీరంతా...మరి ఆదివారము రాత్రికి నేను తిరిగి ఇక్కడుంటాను.

551 ఇప్పుడు ప్రభువు మీ యెడల మంచిగా ఉండును గాక. మరియు సహోదరుడా, సంఘకాపరీ, ఒక్క నిమిషం ఇక్కడికి రమ్ము; మరియు అతడు కూడికను నడిపించనివ్వండి. మరియు:

కుటుంబ ప్రార్థనను మర్చిపోవద్దు,
అక్కడ యేసు నిన్ను కలుసుకొనగోరుచున్నాడు;
ఆయన నీ ప్రతి చింతను తీసుకుంటాడు,
ఓ, కుటుంబ ప్రార్థనను మర్చిపోవద్దు.

552 మీకు అది నచ్చిందా? ఎంతమంది మీ స్వంత గృహములలో ప్రార్థించుకుంటారు? మనం చూద్దాం, అందరూ...అందరూ ప్రార్థిస్తున్నారు... అది మంచిది, దేవునికి దగ్గరగా ఉండండి. చిన్న పిల్లలారా, మంచిగా ఉండండి, దేవుడు మిమ్మల్ని దీవిస్తాడు.

మంచిది, సహోదరుడా నెవిల్.

57-1002 ప్రశ్నలు మరియు జవాబులు హెబ్రీ పత్రిక 2వ భాగము
బ్రాన్‌హాం టెబర్నకల్
జఫర్‌సన్‌విల్, ఇండియానా అమెరికా

TELUGU

©2026 VGR, ALL RIGHTS RESERVED

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org

కాపిరైట్ గమనిక

సర్వహక్కులు మావి. యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్యాప్తిచేయు ఒక సాధనముగా, వ్యక్తిగత ఉపయుక్తము కొరకు ఉచితముగా పంచిపెట్టుట కొరకు హోమ్ ప్రింటర్ మీద ఈ పుస్తకమును ముద్రించవచ్చును. ఈ పుస్తకము అమ్మకూడదు. అమితముగా ప్రత్యుత్పత్తి చేయకూడదు. వెబ్ సైట్ లో పెట్టకూడదు. మరలాపొందుకొనుటకు రిట్రైవల్ సిస్టంలో ఉంచకూడదు. ఇతర భాషలలోకి తర్జుమాచేయకూడదు, లేక వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి వ్రాతపూర్వకమైన అనుమతి తెలియబడకుండ నిధులు సేకరించుటకు ఉపయోగించ కూడదు.

మరింత సమాచారము కొరకు లేక యితరత్రా పరికరముల కొరకు దయచేసి సంప్రదించగలరు:

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org